# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 58 | హైదరాబాద్ | శుక్రవారం 15-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

భారత్‌పై ట్రంప్ ఆగ్రహం..




## ఆకలిని తీర్చడం కాదు..

12లో

# ప్రాణాలు హరిస్తుంది...

టేస్టింగ్ సాల్ట్ ఉపయోగిస్తూ అక్రమ దందా చేస్తున్న హోటళ్లు..



12లో

## క్రిప్టో మార్కెట్లో కొత్త సునామీ..

- రికార్డులు బద్దలు కొడుతున్న బిట్‌కాయిన్
- రికార్డు స్థాయిలో లక్షా 24 వేల డాలర్లను దాటిన బిట్‌కాయిన్
- ట్రంప్ ప్రభుత్వ క్రిప్టో అనుకూల విధానాలతో పెరిగిన జోష్
- ఈ ఏడాది ఇప్పటికే 32 శాతం పెరిగిన బిట్‌కాయిన్ విలువ
- ఈథర్, సోలానా వంటి ఇతర కాయిన్ల ధరలు కూడా పరుగులు



12లో

## భారతదేశమే టార్గెట్..

• 'రాకెట్ ఫోర్స్' ఏర్పాటు చేసిన పాకిస్థాన్

- పాకిస్థాన్‌లో కొత్తగా రాకెట్ ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం
- భారత్‌ను లక్ష్యంగా చేసుకునే ఈ దళాన్ని స్థాపిస్తున్నట్టు వెల్లడి
- అధికారికంగా ప్రకటించిన ప్రధాని షెహబాజ్ షరీఫ్
- సింధూ జలాల విషయంలో భారత్‌కు తీవ్ర హెచ్చరికలు
- పాక్ ఆర్మీ చీఫ్ నుంచి అణు యుద్ధ బెదిరింపు వ్యాఖ్యలు
- మోదీకి వ్యతిరేకంగా ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు

## భారీ వర్షా లు.. ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

: పొంగులేటి

11లో






భారత శక్తి®

# డాగ్ డ్రామాలకు తెరపడినట్టేనా

సుప్రీంకోర్టు తీర్పు ఒక్కటే దేశంలో పెద్ద డ్రామాకు కారణమైపోయిందిదేశరాజధాని ఢిల్లీలో ఒక్క వీధి కుక్క కూడా కన్పించరాదని, షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకంపనలు రేపుతున్నాయి. జంతు ప్రేమికులతో పాటు పలువురు సెలబ్రిటీలు సుప్రీం నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. ఇది ఆచరణ సాధ్యం కాదన్నారు మాజీ కేంద్ర మంత్రి మేనకాగాంధీ.కుక్క కాట్లు దడ పుట్టిస్తున్న వైనంపై మరోసారి చర్చ మొదలైంది. దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు దిల్లీ ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలతో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. దేశ రాజధాని దిల్లీలో దాదాపు 55వేలకుపైగా వీధి కుక్కలు ఉండగా, 5వేల వీధికుక్కల కోసమే షెల్టర్ల ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. దీంతో 8 వారాల్లోగా డాగ్ షెల్టర్లను ఏర్పాటుచేసే పనిని దిల్లీ మున్సిపల్ వ్యవహారాల విభాగం మొదలుపెట్టింది. కోపంతో, అహేతుకంగా సుప్రీంకోర్టు ఈ ఆదేశాలను ఇచ్చిందని జంతుహక్కుల కార్యకర్త, బీజేపీ నాయకురాలు మేనకాగాంధీ విమర్శించారు . తీర్పు ఏమంటుందో కూడా చదవకుండానే కొందరు సెలబ్రిటీలు "ఓహ్ మై గాడ్? డాగీ లవర్స్, రైజ్ అండ్ ప్రొటెస్ట్!" మోడ్‌లోకి వెళ్లిపోయారు. తీర్పు ఏమిటంటే? ఢిల్లీ ఔఅఖీ పరిధిలో వీధి కుక్కలను సురక్షితంగా ప్రత్యేక షెల్టర్లలో ఉంచండి. రోడ్ల మీద తిరగనివ్వకండి. అంతే! కానీ వీరి రియాక్షన్ చూస్తే, సుప్రీంకోర్టు ''ఇవన్నీ ఎగుమతి చేసి మంగళగ్రహానికి పంపించాలి'' అన్నట్లుంది.ఇన్స్టాగ్రామ్ స్టోరీస్, ట్విట్టర్ థ్రెడ్స్, ఫోటోషూట్‌లతో కుక్కల పట్ల తమ "దయ"ని ఎగుమతి చేస్తూ ఉన్నారు. ఎవరో ఒకరు కాఫీ మగ్ పట్టుకుని, పక్కన ష్లఫీ కుక్కతో "స్టాప్ కేనైన్ క్రైమ్" అని హ్యాష్‌ట్యాగ్? మరొకరు బ్లాక్ అండ్ వైట్ సెల్ఫీతో "డాగ్స్ ఆర్ పీపుల్ టూ" అంటూ పోస్ట్? ఇంకొకరు ఏకంగా "రేపిస్టుల్ని వదిలేస్తారు, కుక్కల్ని మాత్రం?" అనే హ్యాష్‌ట్యాగ్ వేసి రివల్యూషనరీగా ఫీల్ అవుతున్నారు.ఇళ్లలో పెంచుకునే కుక్కలకే ఈ స్థాయి జాగ్రత్తలు ఉంటే, వీధికుక్కల పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. పిల్లల్ని స్కూల్‌కు పంపేటప్పుడు, ఉదయం జాగింగ్‌కి వెళ్లేటప్పుడు, లేదా పేపర్ తీసుకురావడానికి బయటకు వస్తే, ఒక్కసారిగా "బౌ? బౌ? బౌ?" అంటూ 6 మంది గుంపుగా చుట్టేస్తే వచ్చే ఫీల్‌కి ఈ స్మైల్-పోస్టుల్లో చోటు ఎక్కడ?"రోడ్డుపై కుక్కలకు ఆహారం పెడితే ఎందుకు ఇంటికి తీసుకెళ్లి పెట్టరని?" ఈ ప్రశ్న విన్న వెంటనే చాలామంది సెలబ్రెటీల నోటి వెంట మాట రాదు.. "ఓ? ఆ? మా ఇంట్లో స్పేస్ లేదు".. "మేము లవ్ చేస్తాం కానీ హ్యాండిల్ చేయలేం" అంటారు. ఇంకొందరు "ఫ్లాట్స్‌లో పెట్స్ అలౌడ్ కాదు" ఇలా సమాధానమిస్తారు. మొత్తానికి వీరందరికీ కుక్కల మీద ప్రేమ ఉంది, కానీ రిమోట్ కంట్రోల్ ప్రేమ.. దూరం నుంచే ఫీల్ అవ్వాలి.ఈ డాగ్-డ్రామా చూస్తుంటే, వీధికుక్కల సమస్య కన్నా వీధి సెలబ్రిటీల సమస్య ఎక్కువగా ఉంది అనిపిస్తుంది. కుక్కల్ని నిజంగా ప్రేమిస్తే? ఒక్కొక్కరు నాలుగు కుక్కలు దత్తత తీసుకుంటే ఔఅఖీలోని సమస్య సాల్వ్ అయిపోతుంది. కానీ అలా చేయటానికి ఎవరికీ టైమ్ లేదు. కుక్కల కోసం కన్నీరు కార్చటానికి మాత్రం టైమ్ కేటాయిస్తారు? ఎందుకంటే అది కెమెరా ఫ్రెండ్లీ కాబట్టి!భారత రాజ్యాంగం చాలా మహోన్నతమైంది. అది మూగజీవాలు, జంతువుల పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. జంతువుల సంక్షేమం, పరిరక్షణతో పాటు, వాటికి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలకు కేటాయిస్తున్నామని రాజ్యాంగంలోని ఆర్టికల్ 246(3) చెబుతోంది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ఃఅ) కార్యక్రమం ద్వారా వీధి కుక్కల నియంత్రణకు స్థానిక సంస్థలు చర్యలు చేపట్టాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డబ్ల్యూ), ఆర్టికల్ 246 అంటున్నాయి.''కుక్క కాటు కేసులు దేశంలో పెరిగిపోతుండటం ఆందోళనకర అంశం. దీనివల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తీవ్రమైన భయాన్ని వీధి కుక్కలు సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితిని ఆపాలి. దిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతం (ఔఅఖీ)లోని వీధి కుక్కలను పట్టుకొని, ప్రత్యేకమైన డాగ్ షెల్టర్లకు తరలించాలి. ఇందుకోసం దిల్లీ మున్సిపల్ విభాగం 5వేల డాగ్ షెల్టర్లను 8 వారాల్లోగా ఏర్పాటు చేయాలి. కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన మానవ వనరులను, పశు వైద్యులను సమకూర్చుకోవాలి. డాగ్ షెల్టర్లు వేదికగా దీర్ఘకాలం పాటు కుక్కల పోషణ కోసం ఏర్పాట్లు చేయాలి. ఆసక్తి కలిగిన వారికి వాటిని దత్తత ఇచ్చే ప్రణాళికలను సైతం సిద్ధం చేసుకోవాలి" అని తాజాగా సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.మనదేశంలో నిత్యం ఎంతోమందిని వీధికుక్కలు కరుస్తున్నాయి. అవి కరవడంతో కొందరు రేబిస్ వ్యాధి బారినపడుతున్నారు. మరికొందరు సకాలంలో చికిత్స అందక చనిపోతున్నారు. పలువురు తీవ్ర గాయాలతో సతమతం అవుతున్నారు. 2022 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం మధ్యకాలంలో భారత్‌లో దాదాపు 89 లక్షలకుపైగా కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. 2022లో 21.8 లక్షలు, 2023లో 30.5 లక్షలు, 2024లో 37.1 లక్షల కుక్క కాటు కేసులు నమోదవడం గమనార్హం. అంటే ఈ కేసులు ఏటా పెరుగుతూపోయాయి. ఆ మూడేళ్లలో దేశంలో ఏకంగా 45 శాతం మేర కుక్కకాటు ఘటనలు పెరిగాయి. 2022-2024 మధ్యకాలంలో అత్యధికంగా కుక్క కాటు కేసులు నమోదైన టాప్-10 రాష్ట్రాల్లో మహారాష్ట్ర (13.5 లక్షలు), తమిళనాడు (12.8 లక్షలు), గుజరాత్(8.40 లక్షలు), కర్ణాటక(7.57 లక్షలు), ఆంధ్రప్రదేశ్(6.49 లక్షలు), బిహార్(6.47 లక్షలు), ఉత్తరప్రదేశ్(5.85 లక్షలు), తెలంగాణ(3.33 లక్షలు), రాజస్థాన్ (3.32 లక్షలు), ఒడిశా (3.25 లక్షలు) ఉన్నాయి.2022-2024 మధ్యకాలంలో లద్దాఖ్, మిజోరం, నాగాలాండ్, అండమాన్ నికోబార్‌లలో 10వేలలోపే కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. ఈ వ్యవధిలో లక్షద్వీప్‌లో ఒక్క కుక్కకాటు కేసు కూడా నమోదు కాకపోవడం గమనార్హం.కుక్క కాటుకు గురైన వారికి ఇన్ఫెక్షన్ వల్ల రేబిస్ వ్యాధి వచ్చే ముప్పు ఉంటుంది. దీనివల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 59వేల మరణాలు సంభవిస్తుంటాయి. 2022 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం మధ్యకాలంలో భారత్‌లో 125 మంది రేబిస్‌తో చనిపోయారు. ఈ మరణాలు అత్యధికంగా సంభవించిన టాప్-10 రాష్ట్రాల్లో మహారాష్ట్ర (35), కర్ణాటక (12), మధ్యప్రదేశ్ (9), తమిళనాడు (9), ఉత్తరప్రదేశ్ (9), బిహార్ (6), మణిపూర్ (6), హిమాచల్ ప్రదేశ్ (5), మేఘాలయ (5), ఆంధ్రప్రదేశ్ (4) ఉన్నాయి. మహారాష్ట్రలో 2022లో 7, 2023లో 14, 2024లో 14 రేబిస్ మరణాలు చోటుచేసుకున్నాయి.

# పవన్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నారా?

విజయవాడ, ఆగస్టు 14

జనసేన పార్టీ అధినేత ఇక వేగం పెంచుతున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటి వరకూ ఒక లెక్క. ఈ నాలుగేళ్లు మరొక లెక్క. జమిలి ఎన్నికలు జరిగితే ముందుగానే ఎన్నికలు వస్తాయి. మరోసారి అధికారంలోకి రావాలన్న కసితో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఏడాది కాలంగా తన మంత్రిత్వ శాఖకే పరిమితమవుతూ దానిపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. పెద్దగా పార్టీని కూడా పట్టించుకోలేదు. అదే సమయంలో కాపు సామాజికవర్గానికి కూడా తాను ఎటువంటి ప్రయోజనం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయలేదు. కేవలం తన మంత్రిత్వ శాఖను అర్థం చేసుకునేందుకే ఇంత సమయం పవన్ కల్యాణ్ తీసుకున్నారని చెబుతున్నారు. తొలిసారి మంత్రిగా బాధ్యతలను చేపట్టడం అందులో ఫెయిల్ కాకూడదన్న భావనతోనే పవన్ జనానికి, క్యాడర్ కు దూరంగా ఉన్నారంటున్నారు. ఇక హనీమూన్ పీరియడ్ ముగియడంతో పాటు పవన్ పనితీరుపై విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. జనసేన నేతలు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తాము అప్పుల పాలయ్యామని, తమకు కనీసం పదవులు కూడా దక్కడం లేదని, కనీసం తమకు కూటమి పార్టీల్లో గౌరవం కూడా సరిగా దక్కడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. అందుకే పవన్ కల్యాణ్ పై గతంలో విమర్శలు చేస్తే వెంటనే సోషల్ మీడియా ద్వారానో, మీడియా సమావేశాలు పెట్టి ఖండించే వారు. కానీ గత కొద్ది రోజులుగా మాత్రం మౌనంగా ఉంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే నాలుగేళ్లలో పార్టీ బలోపేతం మాట దేవుడెరుగు? అసలు కే ఎసరు వస్తుందని భావించి పవన్ కల్యాణ్ ఇక నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశమవ్వడానికి నిర్ణయించుకున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని ముఖ్యమంత్రి




చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో కూటమి పార్టీలో కేర్ చేయని నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పర్యటించేందుకు కూడా ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం. తద్వారా అక్కడి నేతల్లో జోష్ నింపడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నేతలకు కూడా పరోక్ష హెచ్చరికలు జారీ చేయవచ్చని భావిస్తున్నారు. దీంతోపాటు మరో ప్రతిపాదనను కూడా చంద్రబాబు నాయుడు ముందు పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని తెలిసింది. వరసగా అనేక నియోజకవర్గాల నుంచివస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి కూటమి పార్టీల అగ్రనేతల ఉమ్మడి సమావేశం నిర్వహించాలని కూడా చంద్రబాబును కోరనున్నట్లు తెలిసింది. కనీసం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా జనసేన నేతలను కొందరు టీడీపీ నేతలు అడ్డుకుంటుండటంతో అటువంటి విషయాలను కూడా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ఆ నియోజకవర్గాల నేతలను పిలిపించి మాట్లాడాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. మొత్తం మీద పవన్ కల్యాణ్ తన రూటు మార్చి వెళ్లేందుకు రోడ్డు మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారట.

# టీడీపీ వ్యూహంలోనే జగన్ ప్రయాణం

కడప, ఆగస్టు 14

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల బరి నుంచి తొలుత వైసీపీ తప్పుకుంటుందన్నప్రచారం జరిగింది.అయితే జగన్ మాత్రం వ్యూహాత్మకంగా వ్యవహరించారంటున్నారు.ఇప్పుడు జరిగే ఉప ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యాలు తెలిస్తే కడప ప్రజలు ఒకింత పార్టీపై సానుభూతి వ్యక్తం చేస్తారన్న అంచనాలు వినపడుతున్నాయి.గతంలోనూ కుప్పం నియోజకవర్గంలో ఇలాంటి చర్యలకే పాల్పడినందున ఆ ఎఫెక్ట్ చిత్తూరు జిల్లా మొత్తం వ్యాపించింది. నాటు వైసీపీనేతలు చేసిన పనికి జిల్లా వ్యాప్తంగా టీడీపీకి పెద్దయెత్తున సానుభూతి కనిపించింది. ఒకరకంగా చెప్పాలంటే చిత్తూరు జిల్లామాత్రవే కాదు..చంద్రబాబు అరెస్ట్,కుప్పం నియోజకవర్గంలో వ్యవహరించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా 2024 ఎన్నికల్లో కనిపించింది.చిత్తూరు జిల్లాల్లో మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి కేవలం రెండు సీట్లు మాత్రమే లభించాయి.మిగిలిన వన్నీ కూటమి ఖాతాలో పడ్డాయి. అలాగే కడప జిల్లాలో పదినియోజకవర్గాలుంటే మూడు అసెంబ్లీ సీట్లకే ఫ్యాన్ పార్టీ పరిమితమయింది. మిగిలిన ఏడు స్థానాలను కూటమి గెలుచుకుంది.ఇకరాయలసీమలోని కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో పెద్దగా ఫ్యాన్ పార్టీకి సీట్లు లభించలేదు. ఇందుకు ప్రధానంగా అనేక కారణాలున్నప్పటికీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడిపత్రి మినహా మిగిలిన చో?ట్ల నాడు అధికారంలో ఉన్న వైసీపీ గెలుచుకుంది. నాడు స్థానిక సంస్థల ఫలితాలో సంతృప్తి పడింది కానీ, తర్వాత జరిగిన ఎన్నికల్లో టీడీపీకి లాభించింది. ఇప్పుడు అదేరకమైన వ్యూహాన్ని వైఎస్ జగన్ కూడా అవలంబిస్తున్నారని పార్టీ నేతలు అంటున్నారు. బరి నుంచి తప్పుకుంటే తాము ఓటమికి భయపడి పోటీ నుంచి తప్పుకునట్లవుతుందని, అదే పోటీ చేస్తే వారు పోలీసులతో అధికార దుర్వినియోగానికి దిగడంతో పాటు ఓటర్లను అడ్డుకోవడంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలను పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించడంతో పాటు పోలింగ్ ఏజెంట్లను కూడా వైసీపీని అనుమతించకపోవడంతో భవిష్యత్ లో ఇది తమకు రాజకీయంగా లాభిస్తుందని అంచనా వేసి ఎన్నికల బరిలోకి జగన్ తన పార్టీ అభ్యర్థిని దించినట్లు తెలిసింది. మొత్తం మీద జగన్ వ్యూహం వచ్చే ఎన్నికల్లో ఏవిధమైన ఫలితాలు వస్తాయన్నది తెలియకున్నా, ఎంతో కొంత సానుభూతిమాత్రం వస్తుందని గట్టిగా నమ్ముతున్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ వాగు లో లెవెల్ బ్రిడ్జి పై నుండి వెళ్తున్న వరద నీరు..

యాదాద్రి భువనగిరి

హైదరాబాద్లో కురిసిన భారీ వర్షానికి మూసీ పరువళ్లు తొక్కుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్, పోచంపల్లి,వలిగొండ మండలాల్లోని గ్రామాల మధ్య మూసీ వాగు ఉంది. చుట్టుపక్కల ఉన్న రైతులతోపాటు సమీప గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు జిల్లా అధికారులు. ఇప్పటికే రాచకొండ సిపి తో పాటుగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముంపు గ్రామాలను పరిశీలించారు..

వ్యవసాయ పనులపై వెళ్లే రైతులు ఎవరు మూసీ వాగును దాటవద్దని హెచ్చరించారు. సమీప గ్రామాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు సంప్రదించాలని తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో టోల్ ఫ్రీ నెంబర్లు కూడా ఏర్పాటు చేశారు..

==============================

# విన్నపాలు వినవలె

## కైకలూరును కృష్ణాలో కలపండి

విజయవాడ, ఆగస్టు 14,

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు జిల్లాలో ఉండటం వల్ల నీటి సమస్యలు వస్తున్నాయని, పాలన సరిగా జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన మరోసారి తెరపైకి వచ్చింది.. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కమిటీని నియమించడంతో పలు డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్ల మార్పులు, సరిహద్దులు మార్పులు, రెవెన్యూ డివిజన్ల అంశాలు పరిశీలించాలని రిక్వెస్ట్‌లు వస్తున్నాయి. తాజాగా కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో కలవాలని ప్రజలు కోరుతున్నారు. ముదినేపల్లి మండలం గుడివాడకు దగ్గరగా ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు కృష్ణా జిల్లాలో కలపాలని మొదటి నుండి కోరుతున్నారు. మిగిలిన మూడు మండలాల ప్రజలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. రైతులు కూడా కృష్ణా జిల్లాలో కలపాలని అడుగుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ జిల్లాల విభజన చేస్తుండటంతో ప్రజల ఆశలు చిగురించాయి. కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలిపితే తమకు మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాల పునర్విభజన కమిటీ సభ్యుడైన మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. అంతేకాకుండా, ఆయనకు రాతపూర్వకంగా లేఖ కూడా పంపించారు. ప్రజల కోరిక మేరకు, ఎమ్మెల్యే సిఫార్సు ఉండటంతో ప్రభుత్వం కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలుపుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. ప్రభుత్వం కచ్చితంగా కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో విలీనం చేస్తుంది అన్నారు.కైకలూరు నియోజకవర్గాన్ని ఏలూరులో విలీనం చేయడంతో నీటి సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లాలో నీటి వనరులు ఉండగా, కైకలూరును ఏలూరులో కలపడం వల్ల నీటి కోసం ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. కృష్ణా నది నుండి కైకలూరులోని నాలుగు మండలాలకు నీరు రావాల్సి ఉంది. రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే నీరు అందుతుంది. కైకలూరు శివారు ప్రాంతం కావడంతో నీటి ఇబ్బందులు తప్పవని ప్రజలు అంటున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తాగడానికి నీరు కూడా దొరకదని భయపడుతున్నారు. ప్రస్తుతం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. కృష్ణా నది నుండి కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అన్ని కాల్వలకు నీరు రావాలని ఉంది.కైకలూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాలన సరిగా జరగడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. అధికారులు ఇక్కడ పనిచేయడానికి ఇష్టపడటం లేదట. దీనికి కారణం ఏలూరు జిల్లాలో ఉండటం. బదిలీ అయితే కృష్ణా జిల్లాలోని కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తుందని అధికారులు భావిస్తున్నారట. దీంతో కైకలూరును కృష్ణా జిల్లాలో కలపాలని కోరుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాలి. ఈ విషయం కమిటీ దృష్టికి రాగా.. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# రంగంలోకి మంత్రుల కమిటీ

## సూచనలు కోరుతున్న బృందం

గుంటూరు, ఆగస్టు 14,

ఏపీ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. వైసీపీ హయాంలో చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ, కొత్త జిల్లాల ఏర్పాటులో సమస్యలు ఉన్నాయంటూ.. వారి పరిష్కారం కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లా, మండలం, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఈ కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. ఈ మంత్రివర్గ ఉప సంఘం తొలిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించాలని నిర్ణయించారు.ఏపీలో జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గ ఉప సంఘం కూడా ఏర్పాటు చేశారు. ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో ఏడుగురు మంత్రులతో మంత్రుల కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రుల కమిటీ ఈ విషయం మీద అధ్యయనం జరపనుంది. అనంతరం సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తారు. చంద్రబాబు ఆ నివేదికను పరిశీలించిన అనంతరం కేబినేట్ భేటీలో చర్చించి ఆపై నిర్ణయం తీసుకుంటారు. ఇంత ప్రక్రియ జరగాల్సి ఉంది. అయితే మంత్రుల కమిటీ సీఎం చంద్రబాబుకు ఎప్పుడు నివేదిక సమర్పిస్తారనే దానిపై క్లారిటీ వచ్చింది.గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు , సరిహద్దుల మార్పులపై ఏర్పాటైన మంత్రుల కమిటీ తొలిసారిగా బుధవారం సమావేశమైంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమస్యల పరిష్కారంపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. అనగాని సత్యప్రసాద్‌తో పాటుగా మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ అంశాలపై చర్చించిన మంత్రులు.. సెప్టెంబర్ 15 నాటికి నివేదికను సీఎం చంద్రబాబుకు అందించాలని నిర్ణయించారు. మరోవైపు డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే నెల 15వ తేదీ నాటికి ముఖ్యమంత్రి చేతికి నివేదిక అందించనున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.ఇందులో భాగంగా ఆగస్ట్ 29, 30 తేదీల్లో మంత్రుల బృందం ఉమ్మడి జిల్లాలలో పర్యటించనుంది. మంత్రుల కమిటీ రెండు గ్రూపులుగా జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి వచ్చిన సూచనలు, వినతులను వీటితో కలిపి.. సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సీఎంకు అందజేస్తారు. మరోవైపు గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ప్రజలు తమ వినతులను జిల్లా కలెక్టర్లకు అందజేయవచ్చు. ఇందుకు సెప్టెంబర్ రెండో తేదీ ఆఖరు అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. పేర్లు, సరిహద్దుల మార్పు అంశంతో పాటుగా కొత్త జిల్లాల ఏర్పాటు విషయాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు.మరోవైపు ప్రజలకు అందుబాటులో ఉండటం, పరిపాలనా సౌలభ్యం, ప్రభుత్వానికి ఆదాయం పెంచటం లక్ష్యంగా మంత్రుల కమిటీ సూచనలు ఉంటాయని అనగాని సత్యప్రసాద్ వివరించారు. మరోవైపు మంత్రుల కమిటీ సమావేశం సందర్భంగా 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై కేబినెట్ సబ్ కమిటీకి తమ వినతులను సమర్పించారు. గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వినతి పత్రం సమర్పించారు. అలాగే బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని కొందరు, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని మరికొంతమంది కోరారు. ఇక శ్రీకాకుళం జిల్లా మురపాక నుంచి వచ్చిన కొంతమంది గ్రామస్థులు.. తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ భారీగా పెరిగిన వరద

నల్గొండనాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దాంతో 26 గేట్లలో.. (8లీ10 అడుగులు.. 18లీ5 అడుగులు) ఎత్తి దిగువకు 2లక్షల 60 వేల 702 క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు. మెయిన్ పవర్ హౌజ్, కుడి-ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసారు. ఇన్ ఫ్లో: 2,54,143 క్యూసెక్కులు. ఔట్ ఫ్లో: 2,93,306 క్యూసెక్కులు. ప్రాజెక్ట్ పూర్తి నీటిమట్టం: 590 అడుగులు.. ప్రస్తుతనీ: 588.50 అడుగులు. డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం: 312.0450 ు.ఓ.అ.. ప్రస్తుతనీ: 307.5790 ు.ఓ.అ.

## బుడమేరు వాసుల్లో భయం... భయం

విజయవాడ ఆగస్టు 14,

ఏపీక భారీ వర్ష సూచన ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో.. సామాజిక మాధ్యమాల్లో ఒక ప్రచారం ప్రారంభం అయ్యింది. విజయవాడలోని బుడమేరుకు భారీ వరద ప్రవాహం వచ్చిందంటూ ప్రచారం నడుస్తోంది. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత ఏడాది విజయవాడలో వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. బుడమేరుకు గండిపడి విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రాణ నష్టం తో పాటు ఆస్తి నష్టం జరిగింది. సీఎం చంద్రబాబు వారం రోజులపాటు వరద సహాయక చర్యల్లో ఉండిపోవాల్సి వచ్చింది. అందుకే ఇప్పుడు బుడమేరుకు మరోసారి వరద ప్రవాహం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అయితే అది పుకారు మాత్రమేనని.. బుడమేరుకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదని జిల్లా అధికారులు ప్రకటించారు.గత ఏడాది సెప్టెంబర్ లో విజయవాడలోవరద ముంచెత్తిన విషయం ఇంకా కళ్ళ ముందు కదలాడుతూనే ఉంది. బుడమేరు వాగుకు గండ్లు పడి వరద పోటెత్తగా.. దానికి కృష్ణ వరద కూడా తోడు కావడంతో విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. వారం రోజుల తర్వాత అక్కడ పరిస్థితి యథాస్థితికి వచ్చింది. అయితే నాడు ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. రోజుల తరబడి ఇళ్లకు పరిమితం అయ్యారు. ఆహారానికి కూడా అవస్థలు పడ్డారు. మంచినీరు కూడా దొరకకుండా పోయింది. రోజుల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే నాటి పరిస్థితిని గుర్తుచేసుకొని తాజాగా జరుగుతున్న ప్రచారంతో ఆందోళనకు గురయ్యారు విజయవాడ ప్రజలుఅయితే తాజాగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. అటు తెలంగాణలో సైతం భారీ వర్షాలు నమోదు అవుతున్నాయి. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో సైతం విపరీతమైన వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో బుడమేరులో నీటి ప్రవాహం పెరిగింది. కానీ గండ్లు పడే స్థాయికి మాత్రం లేదు. దీంతో సామాజిక మాధ్యమాల్లో బుడమేరుకు మళ్లీ వరద అంటూ ప్రచారం ప్రారంభం అయింది. విజయవాడ నగర ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉండే వారి బంధువులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. దీంతో కృష్ణాజిల్లా అధికారులు ప్రకటన జారీచేశారు. బుడమేరుకు మళ్లీ వరదనే పుకార్లను ఎవరు నమ్మవద్దు అంటూ విజ్ఞప్తి చేశారు. బుడమేరుకు ఎలాంటి ముంపు ప్రమాదం లేదని చెప్పుకొచ్చారు. ప్రజలు భయాందోళనలు చెందవద్దని కోరారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా బుడమేరు పరివాహక ప్రాంతాలపై నిఘా పెట్టింది. పర్యవేక్షణకు గాను అధికారులను నియమించింది.

## చోరీ పిర్యాదుతో రైతు ఆత్మహత్య

కోదాడ

మునగాల మండల కేంద్రంలో గడ్డి మందు తాగి సిరికొండ రాజష్ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బావి మోటార్ స్టార్టర్ దొగతనం జరిగిందని మునగాల పోలీస్ స్టేషన్ లో వెంకట్ రెడ్డి అనే రైతు పిర్యాదు చేసాడు. దాంతో మునగాల ఎస్ఐ ప్రవీణ్ విచారణ నిమిత్తం కానిస్టేబుల్ ని రాజేష్ ఇంటికి పంపించాడు. ఇంట్లో ఉన్న రాజేష్ ని స్టేషన్ కి తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యంలో రాజేష్ ని వదిలి వెళ్లాడు. తను ఎలాంటి దొంగతనం చేయలేదని పలు మార్లు చెప్పిన ఎస్ఐ వినిపించుకోలేదు. విచారణ పేరుతో పరువు తీశారని మనస్థాపంతో పొలం వద్ద రాజేష్ గడ్డి మందు తాగాడు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ట్రీట్మెంట్ జరుగుతుండగా రాజేష్ మృతి చెందడు. రాజేష్ మృతి కి దేవరం వెంకట్ రెడ్డి,మునగాల ఎస్ఐ ప్రవీణ్ కారణమని బంధువులు ఆరోపిస్తున్నారు.

## పులిచింతల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

సూర్యాపేట.

పులిచింతల ప్రాజెక్టుకు వరద పోటు కొనసాగుతోంది. 11 గేట్లు ను నాలుగు మిటర్ లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసారు. ఇన్ ఫ్లో: 3,45,381 క్యూసెక్కులు. అవుట్ ఫ్లో: 3,63,339క్యూసెక్కులు. పూర్తిస్థాయి నీటిమట్టం: 175.00 అడుగులు . ప్రస్తుత నీటిమట్టం: 171.061అడుగులు. పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం: 45.77 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిలువ సామర్థ్యం : 39.8835 టీఎంసీలు. పవర్ జనరేషన్: 16,600 క్యూసెక్కులు. లీకేజీ ద్వారా:400 క్యూసెక్కులు.

## జూలూరు దగ్గర మూసి నది దాటొద్దు

యాదాద్రి:-

పోచంపల్లి మండలం జూలూరు వద్ద భారీగా పెరిగిన మూసి ప్రవాహం లో లెవల్ వంతెన పై నుండి ప్రవహిస్తుంది. పోచంపల్లి - బీబీనగర్ మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. పోలీసులు వంతెనకు ఇరువైపులా భారీకేడ్లు ఏర్పాటు చేసారు. మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేసారు.

# అమల్లోకి మహిళలకు ఫ్రీ బస్సు పథకం

## జీరో ఫేర్ టిక్కెట్

విజయవాడ, ఆగస్టు 14,

ఏపీ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలోకి వచ్చింది. శుక్రవారం నుంచి స్త్రీ శక్తి పథకం అమలు చేయనుంది. ఈ మేరకు మార్గదర్శకాలు కూడా విడుదల అయ్యాయి. ఈ మార్గదర్శకాల విడుదల అనంతరం తెలంగాణ ఎఫెక్ట్‌తో ఏపీ ప్రభుత్వం ముందే మేల్కొందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం తర్వాత తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఏపీ ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుందని చెప్తున్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభమైంది. ఈ పథకం కింద నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్, చార్టర్డ్, ప్యాకేజ్ టూర్ బస్సులకు మాత్రం ఈ పథకం వర్తించదు. అలాగే, తిరుమల-తిరుపతి ఘాట్ రోడ్‌లో తిరిగే సప్తగిరి, పొరుగు రాష్ట్రాలకు వెళ్లే అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. అలాగే నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సులకు ఈ పథకాన్ని మినహాయింపు ఇచ్చారు. అలాగే కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ మధ్య తిరిగే ఇంటర్ స్టేట్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం కల్పించలేదు సర్కార్.అటు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఫ్రీ జర్నీ స్కీమ్ అమలౌతుంది. ఏపీలో నివాసం ఉంటున్నట్టు ధృవీకరణ ఉంటేచాలు, బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు ఉచిత ప్రయాణం చెయ్యొచ్చు. అర్హులైన ప్రయాణికులకు జీరో ఫేర్ టికెట్లు ఇస్తారు. ఆ ఖర్చు మొత్తాన్ని ఖీఅకి ప్రభుత్వమే పరిహారంగా చెల్లిస్తుంది.అటు.. మహిళా కండక్టర్లకు బాడీ వార్న్ కెమెరాలు, అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటౌతాయి. టిమ్ మెషిన్లలో సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేసి, జీరో టికెటింగ్‌పై కండక్టర్లకు శిక్షణ ఇచ్చింది ఆర్టీసీ. బస్ స్టేషన్లలో ఫ్యాన్లు, కుర్చీలు, తాగునీరు, టాయిలెట్ సదుపాయాలు కూడా మెరుగుపరుస్తారు. సాంకేతికపరంగా కూడా ఆర్టీసీ సన్నద్ధంగా ఉంది. టిమ్ మెషిన్లలో సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేసి, జీరో టికెటింగ్‌పై కండక్టర్లకు శిక్షణ ఇచ్చింది. అవగాహన కోసం డిపోల దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది.

తెలంగాణ ఎఫెక్ట్ తో ముందే నిర్ణయం

లంగాణ, ఆంధ్రప్రదేశ్.. ఇరుగు పొరుగు రాష్ట్రాలు.. ఓ రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకుంటే దాని ప్రభావం పక్క రాష్ట్రం మీద కూడా అంతో ఇంతో తప్పక ఉంటుంది. మరీ ముఖ్యంగా సంక్షేమ పథకాల విషయంలో.. ఆ రాష్ట్రంలో అమలు చేస్తున్నారు.. మన దగ్గర ఎప్పుడంటూ జనాలు.. ప్రతిపక్షాల నుంచి డిమాండ్ రావటం సహజం. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం ఇటీవల రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. వీటిని బాగా పరిశీలించి చూస్తే.. తెలంగాణ ప్రభావంతోనే ఈ నిర్ణయాలు తీసుకుని ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక విషయంలోకి వస్తే ఏపీ ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనుంది. స్త్రీ శక్తి పేరుతో ఈ పథకం అమలు చేయనున్నారు.ఇలాంటి పథకమే తెలంగాణలో ఇప్పటికే అమల్లో ఉంది. మహాలక్ష్మి పేరుతో తెలంగాణ సర్కారు బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తోంది. ఈ పథకం అక్కడ విజయవంతంగా అమలవుతున్నప్పటికీ.. ఆరంభ కష్టాలు మాత్రం తప్పలేదు. ముఖ్యంగా ఆటోడ్రైవర్ల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. తమ పొట్ట కొట్టొందంటూ ఆటోడ్రైవర్లు నిరసనలు, ఆందోళనలు కూడా చేపట్టారు. తమ ఉపాధి దెబ్బతింటుందని.. గిరాకీ తగ్గిపోతుందని ఆటో డ్రైవర్లు వాపోయారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ.. ఆటో డ్రైవర్ల జీవితాలపై మాత్రం ప్రభావం పడిందనే చెప్పొచ్చు.ముఖ్యంగా అప్పటి వరకూ షేర్ ఆటోల ద్వారా ప్రయాణించిన మహిళలు.. బస్సులవైపు మొగ్గుచూపటంతో ఆటో డ్రైవర్ల గిరాకీలు 40 నుంచి 50 శాతం దాకా పడిపోయాయని ఆటో సంఘాలు చెప్తున్నాయి. దీంతో ఆటో కార్మికుల కుటుంబాలు ఇబ్బందుల్లో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశాయి. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని.. ఆర్థిక మద్దతు అందించాలని ఆటో యూనియన్లు డిమాండ్ చేశాయి. ఇక ఏటా వారికి రూ.12 వేలు ఆర్థిక సాయం అందిస్తామనే భరోసాను తెలంగాణ ప్రభుత్వం అందించింది. ఇదీ తెలంగాణ మాట. అయితే తెలంగాణలో ఎదురైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఏపీ ప్రభుత్వం ముందే మేల్కొందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం రోజునే ఆటో కార్మికులకు ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభం కంటే ముందే ఆటో సంఘాలతో చర్చించాలని మంత్రులకు సూచించారు. ఆ రకంగా ఆటోడ్రైవర్ల నుంచి వ్యతిరేకత వ్యక్తం కాకుండా ముందు జాగ్రత్త పడ్డారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.విషయం ఏమిటంటే... తెలంగాణలో మహాలక్ష్మి పథకం అమలైన తొలినాళ్లల్లో బస్సులలో సీట్ల కోసం మహిళల మధ్య ముష్టియుద్ధాలు జరిగిన ఘటనలు అనేకం. రోజూ ఇలాంటి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ వచ్చాయి. సీట్ల కోసం మహిళలు పోటీలు పడటం, కొట్టుకోవటం వైరల్ అయ్యాయి. అక్కడక్కడా ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేసిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అయితే ఆ తర్వాత పరిస్థితి మారింది. కానీ.. ఏపీలో ఉచిత బస్సు పథకం ఇప్పుడిప్పుడే ప్రారంభం కానుంది. దీంతో మొదట కొన్ని రోజులు బస్సులలో మహిళల రద్దీ, సీట్ల కోసం పోటీలు తప్పదు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్న ఏపీ ప్రభుత్వం.. మహిళల భద్రత దృష్ట్యా అన్ని బస్సులలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అలాగే మహిళా కండక్టర్లకు బాడీ వోర్న్ కెమెరాలు సమకూర్చాలని ఆదేశించింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనివలన బస్సులో ఎలాంటి ఘటనలు జరిగినా వెంటనే కనిపెట్టవచ్చనేది ప్రభుత్వం ఉద్దేశం. గొడవలు, తోపులాటలో పాటుగా ఆర్టీసీ సిబ్బంది భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.

# రవీంద్రనాథ్రెడ్డిపై టీటీడీ అధికారులు కేసు

తిరుమల, ఆగస్టు 14

కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలలో ప్రక్షాళన చేపట్టింది. వచ్చే భక్తులకు మాత్రమే కాదు, పవిత్రమైన తిరుమల కొండపై ఎవరైనా రాజకీయాలు ప్రసంగాలు చేస్తే కేసు నమోదు చేస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పదేపదే పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చారు. అయినా కొందరు వైసీపీ నేతల తీరు మారలేదు. రాజకీయాలను మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నారు.. చేశారు కూడా. తాజాగా ఆ లోవలోకి వచ్చారు జగన్ మేనమామ, వైసీపీ మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామిని దర్శించుకున్న తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో నిత్యం నేతలు రాజకీయాలపై మాట్లాడేవారు. అక్కడ మాట్లాడితే తాము చెప్పాల్సిన మెసేజ్ సూటిగా ప్రజల్లోకి వెళ్తుందని కొందరు నేతల ఆలోచన. దీన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన రాష్ట్రంలో వర్షాలు పడలేదని వ్యాఖ్యానించారు. అంతేకాదు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ సీఎం కావాలని స్వామిని ప్రార్థించినట్టు చెప్పుకొచ్చారు. మరో అడుగు ముందుకేసిన ఆయన పులివెందుల, ఒంటిమిట్టల జెడ్పీటీసీ సీట్లు మంగళవారం జరగనున్న ఉప ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని మనసులోని మాట బయటపెట్టారు. అంతేకాదు కూటమి పాలన, ఆయా రాజకీయ పార్టీలపై కామెంట్స్ సైతం చేశారు. శ్రీవారి ఆలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలిస్తోంది. నిబంధనల ఉల్లంఘనపై ఆయనపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. నేడో రేపో కేసు నమోదు చేస్తారా? రాజకీయ నాయకులకు ఇలాంటివి సహజమేనని టీటీడీ అధికారులు సైలెంట్‌గా అనేది ఇప్పుడు చర్చ. అయితే వైసీపీ మాత్రం రవీంద్రనాథ్‌రెడ్డి అండగా ఉంటుంది. ఆయన అన్నవిషయంలో ఎలాంటి తప్పులేదని అంటున్నారు. కావాలనే వైసీపీ నేతలపై కేసులు నమోదు చేయాలని భావిస్తోందని అంటున్నారు. ఇదిలా ఉండగా గతంలో కొందరు వైసీపీ నేతలు చేసిన ఆగడాలు వెలుగులోకి వస్తున్నాయి. తిరుమలకు చెందిన వైసీపీ నాయకుడు భీమవరపు నాగరాజు రెడ్డి అలియాస్ మందల నాగరాజు రెడ్డి చేసిన అరాచకాలు వెలుగులోకి వస్తున్నాయి. తిరుమలలో మద్యం బాటిల్‌తో ఉండడం, అసెంబ్లీ ఎన్నికల సమయంలో తిరుమలలో పోలింగ్ బూత్ వద్ద వైసీపీ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై తిరుమలకు చెందిన కొందరు అతనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అతడి అరాచకాలపైనా తిరుమల టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలన చేస్తోంది

# జాతీయ రాజకీయాల్లోకి బాలయ్య

హైదరాబాద్, ఆగస్టు 14(

ఏపీలో రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి అనేక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో చాలామంది ప్రముఖుల నియోజకవర్గాల మార్పు అనివార్యం అయ్యేలా ఉంది. ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ నియోజకవర్గం మారుతారని ప్రచారం జరుగుతోంది. అవసరం అనుకుంటే తెలంగాణలో బాలకృష్ణ పోటీ చేస్తారని టాక్ నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో నందమూరి బాలకృష్ణ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలయ్య బాబు హిందూపురం అడ్డా అంటూ కార్యకర్తలు నినాదాలు చేయగా.. ఒక్క హిందూపురం ఏంటయ్యా.. తెలంగాణ, ఏపీలో ఏ నియోజకవర్గం నుంచైనా గెలుస్తానంటూ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ గుర్తింపు సాధించుకున్నారు నందమూరి బాలకృష్ణ. ఇప్పటివరకు 109 చిత్రాల్లో నటించారు. ఇంకా నటిస్తూనే ఉన్నారు. ఒకవైపు సినిమాల్లో ఉంటూనే రాజకీయ ప్రవేశం చేశారు. తెలుగుదేశం పార్టీలో కీలక భూమిక పోషిస్తున్నారు. 2014లో తొలిసారిగా హిందూపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో సైతం రెండోసారి పోటీ చేసి గెలిచారు. జగన్ ప్రభంజనాన్ని తట్టుకుని ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మూడోసారి విజయం సాధించి ఫ్యాక్టరీ కొట్టారు నందమూరి బాలకృష్ణ. అయితే ఈసారి నందమూరి బాలకృష్ణ హిందూపురం ను విడిచిపెడతారని ప్రచారం నడుస్తోంది. ఆయన స్థానంలో భార్య వసుంధర హిందూపురం నుంచి పోటీకి దిగుతారని తెలుస్తోంది. అందుకు తగ్గట్టుగానే ఆమె తరచూ హిందూపురం నియోజకవర్గం లో పర్యటిస్తున్నారు.మరోవైపు నందమూరి బాలకృష్ణ జాతీయ రాజకీయాల వైపు చూస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. మొన్న ఆ మధ్యన పార్లమెంట్ కార్యాలయం వద్ద హల్చల్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఎంపీలతో కలిసి కేంద్ర పెద్దలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తప్పకుండా పార్లమెంటుకు వస్తానని సంచలన ప్రకటన చేశారు. తద్వారా కేంద్ర రాజకీయాల్లోకి వస్తున్నట్లు సంకేతాలు ఇచ్చారు. ఇప్పుడు తాజాగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి శంకుస్థాపనలో సైతం అదే తరహా వ్యాఖ్యలు చేశారు. దీంతో బాలకృష్ణ వచ్చే ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గానికి గుడ్ బై చెప్పడం ఖాయమన్న విశ్లేషణలు, వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## పాకిస్తాన్ అధ్యక్షుడిగా మునీర్..? ముష్రాఫ్ బాటేనా

లాహోర్ ఆగస్టు 14

పాకిస్తాన్లో పేరుకు ప్రధానమంత్రి ఉంటాడు. చెప్పుకోడానికి అధ్యక్షుడు ఉంటాడు. కానీ సంపూర్ణ అధికారం మాత్రం ఆర్మీ చీఫ్ చేతిలోనే ఉంటుంది. గతంలో జరిగిన ఘటనలు దీనిని నిరూపించాయి. తాజాగా శ్వేత దేశంలో లో దాయాది దేశం సైన్యాధిపతి అసిమ్ మునీర్ పర్యటిస్తున్నారు.. ఇటీవల జూన్ నెలలో దాయాది దేశానికి చెందిన సైన్యాధిపతి పర్యటించారు. సరిగ్గా రెండు నెలలు కాకముందే మరోసారి ఆయన అమెరికాలో పర్యటించడం ఆసక్తికరంగా మారింది. అంతేకాదు శ్వేత దేశం వేదికగా మన దేశానికి వ్యతిరేకంగా మునీర్ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.మునీర్ శ్వేత దేశంలో ఉండగానే.. అమెరికా దేశాధ్యక్షుడు ఆదేశాల మేరకు శ్వేత దేశం సరికొత్త నిర్ణయం తీసుకుంది. బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ , దానికి సహజర సంస్థ మజీద్ బ్రిగేడ్ ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా అమెరికా ప్రకటించింది. 2019లో బలుచిస్తాన్ సెలబ్రేషన్ ఆర్మీని స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ గ్రూపుగా ప్రకటించింది అమెరికా. కొన్ని దాడుల తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామని అమెరికా వెల్లడించింది. 2019 నుంచి ఆ సంస్థ ద్వారా జరిగిన దాడులకు బీ ఎల్ ఏ బాధ్యత వహించిందని అమెరికా వెల్లడించింది.. అయితే అమెరికా తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ కోసమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాకిస్తాన్ సైన్యాధిపతి అమెరికాలో ఉండగానే ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.కొంతకాలంగా భారతదేశానికి ట్రంప్ దూరంగా జరుగుతున్నారు. మన దేశం మీద అడ్డగోలుగా సుంకాలు విధిస్తున్నారు. అనేక విధాలుగా మనం సహకరిస్తున్నప్పటికీ ట్రంప్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పైగా తన మూర్ఖపు విధానాలతో భారతదేశాన్ని మరింత దూరం చేసుకుంటున్నారు. అంతేకాదు పాకిస్తాన్ కు అత్యంత దగ్గరవుతున్నారు. విదేశీ మీడియా సంస్థల కథనాల ప్రకారం పాకిస్తాన్ దేశ అధ్యక్షుడిగా అసీమ్ మునీర్ ను చూడాలని ట్రంప్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. గడచిన రెండు నెలల్లో మునీర్ రెండుసార్లు అమెరికా వెళ్లారు. పాకిస్తాన్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి అధ్యక్ష పదవిని దక్కించుకోవడానికి ట్రంప్ తో కలిసి మునీర్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు అమెరికా గడ్డమీద భారత మీద మునీర్ నిత్యం విషం కక్కుతూనే ఉన్నారు. భారత్ సింధు నది మీద జలాశయం నిర్మిస్తే మిస్సైల్స్ తో పడగొడతామని.. తమరు రెచ్చగొడితే భారతదేశంలో అల్లకల్లోలం సృష్టిస్తామని మునీర్ ఇప్పటికే హెచ్చరించిన విషయం తెలిసిందే.

## ఉపరాష్ట్రపతి ఎన్నికపై కసరత్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 14, (న్యూస్ పల్స్)

దేశ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సెప్టెంబర్ 9న ఓటింగ్ జరగనుండగా.. ఇందుకోసం అధికార పక్షం, విపక్షాలు తమ తమ అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. కాగా, త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెసేతర అభ్యర్థిని ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యమని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ వ్యతిరేక ఓట్లను తమవైపు మళ్లించుకోవచ్చనేది ప్లాన్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇంట్లో విందు ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, ఫరూఖ్ అబ్దుల్లా, ప్రతిపక్ష నేతల సమావేశం కూడా జరిగింది. టీఎంసీ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సహా 14 మంది సీనియర్ ప్రతిపక్ష నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికపై చర్చ జరిగినట్లు సమాచారం.విపక్షాల అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు మార్గరెట్ అల్వా నామినేషన్‌ను ప్రస్తావించగా.. గురువారం నాటి సమావేశానికి హాజరైన ఓ సీనియర్ ప్రతిపక్ష నేత మాట్లాడుతూ.. గత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జరిగిన పొరపాటును పునరావృతం చేయలేం అన్నారు. పార్లమెంటులో రెండవ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్.. కాంగ్రెస్ అభ్యర్థి అల్వాకు మద్దతు ఇవ్వడానికి నిరాకరించిందని వ్యాఖ్యానించారు. ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైతం అభ్యర్థిని నిలబెట్టేందుకు టీఎంసీ విముఖత వ్యక్తం చేసిందని మరో నేత పేర్కొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాత్రం మీడియాతో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఇండియా కూటమి సమిష్టి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాహుల్ గాంధీ నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో ఇండియా కూటమి ఐక్యంగా ఎన్నికల్లో పోరాడాలని నేతలంతా అంగీకరించినట్లు సమాచారం. అయితే.. ఈ సమయంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఓడించడానికి ఎన్డీయే వద్ద తగినంతమంది ఎంపీలు ఉన్నారని వాదించారు. అయితే ఇండియా కూటమి ఈ ఎన్నికల్లో సంఖ్యా బలంతో కాకుండా సైద్ధాంతిక ప్రాతిపదికన పోరాడవలసి ఉంటుంది.

## తాండూర్ లో కాగ్నా నది ఉగ్రరూపం.. జలదిగ్బంధంలో 'వీర్ శెట్టిపల్లి'

### అర్ధరాత్రి నుండి తెగిపోయిన సంబంధాలు

తాండూరుఎగువన నిన్న రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి వికారాబాద్ జిల్లా తాండూరు కాగ్నా నది ఉగ్రరూపం దాల్చింది. కాగ్నా నది పొంగిపొర్లిన కారణంగా వికారాబాద్ జిల్లా తాండూరు మండలం వీర్ శెట్టిపల్లి గ్రామం బుధవారం అర్ధరాత్రి నుండి జలదిబ్బంధంలో చిక్కుకుంది. గ్రామం చుట్టూ కాగ్నా నది ప్రవహించడంతో ఆ గ్రామానికి బాహ్య ప్రపంచం నుండి సంబంధాలు తెగిపోయాయి. ఇదిలా ఉండగా వరద కారణంగా చిక్కుకుపోయిన ప్రజలకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

కాగ్నా నది పొంగిపొర్లిన కారణంగా తాండూర్ -వికారాబాద్, తాండూరు -జహీరాబాద్, తాండూరు-కర్ణాటక తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారులన్నీ నిలిచిపోయాయి.

## పరిగి పరిసర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు

వికారాబాద్

వరిగి వరిసర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూమి రెండు నుండి మూడు సెకన్లు కంపించింది. రంగాపూర్, బసిరెడ్డి పల్లి, న్యామత్ నగర్ లలో జనాలు ఇళ్ళ నుండి బయటకు వచ్చారు. గురువారం తెల్లవారు జామున 3:47 సమయంలో భూకంపం సంభవించింది. భూ క్రపంనలపై జనాలు గుంపులుగా చేరి చర్చించుకుంటున్నారు. అధికారులు అప్రమత్తమయ్యారు. బసిరెడ్డి పల్లికి చేరుకున్న పోలీసులు, గ్రామస్థులనుంచి ఆరా తీస్తున్నారు.

## నగరంలో మంత్రి నారాయణ ఆకస్మిక పర్యటన

విజయవాడ

మంత్రి నారాయణ విజయవాడ నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. విద్యాధరపురం,బుడమేరు వంతెన,గాయత్రి నగర్ ప్రాంతాల్లో వరిస్థితినినీ పరిశీలించారు.

మంత్రి మాట్లాడుతూ నగరంలో డ్రెయిన్లు ఆక్రమణలకు గురికావడం తో చాలా ప్రాంతాల్లో రోడ్లు జలమయం అయ్యాయి. ఆక్రమణలు తొలగించాలని ఇటీవలే కమిషనర్ కు ఆదేశాలిచ్చాను. వీఎంసి తీసుకున్న ముందస్తు చర్యలతో కొన్ని చోట్ల ఇబ్బందులు తప్పాయి. నీరు నిలిచిన ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది అత్యవసర చర్యలు చేపట్టారు. వర్షాలు తగ్గిన వెంటనే విజయవాడలో ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తాం. వచ్చే వర్షా కాలం నాటికి నగర వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని అన్నారు.

బుడమేరు వరద వస్తుందని జరుగున్న ప్రచారంలో వాస్తవం లేదు . విజయవాడలో లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం వీఎంసి ముందస్తుగా 15 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసింది. సీఎం చంద్రబాబు కూడా వర్షాలపై ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నారని అన్నారు.

## వికారాబాద్ జిల్లా లో భారీ వర్షం

వికారాబాద్ వికారాబాద్ జిల్లాలో భారీ వర్షం కురుస్తోంది. దాంతో పలు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దారూర్ మండల పరిధిలోని నాగసంబంధర్, మోమిన్ కుర్దు, గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. కోట్ పల్లి ప్రాజెక్టు అలుగుపారుతోంది. ధారూర్ మండలం "గురుదోట్ల"గ్రామ చెరువుకు గండి పడడంతో గ్రామస్తులు భయాందోళనలలో వున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న దారూర్ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## అడుగంటిన భూగర్భ నీరు వానాకాలంలో నీటి ఇక్కట్లు

అదిలాబాద్, ఆగస్టు 14,

వేసవికాలంలోనే కాదు వర్షాకాలంలో సైతం మంచినీటి కోసం ప్రజలు తిప్పలు పడుతున్నారు. కనీస మౌలిక సదుపాయా లు లేక ఆదిలాబాద్ జిల్లాలోని పలు గ్రామా ల ప్రజలు నేటికీ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే కోవకు చెందింది బజారత్నూర్ మండలంలోని దిగ్నూర్ గ్రామం.వర్షాకాలంలో సైతం గ్రామస్తులు ఇంటింటికి తిరిగి నీళ్లు ఆడుకునే పరిస్థితి నెలకొం దంటే వారి పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్రామంలో మంచినీళ్లు లేవు, మురికి కాలువలు లేవు, చెత్త చెదారం పేరుకుపోయి అపరిశుభ్రత తాండవిస్తోంది. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక.. నీటి కోసం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బంది అంతాఇంతా కాదు.వర్షాకా లంలోనే నీటి కోసం ఇంత ఇబ్బంది పడుతుంటే ఇక వేసవికాలంలో గ్రామస్తులు అవస్థలు చెప్పనక్కర్లేదు.

# పొత్తుల లెక్కలు మారుతున్నాయా...

విశాఖపట్టణం, ఆగస్టు 14,

ఏ రాజకీయ పార్టీల మధ్య అయినా పొత్తులు శాశ్వతం కాదు. లాభనష్టాలను వేసుకొని.. రాజకీయంగా కలిసివచ్చే అంశాలను పరిగణలోకి తీసుకొని మాత్రమే పొత్తులు కొనసాగుతాయి. తమ పార్టీకి.. పార్టీని నమ్ముకున్న నేతలకు న్యాయం జరిగితేనే ఆ పొత్తులకు అర్థం ఉంటుంది. అదే సమయంలో ఉమ్మడి శత్రువు బలంగా ఉన్నప్పుడు కూడా పొత్తు పదిలంగా ఉంటుంది. అయితే ఆ పొత్తు వల్ల ప్రయోజనాలు ఉంటేనే రాజకీయ పార్టీలు కలుస్తాయి. వికటిస్తాయంటే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకుంటాయి. అయితే ప్రస్తుతం ఏపీలో మూడు పార్టీల మధ్య గట్టి పొత్తు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పొత్తు కుదుర్చుకొని సూపర్ విక్టరీ సాధించాయి. అయితే వచ్చే ఎన్నికల నాటికి ఈ పొత్తు ఉంటుందా? అంటే మాత్రం ఉంటుంది అని ఆయా పార్టీలు చెబుతున్నాయి. కానీ ఒక్కోసారి పరిస్థితులు అనుకూలించకపోతే ఈ పొత్తులు విచ్ఛిన్నం కావడం ఖాయం. అయితే 2029 నాటి పరిస్థితులకు అనుగుణంగానే ఈ మూడు పార్టీల మధ్య పొత్తు కొనసాగే అవకాశం ఉంది.ఏపీలో స్థిరమైన ప్రభుత్వం కొనసాగుతుందని.. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు మంచి పాలన అందించగలమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి రానివ్వనని హెచ్చరిస్తున్నారు. అయితే ఆయన సంకల్పంలో బలం ఉండవచ్చు కానీ.. పరిస్థితుల్లో మార్పులు వస్తే మాత్రం ఆయన నిర్ణయాలు మారి అవకాశం ఉంది. జనసేన శత శాతం విజయాన్ని సొంతం చేసుకుంది. 21 అసెంబ్లీ, రెండు పార్లమెంటు నియోజకవర్గం పోటీ చేసి అన్నిచోట్ల గెలుపొందింది. అయితే కేవలం 6% ఓటు బ్యాంకు ఉన్న జనసేన విజయం వెనుక తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు ఉందన్నది స్పష్టం. అయితే 100 స్ట్రైక్ రేటుతో జనసేనలో ఆత్మవిశ్వాసం పెరిగింది. అయితే అదంతా మా బలంతోనే నన్న వాదన టిడిపి నుంచి ఉంది. అయితే ఆ రెండు పక్షాల మధ్య వాదన పెరిగితే మాత్రం వివాదాలు చెలరేగే అవకాశం ఉంది.ఎవరు లేదన్నా.. తెలుగుదేశం పార్టీపై స్పష్టమైన పట్టు సాధించారు నారా లోకేష్. పూర్తిస్థాయిలో పట్టు బిగించారు కూడా. ఆయన చుట్టూ యువ బృందం పెరిగింది. భవిష్యత్తు వ్యూహారచనలో ఆ టీం ఉంది. తప్పకుండా వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మాదిరిగా ఒంటరిగా బరిలో దిగుదామని ఒక వాదనను తెరపైకి ఎత్తిస్తోంది ఆ యువ టీం. టిడిపి బలమైన పార్టీ అని.. క్షేత్రస్థాయిలో మంచి బలం ఉందని.. 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినా విజయం సాధించి ఉండేదని నమ్మకంగా చెబుతోంది ఆ యువ బృందం. ఒకవేళ ఎన్నికల ముంగిట అదే నమ్మకం పెరిగితే మాత్రం అకస్మాత్తుగా టిడిపి ఒంటరి పోరుకు దిగే అవకాశం ఉంది.ప్రస్తుతం జాతీయస్థాయిలో బిజెపి ప్రత్యర్థి పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వానికి ఇప్పుడిప్పుడే మద్దతు పెరుగుతోంది. అయితే రాహుల్ గాంధీ ప్రభావం పెరిగితే మాత్రం.. మోడీ హవా తగ్గే అవకాశం ఉంది. తప్పకుండా అప్పుడు చంద్రబాబు పునరాలోచనలో పడతారు. చంద్రబాబు బిజెపితో పొత్తు రికార్డు చూస్తే ఒక్కోసారి ఒక్కోలా ఉంటుంది. 1999లో బిజెపితో పొత్తు పెట్టుకుని గెలిచారు. 2004లో పొత్తు పెట్టుకున్నా ఓడిపోయారు. 2014లో మరోసారి పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చారు. 2019లో పొత్తు కుదుర్చుకోలేదు. 2024లో మాత్రం పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చారు. బిజెపి విషయంలో ఒక్కటి నిజం. ఆ పార్టీ బలంగా ఉన్నప్పుడు పొత్తు పెట్టుకుంటేనే ఫలితముంటుంది. లేకుంటే ఆ పార్టీపై ఉన్న వ్యతిరేకత సైతం పనిచేస్తుంది. జాతీయస్థాయిలో బిజెపి పై వ్యతిరేకత ప్రారంభం అయితే.. యాంటీ సెంటిమెంట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తద్వారా వంటరి పోరాటానికి చంద్రబాబు జై కొట్టే అవకాశం ఉందిఒక్కోసారి పొత్తు అనేది వికటిస్తుంది. సీట్ల సర్దుబాటు తో పాటు నేతలందరినీ సంతృప్తి పరచకపోతే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయి. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. మరో 50 సీట్లు అదనంగా పెరుగుతాయి. 225 స్థానాలు ఉంటాయి. అటువంటిప్పుడు కచ్చితంగా జనసేన 50 అసెంబ్లీ సీట్ల వరకు డిమాండ్ చేస్తుంది. బిజెపి సైతం తమ ప్రాతినిధ్యం పెంచుకోవాలని చూస్తుంది. అయితే ఆ రెండు పార్టీలకు సీట్లు కేటాయిస్తే టిడిపిలో ఆశావాహులు నిరాశకు గురి కావడం ఖాయం. పోనీ జనసేనకు సీట్లు తగ్గించి ఇస్తే.. ఆ పార్టీలో టికెట్ల కోసం చేరిన వైసీపీ నేతల పరిస్థితి ఏంటి? అంటే కలిసి ఉండి ఇబ్బంది పడడం కంటే.. వేరువేరుగా పోటీ చేసి.. గెలిచిన తర్వాత పొత్తు పెట్టుకుందామన్న ప్రతిపాదన కూడా వచ్చే అవకాశం ఉంది. అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. ఏ పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

# తెలివైన వైరస్ డెంగ్యూ

న్యూఢిల్లీ, ఆగస్టు 13



ఢిల్లీ ఎయిమ్స్ శాస్త్రవేత్తలు సాధారణ జ్వరం కంటే డెంగ్యూ వైరస్ శరీరానికి ఎలా హాని చేస్తుందో తెలుసుకోవడానికి పరిశోధనలు చేశారు. డెంగ్యూ శరీర నొప్పి లేదా అధిక జ్వరాన్ని కలిగించడమే కాకుండా, శరీర రక్షణ నిర్మాణాన్ని నెమ్మదిగా బలహీనపరిచే తెలివైన వైరస్ అని చెబుతున్నారు వైద్య నిపుణులు. డెంగ్యూ వైరస్‌ను శరీరం ఎలా గుర్తించి ఆపగలదు, ఈ వైరస్‌ను తొలగించగలదా అనే ప్రశ్న తలెత్తుతుంది.ఇటీవల, న్యూఢిల్లీలోని ఎయిమ్స్ శాస్త్రవేత్తలు డెంగ్యూ వైరస్ శరీరంలో ఉండే ప్రత్యేక ప్రోటీన్ అర్ఎంబిఎక్స్ ను ఎలా ఉపయోగిస్తుందో కనుగొన్నారు. ఈ ప్రోటీన్ డెంగ్యూ వైరస్ పెరగడానికి సహాయపడుతుంది. ఇక్కడ మన రక్షణ వ్యవస్థ పాత్ర పోషిస్తుంది. అంటే, బాహ్య వైరస్‌లు శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించే అణువు. దీనికి ఎంఐఆర్-133జీ అని పేరు పెట్టారు. ఈ అణువు అర్ఎంబిఎక్స్, డెంగ్యూ వైరస్ శరీరం లోపల పెరగకుండా నిరోధిస్తుంది.ఈ పరిశోధన జర్నల్ ఆఫ్ మెడికల్ వైరాలజీలో ప్రచురించడం జరిగింది. ఇది డెంగ్యూ వైరస్ తనను తాను ఎలా ప్రతిబింబిస్తుందో.. ఎంఐఆర్ 133జీ ను ఎలా బలహీనపరుస్తుందో వివరిస్తుంది. ఆ తరువాత అర్ఎంబిఎక్స్ వైరస్లు పెరుగుతాయి. ఇది శరీరంలో జరిగే ఒక రకమైన యుద్ధం, డెంగ్యూ వైరస్ శరీరంపై దాడి చేసిన మొదటి కొన్ని గంటల్లోనే ఇదంతా జరుగుతుంది.ఎయిమ్స్ వైద్యులు దీనిని ఒక పరిశోధన ద్వారా చికిత్స చేశారు. ఇందులో సోకిన కణాలలో ఎంఐఆర్-133జీ అణువుల సంఖ్యను కృత్రిమంగా పెంచారు. దీని కారణంగా డెంగ్యూ వైరస్ పెరగడంలో ఇబ్బంది పడింది.ఎంఐఆర్-133జీ సంఖ్య పెరిగినప్పుడు, వైరస్ తనను తాను సులభంగా ప్రతిరూపం చేసుకోలేకపోయిందని పరిశోధనలో వెల్లడైంది. ఎయిమ్స్ బయోటెక్నాలజీ విభాగం లీడ్ సైంటిస్ట్ డాక్టర్ భూపేంద్ర వర్మ ప్రకారం, మన కణాల లోపల ఒక రకమైన టగ్ ఆఫ్ వార్ ఉంటుంది. డెంగ్యూ వైరస్ ఒక దిశలో లాగుతుంది. తద్వారా అది పెరుగుతుంది. మన శరీరం దానిని ఆపడానికి మరొక దిశలో లాగుతుంది. ఎంఐఆర్133జీ వంటి శరీర రక్షకులకు మనం మద్దతు ఇస్తే, అది ఎక్కువ నష్టం కలిగించే ముందు వైరస్‌ను ఆపవచ్చు. అంటే, ఎంఐఆర్-133జీని పెంచడం లేదా అర్ఎంబిఎక్స్ ని ఆపడం నేర్పితే, డెంగ్యూ వైరస్ ను అరికట్టవచ్చంటున్నారు వైద్యులు.ఈ పరిశోధన నిర్వహించిన శాస్త్రవేత్తలు ఇది ఒక్క క్షణంలో పరిష్కరించగల సమస్య కాదని అన్నారు. దీనికి కొంత సమయం పట్టవచ్చు. డెంగ్యూను నివారించడానికి నిర్దిష్ట ఔషధం లేనందున, లక్షణాలను చూసిన తర్వాతే చికిత్స జరుగుతుంది. కానీ ఈ పరిశోధన ఫలితాలపై దృష్టి పెడితే, వైరస్‌ను ఆపగల ఔషధాన్ని తయారు చేయవచ్చు. ఇది డెంగ్యూ వైరస్‌ను కూడా పూర్తిగా నిర్మూలించగలదు.ఢిల్లీ ఎయిమ్స్ శాస్త్రవేత్తలు సాధారణ జ్వరం కంటే డెంగ్యూ వైరస్ శరీరానికి ఎలా హాని చేస్తుందో తెలుసుకోవడానికి పరిశోధనలు చేశారు. డెంగ్యూ శరీర నొప్పి లేదా అధిక జ్వరాన్ని కలిగించడమే కాకుండా, శరీర రక్షణ నిర్మాణాన్ని నెమ్మదిగా బలహీనపరిచే తెలివైన వైరస్ అని చెబుతున్నారు వైద్య నిపుణులు.

# సుప్రీంతీర్పుపై కిం కర్తవ్యం

## న్యాయనిపుణులతో చర్చలు

హైదరాబాద్, ఆగస్టు 14

రేవంత్ ముఖ్యమంత్రి అయిన తర్వాత శాసనమండలికి ఎవరిని పంపించాలి చర్చ మొదలైనప్పుడు.. ఆయన మదిలో మిగిలిన తొలి పేరు కోదండరాం.. ఆ తర్వాత ఇతర సమీకరణాల నేపథ్యంలో అలీ ఖాన్ పేరును కూడా ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయడానికి పంపించారు. గవర్నర్ మరో మాటకు తావు లేకుండా వారిద్దరిని శాసనమండలి సభ్యులుగా ఎంపిక చేశారు. అయితే వారిద్దరిని ఎందుకు ఎంపిక చేశారని సవాల్ చేస్తూ అప్పట్లోనే భారత రాష్ట్ర సమితి నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.సర్వోన్నత న్యాయస్థానం ఇన్ని రోజులపాటు ఆ ఫిర్యాదును హోల్డ్ లో పెట్టింది. బుధవారం దానికి సంబంధించి విచారణ సాగించింది. ఈ విచారణలో భాగంగా ఇరుపక్షాల వాదనలు విన్న సర్వోన్నత న్యాస్థానం కోదండరాం, అలీ ఖాన్ ను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయడం సరి కాదని ధర్మసనం వ్యాఖ్యానించింది. వారి శాసనమండలి సభ్యత్వలను రద్దు చేస్తూ సంచలనమైన తీర్పు ఇచ్చింది. గతంలో శ్రవణ్, సత్యనారాయణ ను గవర్నర్ కూడా లో ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయాలని భారత రాష్ట్ర సమితి ప్రతిపాదించింది. దీనిని గవర్నర్ పరిధిలోకి తీసుకెళ్లింది. అయితే గవర్నర్ దీనిని వ్యతిరేకించారు. ఆ తర్వాత ఎమ్మెల్యేల కోటాలో శ్రవణ్ ఎమ్మెల్సీ అయ్యారు. అప్పట్లో గవర్నర్ తనను ఎమ్మెల్సీగా ఎంపిక చేయకపోవడం పట్ల శ్రవణ్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు కోదండరాం, ఆలీ ఖాన్ ను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇన్ని రోజులపాటు ఆ పిటిషన్ ను హోల్డ్ లో పెట్టిన సుప్రీంకోర్టు.. బుధవారం భారత రాష్ట్ర సమితి ఊహించిన విధంగా తీర్పు ఇచ్చింది. అంతేకాదు తదుపరి విచారణను వచ్చే నెల 17 కు వాయిదా వేస్తున్నట్టు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో నామినేషన్లు తమ తుది తీర్పుకు లోబడి ఉంటాయని సుప్రీంకోర్టు వెల్లడించింది.

ఈ తీర్పు ఒక రకంగా అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బలాంటిది. ఎందుకంటే 2023లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడానికి ప్రధాన కారణాలలో కోదండరాం కూడా ఒకరు. కోదండరాం ఉద్యమ నాయకుడిగా పేరుపొందారు. అయితే ఆయనకు భారత రాష్ట్ర సమితి సముచిత ప్రాధాన్యం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆయన తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలు గుర్తించి ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. ఆయన ఎంపికను ప్రారంభం నుంచి భారత రాష్ట్ర సమితి తప్పుపడుతూనే ఉంది. చివరికి సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. ఏం జరుగుతుందో అనేది ఆసక్తికరంగా మారింది. సెప్టెంబర్ 17న ఈ కేసు కు సంబంధించి తుది తీర్పు వెళ్ళడయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది అనేది చూడాల్సి ఉంది. ఆ రెండు స్థానాలలో నామినేషన్ల దాఖలు తమ తుది తీర్పుకు లోబడి ఉంటాయని సుప్రీంకోర్టు ప్రకటించిన నేపథ్యంలో.. ఆ మార్గదర్శకాలకు అనుకూలంగా ప్రభుత్వం నడుచుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్ పార్టీకి మొట్టికాయ లాంటిదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## బీసీ సభ...మళ్లీ వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 14,

. ఏ ముహూర్తాన బీసీ రిజర్వేషన్ డిమాండ్‌తో సభ ను కరీంనగర్ లో నిర్వహిస్తామని చెప్పారో.. అప్పటి నుంచి ఏదీ కలిసి రావడం లేదంట. చివరకు ప్రకృతి సైతం సహకరించడం లేదు. ఆ క్రమంలో బీసీ సభ రెండుసార్లు వాయిదాపడింది. తిరిగి ఎప్పుడు నిర్వహిస్తారనేది మాత్రం స్పష్టత లేదు. సభ వాయిదాతో పార్టీ నాయకులు, కేడర్ లోనూ నైరాశ్యం నెలకొంది. పదేపదే సభను వాయిదా వేస్తుండటం వెనుక గులాబీ నేతల లెక్కలేంటి? బీసీల రిజర్వేషన్ పై పోరాటానికి సిద్ధమైన బీఆర్ఎస్. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు గులాబీ పార్టీ సన్నద్ధమైంది. అందులో భాగంగానే కరీంనగర్ వేదికగా బీసీ కదనభేరి పేరుతో బీసీ భారీ బహిరంగసభ నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నెల 8న నిర్వహిస్తామని తొలుత ప్రకటించిన పార్టీ.. మళ్లీ వర్షం, వరుస సెలవుల నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. మళ్లీ గురువారం సభ నిర్వహిస్తామని పార్టీ బీసీ నేతలు సమావేశమై మరీ తేదీని ప్రకటించారు. అంతేకాదు కరీంనగర్ కు వెళ్లి అక్కడ సైతం మీడియా సమావేశం నిర్వహించి మరీ సభపై ప్రకటన చేశారు. సభకు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భారీగా బీసీ సభకు జనం తరలించి విజయవంతం చేస్తామని నేతలు వెల్లడించారు. బీఆర్ఎస్ కంటే ముందు నుంచే ఆ పార్టీలో రెబల్ అవతారమెత్తిన తెలంగాణ జాగ?తి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా గళమెత్తుతున్నారు. దానిపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను కూడా సమర్ధించారు. అయితే అప్పట్లో ఆర్డినెన్స్‌పై వ్యతిరేక స్వరం వినిపించిన బీఆర్ఎస్ నేతలు తర్వాత రూటు మార్చుకున్నారు. కవితను ఫాలో అవుతూ స్థానిక సంస్థల ఎన్నికల లెక్కలతో బీఆర్ఎస్ కూడా బీసీ నినాదం ఎత్తుకోక తప్పలేదు. బీఆర్ఎస్ సభకు కాలం కలిసి రావడం లేదా? అందుకే కరీంనగర్‌లో భారీ ఎత్తున బీసీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ భావించింది. కానీ సభకు మాత్రం కాలం కలిసి రావడం లేదు.. ప్రకృతి సైతం సహకరించడం లేదు. మళ్లీ ఈ నెల 14 నుంతిచి 17 వరకు రాష్ట్రంలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సభను వాయిదా వేస్తున్నట్లు సభ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. దీంతో పార్టీ నాయకుల్లో, కేడర్ లో నైరాశ్యం నెలకొంది. కరీంనగర్ లో సభ పెట్టడం బీఆర్ఎస్ కు సెంటిమెంట్ గా భావించి అక్కడి నుంచి స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచారాన్ని శ్రీకారం చుట్టాలని, అన్ని జిల్లాల్లోనూ బీసీ సభలు పెట్టి వారి ఓటు బ్యాంకును పార్టీ వైపు మళ్లించేందుకు ప్రణాళికలు రూపొందించింది. అయితే ఆ సభ రెండోసారి కూడా వాయిదా పడినట్టు ప్రకటించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటన. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, అయితే.. వాతావారణ శాఖ చెప్పిన అంశాలను పరిగనణలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈనెల 14, 15, 16, 17 తేదీల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ జారీ చేసిన ముందస్తు చేసిన హెచ్చరికల మేరకు.. బీసీ కదన భేరి వాయిదా వేస్తున్నామని, సభ ఎప్పుడు నిర్వహించే విషయాన్ని త్వరలోనే ప్రకటిస్తామని, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. సభ వరుస వాయిదాలతో అంతర్మధనంలో బీఆర్ఎస్ శ్రేణులు. వాస్తవానికి కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ప్రభుత్వ తీరును ఎండగట్టాలని బీఆర్ఎస్ భావించింది. బీసీలను 42శాతం రిజర్వేషన్ల పేరుతో వంచన చేస్తుందనే అంశాన్ని ప్రజలకు వివరించేందుకు సిద్ధమైంది. అందులో భాగంగానే సభ నిర్వహణకు సిద్ధమైంది. అయితే సభ ప్రకటన చేసిన దగ్గర నుంచి గులాబీకి కలిసి రావడం లేదు. సభతో అటు నేతల్లోనూ, ఇటు కేడర్ ల్లోనూ జోష్ నింపాలని భావించింది.

## ఉగ్రరూపం దాల్చిన వెంకటాపురం వాగు

శంషాబాద్

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం వెంకటాపురం వాగు ఉగ్రరూపం దాల్చింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, వాగులు నిండుకుండలా మారాయి. శంషాబాద్ మండలంలో అన్ని చెరువులు నిండి అలుగు పారుతూ హిమాయత్ సాగర్ లోకి నీరు చేరుతుంది. మండలంరోని పాలమాకుల, తొండుపల్లి, కొల్లపల్లి, పిల్లోనిగుడా, నానాజీపూర్, కాచారం అలుగులు పారుతుండడంతో హిమాయత్ సాగర్ కు వరద పోటెత్తింది. వెంకటపూర్ వద్ద ఉగ్రరూపం దాల్చిన వాగు వంతెనకు అనుకుని పారుతోంది. సూల్తాన్పల్లి, కెపి దొడ్డి వద్ద అమడపురం వాగు పారడంతో కెపిదొడ్డి వద్ద ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరుతోంది.

## దారుణంగా పూలే బాలుర హాస్టల్

మంచాల

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం నోముల గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలుర హాస్టల్లో పాఠశాలలో పరిస్థితి దారుణంగా తయారయింది. విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. లక్షల్లో అద్దె చెల్లిస్తున్నా విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు హాస్టల్ భవనం పైకప్పు నుండి పెచ్చులు ఊడిపడుతున్నాయని, ఏ సమయంలో ఏమి జరుగుతుందో అని భయాందోళనకు గురవుతున్నారు విద్యార్థులు. భవనం పై కప్పు నుండి నీళ్లు కారుతున్నాయని రాత్రి సమయంలో నిద్రలేని రోజులు గడపాల్సొస్తుందని, తరగతి గదులకు కిటికీలు లేక సమయంలో చల్లటి గాలితో బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుందని విద్యార్థులు తమ ఆవేదనను తెలిపారు

మూత్రశాలలు దుర్గంధంతో నిండి ఉన్నాయని, కనీసం నీటి వసతి కూడా లేక తిప్పలు తప్పడం లేదని విద్యార్థులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు రెండు రోజులుగా విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయిందని, ఈ భవనంలో ఎలా ఉండి చదువుకోవాలని అధికారులను నిలదీస్తున్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వేడుకుంటున్నారు

## కుంటాల, పొచ్చర జలపాతాలకు సందర్శకుల నిలిపివేత

అదిలాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో ప్రముఖ పర్యటక కేంద్రం పొచ్చర, కుంటాల జలపాతాల సందర్శనను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు ప్రకటించారు. మూడు రోజుల పాటు భారీ వర్షాలున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆటవీ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

## కారు పల్టీ..ఒకరికి తీవ్ర గాయాలు

యాదాద్రి భువనగిరి

సంస్థాన్ నారాయణపురం మండలం, కొత్తగూడెం శివారులో ఓ కారు అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది. గురువారం ఉదయం జరిగిన ఈ ఘటనలో కారు లోని ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఓ వైపు వర్షం, మరోవైపు మితిమీరిన వేగంతోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది.

## రైతులను ఆదుకోండి మహాప్రభో

తాడేపల్లి

తీవ్ర నష్టాల లో మునిగి పోయాం మమ్మల్ని ఆదుకోండి అంటూ ఉండవల్లి రైతులు వేడుకుంటున్నారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఉండవల్లిలో 70 ఎకరాల్లోని వరిపంట నీట మునిగింది. నీట మునిగిన పంట పొలాలనుచూస్తూ రైతులు కంట కన్నీరు పెట్టుకుంటున్నారు. ఎకరా పొలంలో పంటవేయడానికి 25 వేల రుపాయలు ఖర్చుచేశామని ఇప్పుడదంతా నీటిపాలయ్యిందంటూ బోరుమంటున్నారు. ఈ సీజన్ లోనేమూడుదఫాలుగా పంటవేశామని మూడుసార్లు ఫంట మునిగి నష్ఠ పోయామంటూ వాపోతున్నారు. ఎరువులు, పురుగుల మందుల ధరలు పెరిగాయని, యూరియా బ్లాక్ మార్కెట్ లో తెచ్చుకోవాల్సివస్తుందని ఆందోళన వ్యక్తంచేసారు. ఉండవల్లి నీట మునిగిన పొలాల్లో నుంచి వరద నీరు వెళ్లే కాలువలు, చెరువుల ను పూడ్చి అక్రమనివాసాలు కట్టడం వల్ల వరదనీరు పోయే మార్గంలేక పంటపొలాలలోనే నీరు నిలిచిపోతుంది అంటున్నారు.

# 5 రోజుల్లోనే రూ.140 కోట్ల ఆదాయం

హైదరాబాద్, ఆగస్టు 14

తెలంగాణ ఆర్టీసీ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే సుమారు రూ.140 కోట్ల ఆదాయం ఆర్జించింది. రాఖీ పండుగ, వరుసగా 3 రోజులు సెలవులు రావడం ఆర్టీసీకి కలిసి వచ్చింది. మహిళలకు ఉచిత ప్రయాణం ఉండటం వల్ల బస్సుల్లో రద్దీ పెరిగింది. అందుకు తగ్గట్టుగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు వేసింది. సిబ్బందికి సెలవులు రద్దు చేసింది. అలానే ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం పెంచింది. అందుకే ఆర్టీసీకి ఇంత భారీగా ఆదాయం వచ్చింది.టీఎస్ఆర్టీసీ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 5 రోజుల వ్యవధిలోనే 140 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించింది. మరి ఆర్టీసీ ఇంత భారీ ఆదాయం పొందడానికి కారణం ఎంటంటే రాఖీ పౌర్ణమి. అవును రాఖీ పండుగతో పాటుగా గత వారం వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో.. చాలా మంది సొంతూళ్లకు పయనం అయ్యారు. పండగ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కూడా నడిపింది. దీంతో పాటుగా ఈ ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం పెంచింది. దీంతో 5 రోజుల వ్యవధిలోనే ఆర్టీసీ.. రూ.140 కోట్ల ఆదాయం పొందింది.రాఖీ పౌర్ణమి, అలానే వరుస సెలవులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులు నడపింది. దీని వల్ల భారీ ఆదాయం సాధ్యమైంది. ప్రస్తుతం తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉండటంతో బస్సుల్లో రద్దీ పెరిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పండుగల వేళ ఆర్టీసీ అదనపు బస్సులు వేసింది. సిబ్బంది సెలవులు రద్దు చేసి అందరూ పనిచేసేలా చూసింది. దీంతో భారీ ఆదాయం ఆర్జించింది. వాస్తవానికి ఆర్టీసీ ఒక్క రోజు ఆదాయం 9-11 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. పండుగల వేళ 15 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. కానీ ఈసారి రాఖీ సందర్భంగా ఇది రోజుకు 27 కోట్ల రూపాయలకు పైగా ఆర్జించింది.రాఖీ పౌర్ణమి సందర్భంగా టీఎస్ఆర్టీసీ గురువారం నుండి సోమవారం వరకు ఐదు రోజుల్లోనే రూ.140 కోట్లు ఆర్జించింది. ఈ ఐదు రోజుల్లో ఆర్టీసీ సిబ్బంది సెలవులు కూడా తీసుకోకుండా అవిశ్రాంతంగా పనిచేసి 3.07 కోట్ల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చారు. అన్ని బస్సులు కలిపి ఏకంగా 2.10 కోట్ల కిలోమీటర్లు తిరిగాయి. ఒక్కో బస్సులో యావరేజ్‌గా 110 శాతం ఆక్యుపెన్సీ రేషియో నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇక గత సంవత్సరం రాఖీ పౌర్ణమితో పోలిస్తే ఈ ఏడాది రాఖీకి దాదాపు రూ.40 కోట్లు ఎక్కువ ఆదాయం వచ్చిందని ఆర్టీసీ తెలిపింది.రాఖీ సందర్భంగా ఈ 5 రోజుల్లో కండక్టర్లు జారీ చేసిన 3.07 కోట్ల టికెట్లలో.. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే జీరో టికెట్లే 2.09 కోట్లు ఉన్నాయి. వీటి విలువ రూ.76 కోట్లు. ఈ డబ్బును ప్రభుత్వం ఆర్టీసీకి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. రాఖీ పౌర్ణమి నాడు అనగా శనివారం నాడు ఆర్టీసీ బస్సుల్లో సుమారు 66.40 లక్షల మంది ప్రయాణించారు. దీని వల్ల సంస్థకు రూ.33.40 కోట్ల ఆదాయం వచ్చింది.సోమవారం నాడు చాలా మంది ఊర్ల నుంచి తిరిగు పయనం అయ్యారు. దీంతో ఆ ఒక్క రోజే 68.45 లక్షల మంది ప్రయాణించగా రూ.32.61 కోట్ల ఆదాయం వచ్చింది. అదే గత ఏడాది చూసుకుంటే రాఖీ పౌర్ణమి రోజున 62.86 లక్షల మంది ప్రయాణించగా.. ఆర్టీసీకి టికెట్ల మీద రూ.31.86 కోట్ల ఆదాయం వచ్చింది

# ఇక శ్రీశైలానికి తగ్గనున్న దూరం

మహబూబ్ నగర్, ఆగస్టు 14

హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో నాలుగు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. దాదాపు రూ. 7,668 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. నల్లమల అటవీ ప్రాంతం, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఏరియా మీదుగా ఈ కారిడార్ నిర్మించనుండటం వల్ల పర్యావరణపరంగా కొన్ని సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే, అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని స్వల్ప మార్పులతో ఈ ప్రాజెక్టుకు త్వరలోనే కేంద్రం తుది ఆమోదం తెలిపే అవకాశముంది.ప్రతిపాదిత రహదారి పొడవు 54.915 కిలోమీటర్లు. ఇందులో ఎలివేటెడ్ రహదారి పొడవు 45.19 కిలోమీటర్లు కాగా, మిగిలిన 9.725 కిలోమీటర్ల మేర సాధారణ రోడ్డు ఉంటుంది. ఈ రహదారిని దాదాపు 30 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. వన్యప్రాణులు సంచరించే ప్రాంతాల్లో 300 మీటర్ల మేర వయాడక్ట్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం 45 నిమిషాల వరకు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట మండలం బ్రాహ్మణపల్లి నుంచి ప్రారంభమై అమ్రాబాద్ మండలం మన్ననూరు, కుంచోనిమూల, దోమలపెంట గ్రామాల మీదుగా శ్రీశైలం పాతాళగంగ వరకు ఈ రహదారి విస్తరిస్తుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా దోమలపెంట-శ్రీశైలం మధ్య కృష్ణా నదిపై ఒక ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జిని కూడా నిర్మించనున్నారు. ప్రస్తుతం ఇరుకైన, ప్రమాదకరమైన ఘాట్ రోడ్లు, మలుపుల వల్ల వాహనాలకు



ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఈ కొత్త కారిడార్ వల్ల ప్రయాణం సురక్షితంగా, వేగంగా ఉంటుంది. అంతేకాకుండా, నల్లమల అడవిలో వన్యప్రాణులు రహదారి ప్రమాదాల బారిన పడకుండా ఇది సహాయపడుతుంది. హైదరాబాద్-శ్రీశైలం మార్గం పర్యాటకానికి ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. ఈ మార్గంలో శ్రీశైలం డ్యామ్, పుణ్యక్షేత్రంతో పాటు ఫర్హాబాద్ వ్యూ పాయింట్, టైగర్ సఫారీ వంటి పలు పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. కొత్తగా నిర్మించనున్న ఐకానిక్ వంతెన పర్యాటకులకు అదనపు ఆకర్షణగా నిలవనుంది. తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ తర్వాత అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఇది ఒకటి. పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ విస్తరణను చేపట్టారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంతంరవాణా, పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని అధికారులు భావిస్తున్నారు.

# మారనున్న 9 దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

ఖమ్మం, ఆగస్టు 14,

తెలంగాణ దేవాదాయ శాఖ ఆలయాల అభివృద్ధికి.. భక్తుల సౌకర్యార్థం మెరుగైన వసతులకు ప్రణాళికలు రచించింది. ఈ నేపథ్యంలో.. తొమ్మిది ముఖ్య క్షేత్రాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి.. రూ. 779.74 కోట్ల నిధులు కేటాయించింది. మంత్రి కొండా సురేఖ ఈ పథకాలను ప్రకటించారు. ఆలయాల అభివృద్ధికి నిధులివ్వడమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్ మొదలుపెట్టారు. ఈ సంస్కరణలు దేవస్థానాల పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని తొమ్మిది ప్రముఖ దేవాలయాల కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది..అఉఈ, ఇతర నిధుల నుంచి మొత్తం రూ. 779.74 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు కేటాయించనున్నారు. ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు.. మ తెలంగాణలో చిన్న చిన్న ఆలయాలకు రూ.502 కోట్లను సీజీఎఫ్ నిధుల కింద కేటాయించనున్నారు.ఈ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన తొమ్మిది ముఖ్య దేవాలయాలు ఇలా ఉన్నాయి. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం,భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం,

కొడంగల్ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానం, ఆలంపూర్లోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం,కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, చెర్వుగట్టు పార్వతిజడల రామలింగేశ్వరస్వామి ఆలయం.ఈ దేవాలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే వేములవాడకు రూ. 111.25 కోట్లు, బాసరకు రూ. 50 కోట్లు, భద్రాచలానికి రూ. 34 కోట్లు, కొడంగల్‌కు రూ. 30 కోట్లు వంటి నిధులు కేటాయించారు. ఇది ఆలయాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే కాకుండా, పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుంది.దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సారించడంతో పాటు, దేవాదాయ భూముల పరిరక్షణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. హైదరాబాద్‌లోని బొగ్గులకుంట ఎండోమెంట్ ఆఫీసులో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేఖ, కడ్తాల్ గ్రామంలో ఎండోమెంట్ ల్యాండ్స్ డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ ప్రక్రియను ఏడాదిలోగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.ఈ చర్యల ద్వారా దేవాదాయ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే.. దేవాదాయ శాఖలో ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయడానికి ఈ-ఆఫీసు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ నూతన విధానం వల్ల పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు పారదర్శకంగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సంస్కరణలు దేవాదాయ శాఖలో మరింత జవాబుదారీతనాన్ని, సమర్థతను పెంచే అవకాశాలు ఉన్నాయి.

## భద్రాద్రికి ఐఎస్ఓ గుర్తింపు

ఖమ్మం, ఆగస్టు 14, భద్రాచలం భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం దక్షిణాది అయోధ్యగా ప్రసిద్ధి గాంచింది. ప్రతి ఏటా ఇక్కడ శ్రీరామనవమి వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ప్రభుత్వం తరఫున భద్రాద్రి రామయ్యకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. నిత్యం వందలాది మంది భక్తులు రాములవారి దర్శనానికి తరలి వస్తారు. ఇదిలా ఉండగా తాజాగా భద్రాద్రి ఆలయం అరుదైన ఘనత సాధించింది. దక్షిణాది అయోధ్యగా వాసికెక్కిన భద్రాద్రి ఆలయానికి ఐఎస్ఓ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ స్టాండర్డైజేషన్) గుర్తింపు లభించింది. ఆ వివరాలు..భద్రాచలంలో కొలువైన శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం మరో అరుదైన ఘనత సాధించింది. భద్రాద్రి ఆలయానికి ఐఎస్‌వో గుర్తింపు లభించడం విశేషం. దీనికి సంబంధించి ఐఎస్‌వో 9001:2015, 22000:2018 సర్టిఫికెట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. దేవస్థానం ఈవో ఎల్ రమాదేవికి మంగళవారం అందజేశారు. హైదరాబాద్‌లో ఆమెకి ఈ సర్టిఫికెట్లు అందజేశారు మంత్రి కొండా సురేఖ. ఈ రెండు ఐఎస్ఓ సర్టిఫికెట్లు.. ఆహార భద్రత, ప్రసాదాల తయారీ, నిర్వాహణ స్థాయిల్లో మెరుగైన ప్రమాణాలు పాటించినందుకు గాను అందించినట్లు తెలిపారు.సర్టిఫికెట్ల జారీకి సంబంధించి గత నెల అనగా జులై 29న ఐఎస్‌వో బృందం భద్రాద్రి ఆలయాన్ని సందర్శించి గుడిలోని పలు విభాగాలను పరిశీలించింది. భద్రాద్రి ఆలయానికి ఐఎస్‌వో గుర్తింపు లభించడంతో దేవస్థానం అధికారులు, వైదిక పరిపాలన సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి ఆలయానికి ఇప్పటికే ఎఫ్ఎస్ఎస్ఎఐ గుర్తింపు కూడా లభించింది. ఇదే కాక కొన్ని రోజుల క్రితమే భద్రాద్రి ఆలయంలోని స్వామి వారి చిత్రాలకు సంబంధించి కాపీరైట్ హక్కులను సాధించిన సంగతి తెలిసిందే.

## ఉభయ గోదావరి. ఏలూరు జిల్లాలో భారీ వర్షసూచన

తాడేపల్లి

పశ్చిమమధ్య, వాయువ్య బంగాళాఖాతంలో అదే ప్రాంతంలో అల్పపీడనం కేంద్రీకృతమైయింది. ఇది రాబోయే 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం వుంది. దీని ప్రభావంతో ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. కోనసీమ, కాకినాడ, , అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు వుంటాయి. విజయనగరం, పార్వతీపురంమన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. కృష్ణానది వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో,ఔట్ ఫ్లో 5,20,531 క్యూసెక్కులు. కృష్ణానది పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు.

## నీట మునిగిన కంచికచర్ల బస్టాండ్

నందిగామ:

కంచికచర్ల పట్టణంలో ఉన్న (ఏపీఎస్ఆర్టీసీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ బస్టాండ్ నీట మునిగింది. భారీ వర్షాల కారణంగా బస్టాండ్ భారీగా నీరు చేరి బస్సుల రాకపోకలు బంద్ అయ్యాయి. బస్టాండ్ బయట నుంచి బస్సులు తిరిగి వెళ్తున్నాయి. వర్ష కాలం వచ్చింది అంటే కొన్ని రోజులు బస్టాండ్ లోపలికి వెళ్ళే పరిస్థితులు కనిపించదు.. కంచికచర్ల బస్టాండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ కు భారీగా ఆదాయం వస్తున్నా, బస్టాండ్ మరమ్మతులు చేసే ఆలోచనలు ఆర్టీసీ అధికారులు చేయటం లేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు.

## బుడమేరు ప్రాంతాలను పరిశీలించిన ఎంపి చిన్ని

విజయవాడ

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో బుడమేరు వాగు ప్రవహిస్తున్న ప్రాంతాలను ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమా స్వయంగా పరిశీలించారు. ప్రజలకి బుడమేరు వాగు నుండి ఎటువంటి ప్రమాదం లేకుండా అధికారులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల వద్దకు వెళ్లిన వారు భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో పర్యటించిన కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఉదయం విజయవాడ నగర పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సత్యనారాయణపురం, ఎర్రకట్ట, ముత్యాలంపాడు తదితర ప్రాంతాలను సందర్శించారు. స్థానికంగా కురిసిన వర్షపు నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించి యుద్ధప్రాతిపదికన నీరు ఎక్కడా నిలవకుండా చేసేందుకు నగరపాలక సంస్థ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. వివిధ చోట్ల ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు, వాటిలో సౌకర్యాలను పరిశీలించారు. ముందు జాగ్రత్తగా పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసుకోవాలని ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. విజయవాడ అర్బన్ పరిధిలో ప్రతి వార్డుకు నియమించిన ప్రత్యేక బృందాలు ఎప్పటికప్పుడు వార్డులో పరిస్థితిని వివరిస్తూ నివేదికలు పంపాలని ఆదేశించారు.

నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు.

నదికి వెళ్లే మార్గాలు.. వాగులు, వంకల వద్ద వరద హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వాటిని ఎవరూ తొలగించకుండా చూడాలని ఆదేశించారు. వదంతులు వ్యాప్తి చేసే వారిపై గట్టి నిఘా పెట్టాలని సూచించారు. ఎలాంటి సమస్య ఉన్నా 91549 70454 కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ కు కాల్ చేసి చెప్పేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వెలగలేరు, ఇబ్రహీంపట్నం ఫెర్రీ పాయింట్, పవిత్ర సంగమం తదితర ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించి పరిస్థితిని అధికారులతో సమీక్షించారు. ఆయా ప్రాంతాల నుంచే అధికారులకు ఆదేశాలిచ్చారు.

## పులివెందులలో టీడీపీ విజయం

కడప

పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ విజయం సాధించింది. టీడీపీ అభ్యర్థికి లతారెడ్డికి 6,735 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి హేమంత్రెడ్డికి 683 ఓట్లు వచ్చాయి. 6,052 ఓట్ల మెజార్టీతో లతారెడ్డి (టీడీపీ) గెలిచారు.

## విజయవాడ వరద ప్రాంతాలను పరిశీలించిన ఎంపి, ఎమ్మెల్యే

విజయవాడ

సెంట్రల్ నియోజకవర్గం, అజిత్ సింగ్ నగర్ లో బుడమేరు వంతెనను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పరిశీలించారు. 58వ డివిజన్ ఇందిరా నాయక్ నగర్ భరతమాత గుడి రోడ్డు నందు బుడమేరు కాలువను పరిశీలించి ప్రజలకు ధైర్యం చెప్పారు.

కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా గతేడాది వచ్చిన వర్షాలకు బుడమేరు వాగు పొంగి విజయవాడకి వరద ముంచెత్తింది. బుడమేరు వాగుకి ఎక్కడైతే గండ్లు పడుతున్నాయో అక్కడ రిటైనింగ్ వాల్ కట్టడం జరిగిందని అన్నారు. కృష్ణా నది నుంచి 3,80,000 క్యూసెక్కుల నీటిని వదులుతున్నా బుడమేరు వాగు నియంత్రణలోనే వుంది...ప్రస్తుతం బుడమేరు నుండి ఎటువంటి ఇబ్బంది లేదు. వచ్చే వర్షం కాలం నాటికి బుడమేరు వాగు సమస్యకి శాశ్వత పరిష్కారం కల్పించే విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. విజయవాడ నగర ప్రజలు ఎవరు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకి రావద్దని ఎంపీ కేశినేని శివనాథ్ సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ , మంత్రి నారాయణ వరద పరిస్థితి పై గంట గంటకి మానిటరింగ్ చేస్తున్నారు.వదంతులను నమ్మొద్దన్న ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బుడమేరు కాలువ ఆధునీకరణ పనులు సరైన సమయంలో జరగక వరద ముంచెత్తింది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చేటువంటి వరద విజయవాడని ముంచేస్తుంది.గత ప్రభుత్వం చేసిన పొరపాటు వల్ల ఇప్పుడు ఇబ్బందులు పడవలసి వస్తుంది.3000 కోట్ల రూపాయలు పెట్టి రిటైనింగ్ వాల్స్ ని కట్టించాం.విజయవాడకు భవిష్యత్తులో బుడమేరు వాగు ముప్పు వుండదని అన్నారు. వర్షపు నీరు తప్ప బుడమేరు వాగు నీరు విజయవాడకి వచ్చే అవకాశం లేదు. దానికి తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## భద్రాచలం జలమయం

భద్రాచలం

భద్రాచలంలో ఎడతెరిపి లేకుండా కుసర్తున్న వర్షానికి పట్టణంలోని వర్షపు నీరంతా రామాలయం అధికారులు నిర్వహిస్తున్న అన్నదాన సత్రంలోకి చేరాయి. మిథిలా స్టేడియం వెనుక భాగంలో రెండు అడుగుల నీరు చేరడంతో వాహన రాకపోకలు జరగకుండా బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు అధికారులు. పట్టణంలో పడ్డ వర్షపు నీరు డ్రైనిజీల ద్వారా అన్నదాన సత్రం, క్యూ లైన్లలోకి 3 అడుగుల మేర చేరింది. అన్నదాన సత్రం ప్రాంతం డౌన్ లో ఉండడం వల్ల కొద్ది పాటి వర్షాలకు కూడా ఈ సమస్య తలెత్తుతుంది.

## ఏడుపాయల ఆలయం మూసివేత

సంగారెడ్డి

గురువారం నాడు సింగూర్ డ్యాం గేట్ నుండి దిగువకు నీళ్లు విడిచినందున వరద నీటి ప్రభావం ఎక్కువ ఉన్నందున శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి దేవస్థానం తాత్కాలికంగా మూసివేయం జరుగుతుంది వరద నీరు తగ్గిన అనంతరం తిరిగి ఆలయం సంప్రోక్షం అమ్మవారి అభిషేకం అనంతరం భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుంది

## భారీ వర్షాలు, సహాయ చర్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్

వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు తో కలసి రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు సచివాలయం నుచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మంత్రి మాట్లాడుతూ సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టా లి. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలి. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం ఇచ్చారు. వచ్చే మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఇబ్బంది ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రిగారు కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.లలోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

# కనిపించకుండా దోచేస్తున్న ఆర్టీసీ

నల్గోండ, ఆగస్టు 14, (

పండుగొస్తే ప్రయాణికులకు అవస్థలు కల్పించడం.. స్పెషల్ బస్సుల పేరిట భారీగా క్యాష్ చేసుకోవడం టీజీఎస్ఆర్టీసీకి పరిపాటిగా మారింది. మహాలక్ష్మి పథకం తెచ్చినప్పటి నుంచి ప్రయాణికులపై భారీగా భారం మోపుతున్నదిరాఖీ పర్వదినాన ఆడబిడ్డలకు సరిపోను ఉచిత బస్సు సర్వీసులను కల్పించని అదే ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో వెళ్లేలా పాచిక పన్నింది. ఆ ప్రత్యేక బస్సుల్లో ఉన్న చార్జీల కంటే సుమారు 30 శాతం వరకు అదనపు భారం మోపింది. దీంతో రాఖీ పండగకని ఇంటికి వెళ్లాలనుకుంటే అదును చూసి ఆర్టీసీ సంస్థ నిలువుదోపిడీ చేస్తున్నదని లక్షలాది మంది ఆడబిడ్డలు ఆవేదన వ్యక్తంచేశారు. బస్టాండ్లలో ఉన్న రద్దీకి భయపడి పిల్లా పాపలతో వెళ్లిన ఎందరో ఆడబిడ్డలు ఖ్చనా కూడా ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు. బస్సెక్కాక అదనపు చార్జీలతో కండక్టర్లు కొట్టే టిక్కెట్లు చూసి అవాక్కవడం వారి వంతయింది. సాధారణ రోజుల్లో టికెట్ రూ.100 ఉంటే.. స్పెషల్ బస్సుల పేరుతో రూ.150 వరకు వసూలు చేశారు. రూ.200 టికెట్ ధర ఉంటే రూ.300 తీసుకున్నారు. నల్లగొండ నుంచి మిర్యాలగూడకు సాధారణ చార్జ్ రూ.60 ఉండగా రాఖీ పండుగ సందర్భంగా రూ.120కి పెంచారు.డీలక్స్ లో రూ. 100 ఉన్న చార్జీని రూ. 240 స్పెషల్ పేరుతో వసూలు చేశారు. ఎల్బీ నగర్ నుంచి సూర్యాపేటకు రూ.200 ఉన్న చార్జీ రూ.310కి పెంచారు.కొన్నిచోట్ల రెట్టింపు టికెట్లతో క్యాష్ చేసుకున్నారు. పెరిగిన ధరలను చూపుతూ ప్రయాణికులను ఆర్టీసీ నిలువుదోపిడీ చేస్తున్నదని సోషల్ మీడియా వేదికగా వందలాది ఈ రాఖీకి ఆర్టీసీ కోట్లల్లోనే ఆర్జిస్తుందని, మహాలక్ష్మి ఉచిత ప్రయాణం పథకం నష్టాలను పూడ్చుకునేందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నదని విశ్లేషకులు విమర్శిస్తున్నారు.రాఖీ పండుగ సందర్భంగా నల్లగొండ రీజియన్లలోని 7 బస్ డిపోలు మహిళా ప్రయాణికులతో కిటకిటలాడాయి. శుక్రవారం నుండి సోమవారం వరకు అన్ని బస్టాండ్లలో విపరీతమైన రద్దీ కనిపించింది. డిపోలకు ఏ బస్సు వచ్చినా చార్జీలతో సంబంధం లేకుండా సీట్ల కోసం ప్రయాణికులు ఎగబడ్డారు.గంటల తరబడి బస్సుల కోసం వేచిచూసిన వారు.. వచ్చిన ఒక్క బస్సును అందుకోవాలని పిల్లలను వెంటేసుకొని సీట్ల కోసం పరుగెత్తారు. ఇక ఉచిత బస్సులు కంటికి కనిపించడకపోవడంతో స్పెషల్ బస్సుల్లోనే ప్రయాణాలు సాగించారు. ఆయా డిపోల నుంచి రెగ్యులర్గా తిరిగే బస్సులను ఆపి.. వాటిల్లో కొన్నింటికి స్పెషల్ బోర్డులు తగిలించి తిప్పారని ప్రయాణికులు మండిపడ్డారు.నలగొండ ఆర్టిసి రీజియన్ పరిధిలోని ఏడు బస్సు డిపోల రాఖీ పండగ సందర్భంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా 150 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశాం. ఇందులో భాగంగా 8,9,10,11 తేదీల్లో స్పెషల్ బస్సుల్లో ప్రస్తుతం ఉన్న టికెట్ పై అదనంగా30 శాతం వసూలు చేశాం. స్పెషల్ బస్సుల్లో 4 రోజుల్లో 14 లక్షల మంది ప్రయాణికులు సద్వినియోగం చేసుకున్నారు. ఇందులో తొమ్మిది లక్షల మంది మహిళలు, 5 లక్షల మంది పురుషులు ఉన్నారు. ఈ స్పెషల్ బస్సుల ద్వారా రూ.9 కోట్ల ఆదాయం వచ్చింది.

# కుంగుతున్న రోడ్లు... కూలుతున్న డ్రైన్లు

హైదరాబాద్, ఆగస్టు 14,

గత వారం రోజులుగా నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వ ర్షాలకు ప్రజలు అల్లాడుతున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఏ డివిజన్ చూసిన అడుగడుగునా ప్రమాదం పొంచి ఉంది..... అసంపూర్తిగా మిగిలిన ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్ నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో ముంపు సమస్య తీరకపోగా... మరింత ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాల వరద నీరు పారుతుండడంతో ఎక్కడ మ్యా న్ హోల్స్ తెరిచి ఉన్నా యో?...ఎక్కడ డ్రైనే జీ పొంగిందో? ఎక్కడ రోడ్డు కుంగుతుందో? తెలియని అయోమయం, ఆ భద్రత పరిస్థితి. ఎక్కడ కరెంట్ తీగలు తెగిపడుతాయో... ఎక్క డ కరెంట్ స్తంభాలు కూలి పడుతాయో అని ప్రజలు బిక్కుబిక్కున గడుపుతున్నారు. వాన వస్తే తమ ఇంటి నుంచి ఆచితూచి అడుగు లు వేస్తున్నారు. నియోజకవర్గంలో గత వా రం రోజులుగా ఇదే సమస్య వెంటాడుతుంది. సమస్యలను చక్కదిల్లాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు ఉత్సవ విగ్రహాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు అంటూ ప్రజల నుంచి పలు విమర్శలు వస్తున్నాయి.ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఆయా డివిజన్లలో వరద ముంపు పనులు, డ్రైనేజీ పనులు పూర్తి కాలేదు. కొన్ని కాలనీల్లో ప్రారంభించి, మధ్యలో వదిలేయగా... కొన్నిచోట్ల చిన్నచిన్న పనులు పూర్తికాలేదు. భారీ వర్షాలు కురుస్తుండడంతో చాలా ప్రాంతా లు చెరువులను తలపిస్తున్నాయి. నీటిని తొలగించేందుకు చాలాచోట్ల మ్యాన్ హోల్స్ తెరిచి ఉన్నాయి.ఇటీవల టీకేఆర్ కమాన్ రో డ్డు పరిధిలో ఓ ఫుడ్ డెలివరీ బాయ్ నాలా లో పడి అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. వరదలో రోడ్డు కనిపించకపో వడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. హయత్ నగర్ జాతీయ రహదారి పై సర్వీస్ రోడ్డు పూర్తిగా కుంగిపోయింది. శివారు ప్రాంతాలు, లోతట్టు కాలనీల్లో ముంపు నివారణకు ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నారు. అయితే, పనులన్నీ వానాకాలం రాక ముందే పూర్తి చేయాలి, కానీ అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వివిధ కాలనీల్లో పనులన్నీ అసంపూర్తిగా మిగిలిన ఉంటున్నాయి. ముంపు నివారణ పనులకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తున్నా...అధికారుల అలసత్వంతో సకా లంలో పనులు పూర్తి కావడం లేదు. వేసవికాలంలోనే డ్రైనేజీ పైప్ లైన్లు, నాలాల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలి. డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మతులు, ఓపెన్ నాలాల్లో పూడికతీత, కొత్తగా నాలాల నిర్మాణం చేపట్టి ముంపు సమస్యలను పరిష్కరించాలి. కానీ, జీహెచ్ఎంసీ అధికారులు కార్యాలయాల్లో కూర్చుని ఉంటే పనులు ఎలా పూర్తవుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అజమాయిషీ లేకపోవడం... నిధులు సరిపోవడం లేదని... బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు చేపట్టిన పనులను పూర్తి చేయడం లేదు. బీఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం వనస్థలిపురం, మన్సూరాబా ద్, హయత్ నగర్, నాగోల్ డివిజన్లలో అనే క కాలనీల్లో చేపట్టిన డ్రైనేజీ, ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్ నాలాల నిర్మాణాలు సగంలో నిలిచాయి.ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో నాణ్యతా ప్రమాణాల లోపంతో నిర్మించిన డ్రైనేజీలు, రోడ్లు భారీ వర్షాలకు కుంగి, కూలిపోతున్నాయి. కోట్లాది రూపాయలతో చేపట్టిన పనులు నాణ్యత లేకపోవడంతో స్వల్పకాలంలోనే కూలిపోతున్నాయి. చైతన్యపురి, కొత్తపేట, గడ్డి అన్నారం, లింగోజిగూడ డివిజన్లలోని అనేక కాలనీల్లో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పూర్తిగా ధ్వంసమయ్యాయి.మరమ్మతులు లేకపోవడంతో ప్రమాదకరం గా మారుతున్నాయి. వానాకాలంలో వాహనదారులు, ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఆయా డివిజన్లలో చేపట్టిన బీటీ రోడ్లు కుంగిపోతున్నాయి. దీంతో అధికారులు, కాంట్రాక్టర్లు పనితీరుకు నిదర్శనం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పోడు రైతుల అరెస్ట్ పిరికిపంద చర్య

## వరంగల్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ రైతులను ముంచింది

## కేసిఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం



,ఆసిఫాబాద్.

తమ పోడు భూములకు పట్టాలిచ్చి,అటవీ అధికారుల దౌర్జన్యాల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి దిందా గ్రామం నుండి హైదరాబాద్ కు 400 కిలోమీటర్ల పాదయాత్రగా వెళ్తున్న పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం పిరికిచర్య అని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖండించారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్ కు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు.రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటన్నారు. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా పోలీసులచే అరెస్టు చేయడం దారుణమన్నారు. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. లగచర్లలో,గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిందా రైతులను అరెస్ట్ చేసిందన్నారు. గతంలో కేసిఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని,రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు. నిజంగా రేవంత్ రెడ్డి మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి అయితే రైతులను కలిసి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారన్నారు.రేవంత్ రెడ్డికి మానవత్వం లేదన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ,రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు.

## ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి: ఆర్జీ-3 జి.యం.

కమాన్ పూర్

ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి-1 ఉపరితలగని సైట్ ఆఫీస్ నందు గురువారం నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.తిరుపతి రావు, గడ్డం తిరుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ పాపయ్య , సంక్షేమ అధికారి సాయి స్వరూప్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీధర్ బాబు కి అరుదైన గౌరవం దక్కడం సంతోషకరం.

### ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

కమాన్ పూర్ తెలంగాణ రోల్ మాడల్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అహర్నిశలు నిద్రాహారాలు మాని రాష్ట్ర అభివృద్ధికి ఎంతో విచ్చేస్తున్న మన ఐటి శాఖ మత్యులు శ్రీధర్ బాబుకి ఇండియా 100 మోస్ట్ ఇన్ ఫూ యూనియల్ పీపుల్ ఏఐ జాబితాలో చోటు ఎక్కడ ఎంతో గర్వకారణం అని ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరియు మంథని నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నాము కేవలం రెండు సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ తరఫున తెలియజేస్తూ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు చేస్తారని ఆశిస్తూ. మా మా నాయకు న్నీ అభివృద్ధి విషయంలో విమర్శిస్తున్న గులాబీ నాయకులకు చెంపపెట్టు అని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ వివరించారు.

## మాదక ద్రవ్య నిర్మూలన పై అవగాహనా కార్యక్రమం

కమాన్ పూర్ మాదక ద్రవ్యాల వినియోగం సామాజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తుందని మత్తుపదార్థాలు సమాజంలో వినాశకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కౌన్సిలర్ సతీష్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలం లో గల జిల్లా పరిషత్ పాఠశాలలో లో మాదకద్రవ్య రహిత సమాజం కోసం నశాముక్త్ భారత్ చేపడుతున్న కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ యువత జీవితాన్ని నాశనం చేస్తాయని మత్తుకు బానిసలైతే నేరాలు, ఆకృత్యాలకు దారి తీస్తాయని అన్నారు. బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్తురహిత సమాజం కోసం పాటుపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్స్, గసిగంటి రమేష్ పడాల సతీష్ టి శంకర్ నంబయ్య రజిత కుమారి రజిని వందన భరోసా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అశ్రీత అస్మా, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఏసీపీ, వన్ టౌన్ సీఐలకు టీఎన్జీవోల శుభాకాంక్షలు



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 14(భారత శక్తి):టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, వన్‌టౌన్ సీఐ ఎల్. రామచంద్రరావులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, నాగుల నరసింహస్వామి, సర్దార్ హర్మేందర్ సింగ్, సందీప్ రావు, కిరణ్ కుమార్ రెడ్డి, రమేష్ గౌడ్, మారుపాక రాజేష్ భరద్వాజ్, కోట రామస్వామి శంకర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థ రహిత సమాజమే మనందరి లక్ష్యం.

### -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు14:మత్తు పదార్థ రహిత సమాజం కొసం అందరం సమిష్టిగా పనిచేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయము సమావేశ ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకై విద్యా సంస్థల పరిసరాలతో పాటు, నిర్మానుష్య ప్రదేశాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాల్సి వుంటుందని. ముఖ్యంగా పోలీస్ అధికారులు వారివారి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఈ.సిగిరెటు వినియోగంపై నిషేధం అమలులొ వున్నందును ఈ. సిగిరేట్ల వినియోగంపై పోలీసులు నిఘా పెట్టాలని, గంజాయి కేసుల్లోఅధికారులు ప్రధాన నిందితుల అరెస్టుకై ప్రత్యేక చోరవ చూపాల్సి వుంటుందని. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వాయ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, మద్యం దుకాణాల్లో తప్పని సరిగి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోనే విధంగా మద్యం దుకాణాల యజమానులను అదేశించాలని. చోరీ కేసులకు సంబంధించి ప్రస్తుతం పరారీలో వున్న నిందితులను పట్టుకొనేందుకుగాను సిసిఎస్ పోలీస్, స్థానిక పోలీసులు సంయుక్తంగా కల్సి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. పోలీస్ స్టేషన్ల పనీతీరుపై సిపి మాట్లాడుతూ ప్రతి స్టేషన్‌లోని మహిళా పోలీస్ అధికారులను పోలీస్ స్టేషన్ సంబంధించి అన్ని రకాల విధుల్లోను వారిని వినియోగించుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా సిబ్బంది యోగ క్షేమాల పట్ల అధికారులు దృష్టి సారించాలని. వారికి ఎద్కైన వ్యక్తిగత లేదా శాఖపరమైన సమస్య వుంటే సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులు కృషి చేయాలని సిపి సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, వరంగల్ , జనగాం ఏఎస్పీలు శుభం, చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి,ప్రభాకర్‌రావుతో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

## భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 14: జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయని ఈ వరదల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ జహీరాబాద్ నుండి బూచినెల్లి గ్రామం వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. నారింజ వాగు నుండి వచ్చే వరదను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు, నారింజవాగు పరివాహక ప్రాంతం వివరాలను తెలిపే మ్యాపు ద్వారా కలెక్టర్కు వరద ఉధృతిని వివరించారు. భారీ వర్షాల కారణంగా జహీరాబాద్ న్యాల్కల్ తదితర ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను కలెక్టర్ ఎస్పీలు సమీక్షించారు. భారీ వర్షాలు ఈదురుగాలును వరద ప్రవాహేల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.

ముఖ్యంగా నదులు ,వాగులు ,చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జల వద్దకు ప్రజలు వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప , ప్రయాణాలు చేయకూడదని సూచించారు . అన్ని శాఖల అధికారులు సిబ్బంది, తమ కార్యస్థానాలలో అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు , గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీలు న్యాల్కల్ మండలం నారింజ వాగుకు వర్షానికి వచ్చే వరదను కలెక్టర్ ఎస్పీలు పరిశీలించారు. నారింజ ప్రాజెక్టు నీటి సామర్థ్యం ఎంత ఉంది అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు వాగు దగ్గరికి ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని నేటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. వాగుకు వరద ఏ ప్రాంతాల నుండి వస్తుంది వరద ఉధృతి ఎంత ఉండొచ్చు అనే విషయాలను నీటిపారుదల శాఖ అధికారులు నరింజ వాగు ప్రవహించే ఏరియా ను మ్యాపు ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని రాయిపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి బ్రిడ్జిలు జిల్లా కలెక్టర్ ఎస్పీలు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా అడ్డంకులు రహదారిలో దెబ్బతినే ప్రమాదం ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

భారీ వర్షాలు దృష్ట్యా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వర్షాల వల్ల ఇబ్బందులు కలిగిన వరద పరిస్థితిలో ఉంటే వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 - 276155 కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య , బూచి నెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలను గుర్తించి వర్షాల కారణంగా అనుకోని అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే వారిని సమీప ఆసుపత్రులకు తరలించాల్సిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భముగా జహీరాబాద్ ఆర్డీఓ రాం రెడ్డి , తహసీల్దార్ దశరథ్ ,నీటి పారుదల శాఖ అధికారులు ,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు వెంట ఉన్నారు.

## కేరళ మోడల్ పాఠశాలలో ఉత్సాహంగా కృష్ణాష్టమి వేడుకలు



వేములవాడ,ఆగస్టు 14 (భారత శక్తి ) : వేములవాడ పట్టణంలోని సాయి నగర్ ఉప్పుగడ్డ వీధిలోగల కేరళ మోడల్ స్కూల్ లో కృష్ణాష్టమి పురస్కరించుకొని గురువారం రోజున ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పలువురు విద్యార్థులు శ్రీకృష్ణ గోపిక వేషధారణలతో ఉట్టి కొడుతూ, పిల్లనగ్రోవి ఊదుతూ విద్యార్థులు సందడి చేశారు. తమ పిల్లలను వేషధారణలను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, భక్తి పాటలు, కృష్ణుడి జీవితాన్ని వర్ణించే నృత్య నాటకాలను ప్రదర్శించడం పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, కృష్ణుడి వెన్నెత్తినే సన్నివేశం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఏర్పాటు చేసిన దహి హుండి పుట్టి కొట్టేందుకు విద్యార్థులు పోటుపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మనోజ్ సతి మాట్లాడుతూ కృష్ణ జన్మాష్టమి వంటి పండుగలను జరుపుకోవడం వల్ల విద్యార్థులు భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం విలువలను అభినందించడానికి సహాయపడుతుందని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే పాఠశాల కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సతీ మనోజ్ కుమార్ తెలిపారు. అందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాయికల్ గ్రామ భద్రతకు కొత్త అడుగు, సీసీ కెమెరాల ఏర్పాటు.





షాద్నగర్, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 14:రాయికల్ గ్రామంలో ఇటీవల వరుసగా జరిగిన దొంగతనాల ఘటనలతో గ్రామ ప్రజల్లో భయాందోళన వాతావరణం నెలకొన్నది. ఈ పరిస్థితిని గమనించిన గ్రామానికి ఎల్లప్పుడూ అండగా నిలిచే గ్రామ నివాసి శ్రీ రాయికల్ శ్రీనివాస్ స్వయంగా రూ. 2,00,000/- వ్యయంతో గ్రామమంతా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ఏసీపీ శ్రీ లక్ష్మీనారాయణ, సీఐ శ్రీ విజయ్‌కుమార్ విచ్చేసి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ “హైవే పక్కన ఉన్న రాయికల్ గ్రామం ఎల్లప్పుడూ రద్దీగా ఉండడం వల్ల భద్రతా చర్యలు అత్యవసరం. సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడంలో, నేరస్థులను గుర్తించడంలో కీలకపాత్ర పోషిస్తాయి” అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల తరపున, గ్రామ భద్రత కోసం విశేషంగా సహకరించిన రాయికల్ శ్రీనివాస్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, మాజీ సర్పంచ్ దిద్దుల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పాండు నాయక్, మహిళా సంఘం నాయకురాలు యశోదమ్మ మరియు వాళ్ళ బృందం, ఎర్రోళ్ల యాదయ్య , మహమ్మద్ సమద్, వార్డు మెంబర్ మెకానిక్ శంకరయ్య, ఒళ్ళు శేఖర్ రెడ్డి, కుమ్మరి జంగయ్య, దారమోని వెంకటయ్య, నూకల రామచంద్రయ్య, పాండు గౌడ్, బాసుపల్లి యాదయ్య, బ్యాగరి యాదగిరి, బ్యాగరి చిన్నయ్య, మాసగళ్ల చెన్నయ్య, బంగ్లకాడి శ్రీనివాస్, గడ్డపు కృష్ణయ్య, డీజే వేణు, బాలు, ప్రశాంత్, సందీప్, అభి, కారోబర్ యాదయ్య, పాషా, బాసుపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో స్వాములకు అన్నదానం (బిక్ష) కార్యక్రమం.. ఘనంగా నిర్వహించిన దేశిని కోటి...

జమ్మికుంట,

గురువారం నాడు జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో దేశిని కోటి, ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం 15వ తారీకు రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు, జన్మదిన సందర్భంగా గురువారం రోజున అయ్యప్ప స్వాములకు బిక్ష పెట్టడం జరిగిందని. దేశిని కోటి, అన్నారు. వారు మాట్లాడుతూ వోడితల ప్రణవ్ బాబు, ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ నిరంతరం హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజా సమస్యలు పట్టించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నిరుపేద కుటుంబాలకు చేరేలా చేస్తూ నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నారని ఇంచార్జ్ మినిస్టర్ కోటాలో నిధులు కూడా తీసుకొచ్చి హుజరాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నారని రానున్న రోజులలో ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని, తనకు ఉన్నతమైన పదవులు రావాలని ఆ భగవంతుని అయ్యప్ప స్వామిని వేడుకున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోకన్వీనర్ దొంత రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న, పొన్నగంటి సారంగం, దేవస్థాన డైరెక్టర్ మర్రి రామిరెడ్డి, కుదాడి తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకుడు పర్లపెల్లి నాగరాజ్, పంజాల అజయ్, దేవునూరి వినయ్, ఆరెల్లి సంపత్, మైస మహేందర్, వినయ్, శివకృష్ణ, సునీల్, తదితరులు పాల్గొన్నారు...

## మోడల్ స్కూల్ పీఈటీల తొలగింపు

### ప్రిన్సిపాల్, పీజీటీలపై క్రమశిక్షణ చర్యలు

కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 14(భారత శక్తి):కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల మోడల్ స్కూల్ లో చదువుతున్న బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినందుకు మోడల్ స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న పీఈటీలు మోహన్, తిరుపతిలను ఉద్యోగం నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంట్రాక్ట్/ ఔట్సోర్సింగ్ నిబంధనల మేరకు వీరిని విధుల నుండి తొలగించారు. అలాగే మోడల్ స్కూల్ కు ప్రిన్సిపాల్ వి.సరిత, ఇంగ్లీష్ పి.జి.టి గా విధులు నిర్వహిస్తున్న పి.కనక లక్ష్మీలపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేసేందుకు శాఖ ఉన్నతాధికారులకు సిఫారసు చేశారు.

## రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



నిర్మల్ ఆగస్టు 14, (భారత శక్తి):ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి విధుల్లో హాజరుకావాలని సూచించారు. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జనజీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో వర్షాల ప్రభావం, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, వరద ముప్పు ఉన్న ప్రదేశాలపై కలెక్టర్ల నుండి సమాచారం సేకరించారు. అవసరమైన రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు వంటి అంశాలపై మంత్రి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం వల్ల ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కడెం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో స్థితిని ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, నీటి మట్టం పెరిగిన సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని చెప్పారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న గ్రామాల వారీగా తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందిని అప్రమత్తంగా ఉండమని ఆదేశించామని తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి, అవసరమైన చోట్ల వెంటనే మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, వర్షాల వల్ల ప్రభావితమైన ప్రజలకు తగిన వైద్య సేవలు అందించాల్సిందిగా ఆదేశించామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో రక్త సరఫరా కొరత తలెత్తకుండా జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 నుండి 21 వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, తక్షణ సహాయం కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్‌ను 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేశామని, ప్రజలు 9100577132 ద్వారా సమాచారాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. రహదారులు, వంతెనల వద్ద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరలో బీజేపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన తిరంగా ర్యాలీ

చొప్పదండి తిరంగయాత్ర కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో త్రివర్ణ పతాక వైభవాన్ని చాటడంలో బిజేపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. గంగాధర మండల బిజెపిశాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతి సమైక్యతకు ప్రతీకగా నిలిచే ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వంశీకృష్ణ, వైద రామానుజన్ జిల్లా కోశాధికారి,పెరక శ్రావణ్ కుమార్ అసెంబ్లీ కన్వీనర్,దూలం కళ్యాణ్ గౌడ్ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు, తుమ్ నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు,నదాల భాస్కర్ జిల్లా కౌన్సిల్ మెంబర్,మల్యాల వినయ్ సాగర్ జిల్లా ఎస్సీ మోక్ష అధికార ప్రతినిధి,శ్రీపతి రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్,గాలిపెల్లి శ్రీనివాస్,మోతేనరసింహారెడ్డి, వోడ్నాల రాజు,గంగాధర రవి, పార్టీ నాయకులు,తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందుతులకు ఐదేళ్లు జైలు




వేములవాడ, ఆగస్టు 14 భారత శక్తి) : హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందితులకు ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 500 రూపాయల జరిమానా విధిస్తూ అసిస్టెంట్ స్టేషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ యాదవ్ గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు.చంద్రగిరి గ్రామానికి చెందిన ముత్త ఎల్లయ్య అతనికి కొడుకు శరత్ 2020 సంవస్సరం 12వ నెల 20వ తేదీన తమ పోలము దున్నుతుండగా తన భూమి పక్కన గల అదే గ్రామానికి చెందిన దేశావేని లింగయ్య,దేశవేని కనకరాజు,దేశవేని శ్రీనివాస్, దేశవేని కనకవ్వ,దేశవేని సరోజన, చోక్కల్ల తిరుమల్లు భూమి విషయంలోని పాత గొడవలు మనసులో పెట్టుకుని దేశవేని లింగయ్య,కనకరాజు, శ్రీనివాన్, కనకవ్వ,సరోజన,తిరుమల్లు అనే వ్యక్తులు ఎల్లయ్య కొడుకు శరత్ పై దాడి చేయగా శరత్ తీవ్ర రక్త గాయం కాగా చికిత్స నిమిత్తం సిరిసిల్ల హాస్పిటల్ కి తరలించి, వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఎల్లయ్య పిర్యాదు చేయగా అప్పటి సీఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సిఎమ్ ఎస్. ఎస్.ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేశ్ లు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి వాధించగా కేసు పూర్వపాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ ఆరుగురు నిందుతులకు ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 500 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ టౌన్ సి.ఐ వీర ప్రసాద్ తెలిపారు. పైకేసులో నింధితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు సి.ఐవెంకటేష్,ప్రస్తుత సి.ఐ వీరప్రసాద్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి, సిఎమ్ఎస్. ఎస్.ఐ రవీంద్రనాయుడు, సిఎమ్ఎస్. కానిస్టేబుల్ మధుసుదన్,కోర్ట్ కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ప్రత్యేకంగా అభినందించారు.

# డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం: మున్సిపల్ కమిషనర్



షాద్నగర్, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 14:రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామ ప్రజలకు త్వరలో ఒక శుభవార్త అందనుందని, గ్రామ శివారులోని డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. గురువారం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పలువురు కాంగ్రెస్ నేతలు మున్సిపల్ కమిషనర్ సునీతతో కలిసి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే సంపూర్ణ సహకారంతో ఈ సమస్యను పరిష్కరించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ?ఈ డంపింగ్ యార్డ్ కారణంగా గ్రామంలో పర్యావరణ సమస్యలు, దుర్వాసన వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు చాలా కాలంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ముఖ్యంగా సమీపంలో ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో నివసించేవారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని, ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తో నాయకులు ఈ సమస్య పరిష్కారం కోసం అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్గదర్శనంలో త్వరలోనే డంపింగ్ యార్డ్‌ను తరలించి, సోలిపూర్ గ్రామ ప్రజలకు ఊరట కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై వారు ఆరా తీశారు. ఈ పరిశీలనలో సీనియర్ నాయకులు రఘు నాయక్, అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, సర్వర్ పాషా, గోపాల్ నాయక్, అనిల్, జంగారి రవి, ఇస్తాక్ తదితరులు పాల్గొన్నారు.? ఎమ్మెల్యే చొరవ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పులివెందుల విజయంపై స్పందించిన సీఎం

అమరావతిపులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందులలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి. అందుకే పులివెందులలో 11 మంది నామినేషన్లు వేశారు. పులివెందుల కౌంటింగ్లో ఓటర్ల స్లిప్పులు దొరికాయి.

# మద్యం మత్తులో పరస్పర దాడులు ఏడుగురు అరెస్టు: టౌన్ ఏసీపీ



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), ఆగస్టు 14:మద్యం మత్తులో ఇరువర్గాలు రెచ్చిపోయి పరస్పర దాడులకు తెగబడిన ఘటనలో 11 మందిపై కేసులు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.బుధవారం రాత్రి ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురంలో మద్యం తాగిన మత్తులో రాకేష్ అనే వ్యక్తి రోడ్డుపై అడ్డంగా పడుకోవడంతో రాకేష్ భార్య దుర్గ భవానితో సమీపంలో దుకాణం నడుపుతున్న కవిత, వేణుగోపాల్ వరించడంతో మొదలైన గొడవ, పాత కక్షలు కూడా తోడు కావడం, కొంతమంది ఆకతాయిలు జత కావడంతో పరస్పరం దాడులు చేసుకున్నారు.ఈ నేపధ్యంలో ఆకతాయిలు బ్యాచ్ పెట్రోల్ తెచ్చి షాపు ఎదుట వున్న వస్తువులపై పెట్రోల్ పోసి నిప్పు అంటించగా పక్కన పార్క్ చేసిన స్కూటీ పాక్షికంగా తగలబడిందని తెలిపారు. దాడుల పాల్పడిన నేపధ్యంలో పరస్పరం ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవడంతో ఇరువురిపై కేసులు నమోదు చేసి విచారణ అనంతరం ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని అన్నారు. మరో ఇద్దరు హాస్పటల్ లో చికిత్స పొందుతూన్నారని, ఇద్దరు పరారీ వున్నారని పేర్కొన్నారు.మాదక ద్రవ్యాలు ఏమైనా స్వీకరించారా? లేదా తెలుసుకునేందుకు గంజాయి కిట్ ద్వారా అందరికి మాత్ర పరీక్షలు నిర్వహించి,గంజాయి. మాదక ద్రవ్యాలు తీసుకోలేదని నిర్ధారించారు. గంజాయి తీసుకునే వ్యక్తులకు 15 రోజుల వరకు మూత్ర పరీక్షలలో తెలుసుకునే అవకాశం వుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.రుదావత్ దుర్గా భవానీ ఫిర్యాదుతో ఏ 1 గోపాల్, ఏ 2 వేణు,ఏ 3 వినోద్,ఏ 4 లక్ష్మి, ఏ 5 కవిత.బానోత్ వేణు ఫిర్యాదు తో ఏ 1 రాకేష్,ఏ 2 శ్రీనాథ్, ఏ 3 మహేష్ ఏ 4 ఉమేష్,ఏ 5 వరుణ్ తేజ,ఏ 6 కార్తీక్ లపై కేసులు నమోదు చేశారు.ముఖ్యంగా ఎలాంటి ఆధారాలు, నిర్ధారణ లేకుండా గంజాయి మత్తులో దాడులు చేశారని, సంభంధిత పోలీస్ అధికారుల వివరణ లేకుండా పత్రికల్లో ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు.

# రసాయన బొమ్మలు వద్దు.. మట్టి వినాయకుడే ముద్దు: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగష్టు 14 (భారత శక్తి):రాబోయే వినాయక చవితి సంధర్భంగా పీ%ఁ%టీ కాలనీ నందు గణేష్ యువభక్త మండలి ఆధ్వర్యంలో దాదాపు 40 ఫీట్ల మట్టి గణపతి నిర్మాణ పనుల కార్యక్రమంలో గురువారం ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతుందని, నియోజకవర్గ పరిధిలోని సుమారు 90,000 ఇండ్లలో గణపతిని పూజించే వారంతా మన పురాతన, శాస్త్రోక్తమైన సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని, రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు. అదే మట్టితో చేసిన విగ్రహాలు అయితే వెంటనే రెండు లేదా మూడు గంటలలో కరగడం జరుగుతుంది.పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని,మన పండుగల్లోని పరమార్థం.మన ఆరోగ్యం, ప్రకృతిని కాపాడుకోవడమేనని తెలిపారు.రాబోయే వినాయక చవితి సందర్భంగా మేము చేసే నాచన ఏమిటంటే కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్టుమెంట్లు,యువజన సంఘాల వారు మీరు ప్రతిష్టించే విగ్రహాలు మట్టి విగ్రహాలుగా ఎంచుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. ప్రతి ఒక్కరు రాబోయే రోజుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తాము చేపడుతున్న కార్యక్రమాలు సహృదయంతో స్వీకరించి ఆచరించినప్పుడే అన్నివిధాలా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, రవి ముదిరాజ్, విక్కీ, ప్రదీప్, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి కమిటీ సభ్యులు నారాయణ రావు,రాంకుమార్ రాజు, నాగేశ్వరరావు,శ్రీనివాస్ రావు,జ్ఞానేంద్ర రావు, స్వామియాదవ్,రాజేష్ యాదవ్,నవీన్,శేఖర్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఒక మనిషికి ఎంతో గొప్ప మనసు,మానవీయ కోణం ఉంటేనే అవయవదానం

**-అన్ని దానాల్లోకెల్లా అవయవదానమే మిన్న.!**

**-అవయవ దానంతో మనం మరణించినా కూడా మరో 8 మందికి ప్రాణం పోయవచ్చు!**

**-లయన్ డాక్టర్ ఎస్ రామచంద్రరావు,**

**తెలంగాణ శరీర అవయవ దాతల సంఘం గౌరవాధ్యక్షులు.**



ఎల్బీనగర్, ఆగష్టు 14 (భారత శక్తి): మానవతావాది,సమాజ సేవే తన మతంగా భావించి తన మాతృమూర్తి సంతపూర్ సుజాతమ్మ పేరుతో ఎస్ఆర్ఆర్ ట్రస్టు స్థాపించి,ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలతో పాటు, తన మరణానంతరం అవయవాలను దానం చేయడానికి కూడా సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నాడు లయన్ డా.ఎస్. రామచంద్ర రావు.సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ గూడూరు సీతామాలక్ష్మి స్ఫూర్తితో, సమాజ సేవలో భాగంగా అవయవ దాన ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా కీలకపాత్ర పోషిస్తానని,మతపరంగా ఎన్నో సంప్రదాయాలు,కట్టుబాట్లు ఉన్నప్పటికీ కూడా మనం మరణించిన తర్వాత మన దేహాన్ని మట్టిలో పూడ్చడం లేదా,కాల్చి బూడిద చేయడం అనేది నిరర్థకం. గూడూరు సీతా మహాలక్ష్మి గారి లిమరణించినా జీవించండిలి అనే నినాదం కోసం తన జీవిత కాలమంతా కూడా పనిచేస్తానని,తన కుటుంబ సభ్యులందరి సమ్మతంతోనే అవయవదానానికి పూనుకున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ నిర్ణయానికి తనను ఎంతగానో ప్రభావితం చేసిన గూడూరు సీతామాలక్ష్మికి అఖిల భారత శరీర అవయవదాతల సంఘం సభ్యులకి ధన్యవాదాలు తెలియజేశారు.

# గంగాపురి వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

మంథని మంథని మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు గంగాపురి చౌరస్తా ప్రమాదాలకు నెలవుగా మారింది.గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు గంగాపురిలోని ముత్తారం క్రాస్ రోడ్ వద్ద పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన చెట్టం వెంకటేష్ మరియు మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన అభిలాష్ లు యమహా (ఆర్ 15) టీఎస్ 22 హెచ్ 9961 నెంబర్ గల ద్విచక్ర వాహనం పై ముత్తారం వైపు నుండి మంథని టు పెద్దపల్లి రోడ్డు ఎక్కుతుండగా ఏపీ 15ఎక్స్ 7254 నెంబర్ గల వద్ద లారీ మంథని నుండి పెద్దపల్లి వైపు వెళ్తూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా బైక్ నడుపుతున్నటువంటి తిప్పని అభిలాష్ కు తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనం వెనకాల కూర్చున్న పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన చెట్టం వెంకటేష్ (30) తల పగిలి మెదడు బయటికి వచ్చి అక్కడికక్కడే మృతి చెందాడు, తిప్పని అభిలాష్ కు కాలు మరియు చేయి విరగగా అంబులెన్స్ లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు, మంథని పోలీసులు వెంకటేష్ మృతదేహాన్ని మంథని మార్చురీకి తరలించినారు, యాక్సిడెంట్ కాగానే లారీ డ్రైవర్ పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ గంగపురి స్టేజ్ వద్ద గతంలో నార్ల వెంకటేష్ సైకిల్ పై వెళ్తుండగా లారీ ఢీకొని మృత్యువాత పడ్డాడు. మల్హర్ రావు మండలం, తాడిచెర్ల కు చెందిన ఒక వ్యక్తి గంగపురిలో తన బంధువుల దశదినకర్మకు హాజరై తిరిగి వెళుతుండగా గంగాపూర్ స్టేజ్ వద్ద బస్సు ఢీకొని చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ సంవత్సరం ప్రథమార్థంలో బోయిన్ పేట్ కు చెందిన యువకుడు కారు, ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. ఇన్ని దుర్ఘటనలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న ప్రజా ప్రతినిధులు గాని సంబంధిత అధికారులు గంగాపురి స్టేజి వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంగాపురిని ఆనుకొని సత్యసాయి రైస్ మిల్లు ముందు ప్రమాదకరమైన మూల మలుపు ఉన్నది. అక్కడ కూడా

# టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు బేకరీ, హోటల్లలో అక్రమ సిలిండర్ ల తనిఖీలు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 14: తేదీ 14.08.2025 నా ఉదయం 8:00 గంటలకు టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు బేకరీ, హోటల్లలో తనిఖీలు నిర్వహించిన జిల్లా పౌర సరఫరాల అధికారి కామారెడ్డి మల్లి ఖార్జున బాబు ఆదేశాల ప్రకారం జిల్లా కేంద్రంలో గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతున్నారనే సమాచారం మేరకు జిల్లా సహాయ పౌర సరఫరాల అధికారి కామారెడ్డి అధ్వర్యంలో రెండు టీమ్ లు జిల్లా కేంద్రంలో పలు టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు బేకరీ, హోటల్లలో తనిఖీలు నిర్వహించి అక్రమంగా గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతున్న కారణంగా 53 గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ లను జప్తు చేయడం జరిగింది, నిర్వహకులు పై 6-ఎ కేసులు ఎల్ పి జి కంట్రోల్ ఆర్డర్, 2000 క్రింద నమోదు చేయడం జరిగింది. గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడకూడదని కచ్చితంగా వాణిజ్య సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఈ తనిఖీలలో జిల్లా సహాయ పౌర సరఫరాల అధికారి స్వామి, డిటి (సిఎస్) లు సురేష్, కిష్టయ్య, ఖలీద్, ఖాజా శరీఫ్, తిరుపతి లు పాల్గొన్నారు.

# వర్షాభావ ప్రాంతాలపై ఆరా తీసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మీర్ పేట్, ఆగష్టు 14 (భారత శక్తి):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్లకు స్వయంగా ఫోన్ చేసి, ఆయా ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులపై ఆరా తీసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబిత ఇంద్రారెడ్డి. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పసిపిల్లలు అవసరం లేనప్పుడు ఇంటి బయటకు రాకూడదని సూచించారు. విద్యుత్ స్తంభాలు, పాడుబడ్డ ఎలక్ట్రిక్ వైర్లకు దూరంగా ఉండాలని, పాడు పడ్డ ఇళ్లలో నివసించరాదని, మ్యాన్‌హోల్ మూతలు తీయరాదని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఆర్.జీ-3 & ఎ.పి.ఎ.ఏరియాల ఉత్తమ ఉద్యోగులు వీరే

కమాన్ పూర్ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల నుండి పలువురు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని పర్సనల్ విభాగాధిపతి బి.సందర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు నిర్వహించు సింగరేణి ప్రధాన వేడుకల్లో భాగంగా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు రామగుండం-3 ఏరియా నుండి ఓ.సి.పి-2 గనిలో ఇ.పి ఆపరేటర్ గా పనిచేస్తున్న కుంకోత్ కృష్ణ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఎ.ఎల్.పి.గనిలో మల్టీ జాబ్ వర్కర్ గా పని చేస్తున్న నల్లబెల్లి మల్లేష్ ఎంపికయ్యారు. అదేవిధంగా సెంటినరీ కాలనీలోని జి.ఎం. కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించు ఏరియా స్థాయి వేడుకల్లో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు గార్ల చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు ఓసిపి-1లో ఇ.పి ఆపరేటర్ గా పనిచేస్తున్న అందె భద్రయ్య, ఫిట్టర్ గా పనిచేస్తున్న సరిపెల్లి తిరుపతి, ఓసిపి-2 లో ఇ.పి.ఆపరేటర్ గా పనిచేస్తున్న బబ్బుల శ్రీనివాస్, ఫోర్ మెన్ గా పనిచేస్తున్న కొడం రమేష్, ఏ.ఎల్.పి. గనిలో ఎస్.డి.ఎల్ / ఎల్.హెచ్.డి ఆపరేటర్ గా పనిచేస్తున్న కటుకు మహేంద్ర ప్రసాద్, ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న వీర్ల సంపత్ కుమార్, సి.హెచ్.పి. లో ఫిట్టర్ గా పనిచేస్తున్న వై.రాధాకృష్ణ లు ఎంపికయ్యారు

## ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి :రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

### - స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఆగష్టు 14:ప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని, ప్రస్తుతం ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన తల్లి సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రైతుల శ్రేయస్సుకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రోడ్లు వెడల్పు చేసుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను పెంచి గ్రీనరీ పెంపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని, ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. నగర అభివృద్ధి ఆకాంక్షించే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


## బీదబిడ్డలు చదవే విద్యాలయాలను బలోపేతం చేయాలి

మంథని బీదబిడ్డలు చదవే విద్యాలయాలను బలోపేతం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ డిమాండ్ చేశారు. గురువారం మంథని మండలం మల్లెపల్లి శివారులోని ప్రభుత్వ డిగ్రికళాశాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పుట్ట మదూకర్ మీడియాతో మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల బిడ్డలు చదువకునే డిగ్రి, జూనియర్, ప్రైమరీ, అంగన్‌వాడీ కేంద్రాలాంటి నిలయాలంటే మంత్రికి చులకనేనని అన్నారు. ఆనాడు డిగ్రి కళాశాల మంజూరీ చేయాలని మంథని కి చెందిన కొండెల మారుతి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టితే ప్రభుత్వం మంజూరీ చేసిందన్నారు. అయితే తన తండ్రి ప్రమేయం లేకుండానే డిగ్రి కళాశాల వచ్చిందనే కక్ష్యతో మంథనికి దూరంగా మల్లెపల్లిలో నిర్మించారని ఆయన అన్నారు. బీదబిడ్డలు చదువుకుని ప్రయోజకులు అవుతారని, అలాంటిది జరుగకూడదనే ఆలోచనతోనే ఊరికి దూరంగా ఏర్పాటు చేయించిన చరిత్ర మంత్రిదేనని ఆయన ఆరోపించారు. ఎక్కడ ప్రసంగించినా మంథనికి జేఎన్‌టీయూ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలను తీసుకువచ్చానని మంత్రి గొప్పలు చెప్తుంటారని, జేఎన్‌టీయూ కళాశాలలో 1118మంది విద్యార్ధులు ఇతర ప్రాంతాల వారు చదువుకుంటే మంథనికి చెందిన వాళ్లే కేవలం 72మంది మాత్రమే ఉన్నారన్నారు. అలాగే పాలిటెక్నిక్ కళాశాలలో వంద మందిలో కేవలం 16మంది మాత్రమే మంథని వాళ్లు చదువుకోవడం విడ్డూరమన్నారు.

# "మధ్యవర్తిత్వం - వివాద పరిష్కారానికి ఉత్తమ మార్గం"

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కర్ణ కుమార్

ఎల్బీనగర్, ఆగష్టు 14 (భారత శక్తి): "మధ్యవర్తిత్వం ఫర్ ద నేషన్" కార్యక్రమం సందర్భంగా, రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సెషన్స్ జడ్జి అన్ని వర్గాల ప్రజలు రంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న మధ్యవర్తిత్వ ప్రచారాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"మధ్యవర్తిత్వం అనేది కోర్టు కేసులను వేగంగా, తక్కువ ఖర్చుతో, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే ఉత్తమ మార్గం. దీర్ఘకాలం సాగిపోయే వివాదాలను నివారించి, రెండు పక్షాలకు సంతృప్తికరమైన పరిష్కారం కలిగించే విధంగా మధ్యవర్తిత్వం పనిచేస్తుంది. ముఖ్యంగా కుటుంబ, ఆస్తి, వ్యాపార మరియు ఇతర పౌర వివాదాల్లో ఇది శాశ్వత పరిష్కారానికి దారితీస్తుంది" అని వివరించారు. అలాగే, "కేసు స్వభావం మధ్యవర్తిత్వానికి అనుకూలమైతే, కోర్టు మార్గదర్శకత్వంలో మధ్యవర్తిత్వ కేంద్రాన్ని సంప్రదించి సమస్యలను స్నేహపూర్వకంగా ముగించుకోవాలి. దీని వల్ల కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల భారం తగ్గి, న్యాయవ్యవస్థ వేగవంతమవుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీ వాణి మాట్లాడుతూ, "మధ్యవర్తిత్వం ద్వారా ఇరుపక్షాలకూ గోప్యతా హామీ ఉంటుంది. ఇరువురి హక్కులు, భావాలు కాపాడబడే విధంగా చర్చలు సాగుతాయి. ఇది బలవంతం కాదని, పూర్తిగా స్వచ్ఛంద పద్ధతిలోనే వివాద పరిష్కారం జరుగుతుందని ప్రజలు గ్రహించాలి" అని అన్నారు. ఆమె ఇంకా, "మధ్యవర్తిత్వం వల్ల కోర్టు తీర్పుతో



వచ్చే 'గెలుపు-ఓటమి' భావన తగ్గి, పరస్పర అంగీకారంతో 'ఇద్దరికీ లాభం' అనే స్థితి ఏర్పడుతుంది. ఈ విధానం సమాజంలో స్నేహం,ఐకమత్యాన్ని పెంపొందిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కాంపెయిన్ లో వైవాహిక వివాదాలు, గృహహింస కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, వాణిజ్య వివాదాలు, ఉద్యోగ సంబంధిత విషయాలు, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రుణ వసూలు కేసులు, పౌర కేసులు, భూసేకరణ కేసులు ఇతర తగిన కేసులు మధ్యవర్తిత్వానికి అనుకూలమైనవిగా పరిగణించి పరిష్కరించబడతాయి. కార్యక్రమం ముగింపులో,జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీ వాణి ఇద్దరూ ప్రజలకు పిలుపునిస్తూ, "రంగారెడ్డి జిల్లా మధ్యవర్తిత్వ కేంద్రాన్ని సంప్రదించి, మీకు తగిన కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకొని, సమయం, ఖర్చు మరియు మానసిక ఒత్తిడిని తగ్గించుకోండి" అని సూచించారు.

## ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి తగు సూచనలు చేసిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్

సిద్దిపేట ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం హైవే పెట్రోలింగ్ ను గత కొన్ని రోజుల నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. రాజీవ్ రహదారి హైవే పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు, రోడ్డుపై వాహనాలు ఆపకుండా చూడాలని తెలిపారు. ఒకవేళ రోడ్డుపై ఏదైనా టెక్నికల్ ప్రాబ్లం తో వాహనం ఆగితే రోడ్డు ప్రమాదం జరగకుండా హెచ్ కె ఆర్ సిబ్బందితో కలిసి తగు జాగ్రత్త చర్యలు తీసుకొని రేడియం కోన్స్ తక్షణమే ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే హైవే పెట్రోలింగ్ అక్కడే ఉండి తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. రెండు వాహనాలు 94 కిలోమీటర్ల వరకు 24 గంటలు హైవే పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అయితే పెట్రోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని సూచించారు. అదే సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐకి కూడా సమాచారం ఇవ్వాలని తెలిపారు, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే హైవే పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజీవ్ రహదారి వెంబడి ఉన్న గ్రామాలలో రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లు ఉన్నారని అత్యవసర సమయంలో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వారి యొక్క సేవలు కూడా వినియోగించుకోవాలని సూచించారు.

# పశువుల అక్రమ రవాణా అంతరాష్ట్ర ముఠా పట్టివేత..

### మత్తు ఇంజెక్షన్లతో గోవులను కబళించిన గ్యాంగ్‌కి చెక్ పెట్టిన నిర్మల్ పోలీసులు..

### నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.

నిర్మల్, ఆగస్టు 14.(భారత శక్తి):గత కొన్ని నెలలుగా నిర్మల్ జిల్లా మరియు పరిసర జిల్లాలలో పశువులకు మత్తు ఇంజెక్షన్లు ఇస్తూ చోరీకి పాల్పడుతూ వధిస్తున్న ఒక అంతరాష్ట్ర ముఠాను నిర్మల్ పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఈ ముఠా నాయకుడు నాందేడ్ కి చెందిన సయ్యద్ సోహెల్.ఇతను దాదాపు 40 మందిని ఏర్పాటు చేసుకొని ఇన్నోవా బోలేరో వాహనాలను పశువుల అక్రమ రవాణాకి అనుకూలంగా వెనుక సీట్లను తీసి వేయడానికి నాందేడ్ లో పెద్ద గ్యారేజ్ ఏర్పాటు చేసుకున్నాడు.వీళ్లందరూ కూడా ఒక ముఠా గా ఏర్పడి గోవులకు, ఎద్దులకు మత్తు ఇంజెక్షన్లు ఇచ్చి వాటిని చోరీ చేసి, వధించి మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాంసాన్ని విక్రయించేవారు. మత్తు ఇంజెక్షన్లు భైంసా కు చెందిన ఖలీద్ వీరికి సప్లయ్ చేసే వాడు.ఒకరోజు ఈ ముఠా గోవులను చోరీ చేసేందుకు ఒక వాహనంలో ముధోల్ కు రావడం జరిగింది. దీన్ని సిసి కెమెరాల ద్వారా గుర్తించి, ఒకర్ని పట్టుకుని ఇది వరకే రిమాండ్ కు తరలించడం జరిగింది.ఇంకా మిగతా నిందితులను త్వరగా పట్టుకోవాలనే లక్ష్యంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు ఏఎస్పి భైంసా అవినాష్ కుమార్. ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది.ధినిలో అనేక మంది సి ఐ లు,ఎస్ ఐ లు పాల్గొన్నారు.నిర్మల్ పోలీసులు తమకోసం వెతుకుతున్నారని తెలియగానే ఈ బృందం రెండు కార్లలో అజ్మీర్ కు పరారీ అయ్యింది.ఈ బృందం మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి, రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా వద్ద ఈ ఏడుగురి నిందితులను పట్టుకోవటం జరిగింది. ఈ పట్టుకోవడంలో నిర్మల్ ఏఎస్పీ రాజేష్ కుమార్ ముఖ్యపాత్ర వహించారు రాజస్థాన్ పోలీసుల సహాయంతో వారిని అజ్మీర్లో పట్టుకొని తీసుకొని రావడం జరిగింది. బైంసాకు చెందిన షేక్ ఉమెర్ వీరికి ప్రధానంగా సహకరిస్తున్నట్లు గుర్తించారు. అతనిని,ఖలీద్ ను కూడా బైంసాలో అరెస్టు చేయడం జరిగింది. నాందేడ్ కు చెందిన రాజు, బైంసాకు చెందిన తయూబ్ పరారీలో ఉండగా మిగిలిన నిందితులను అందరిని అరెస్టు చేయడం జరిగింది

నిందితుల నుండి స్వాధీన పరుచుకున్న వస్తువులు:లి

1. మహీంద్రా ఎక్స్ యు వి.500 %-%ఎంహెచ్ 26 ఎ కె.0005
2. డిజైర్ కారు %-%ఎం.హెచ్. 12 కెఎం9337
3. మొత్తం 8 మొబైల్ ఫోన్లు %-% (2 ఐఫోన్లు, 2 వివో, 2 మోటరోలా, 1 సామ్‌సంగ్, 1 రెడ్మీ)
4. 39,280 రూపాయల నగదు

నిర్మల్ కి సంబంధించినంత వరకు మరియు ముధోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సర కాలంగా పశువులను దొంగలిస్తూ రైతులకు నష్టం కలిగిస్తూ ఉన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

పశువులు మరియు గోవుల అక్రమ రవాణా చట్టరీత్యా నేరం, ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు.వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది, దీనిలో ఇంకా కొంతమంది ఉన్నట్లు గుర్తించాం, వారిని కూడా వెతికి అతి తొందరగా పట్టుకుని రిమాండ్ కి పంపుతామని తెలిపారు.గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి



కఠిన చర్యలు తీసుకుంటున్నాం. దీనికోసం రాత్రింబవళ్ళు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాము.అంతరాష్ట్ర సరిహద్దులో చెక్‌పోస్టులు, సమాచారం ఆధారంగా రైడ్లు, మరియు సరిహద్దు ప్రాంతాల్లో కఠిన నిఘాను అమలు చేస్తున్నాం. అక్రమ రవాణాలో పాల్గొనేవారికి హెచ్చరిక ↄ చట్టం ముందు ఎవ్వరూ తప్పించుకోలేరు. కేసులు నమోదు చేసి, కోర్టులో కఠిన శిక్షలు పొందేలా చేస్తాం.అలాగే, ప్రజల సహకారం కూడా చాలా అవసరం. గోవుల అక్రమ రవాణా జరిగితే వెంటనే 100 నంబర్ కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. మీ పేరు, వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.ఈ కేసు ను ఛేదించడంలో చాకచక్యంగా పాల్గొన్న భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ,జి. మల్లేష్ సిఐ ముధోల్, సమ్మయ్య ఎస్‌బి ఇన్స్పెక్టర్, ఎం. నైలు సిఐ భైంసా రూరల్, ఎస్సై శంకర్ . ముధోల్ ఎస్సై. బి. పెర్సిస్.తానూర్ ఎస్సై జుబేర్ . కానిస్టేబుల్స్,జె.జయవంత్ రావు, బి. ప్రమోద్ కుమార్, ఏ.లస్మన్న, కె.సందీప్ కుమార్, సి.సతీష్ రెడ్డి లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రశంసించారు.

# భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 14 (భారత శక్తి): భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కడెం ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రాజెక్టు అధికారులు భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టు మట్టాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలని సూచించారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం, ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు, ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న నీరు, దిగువకు వదులుతున్న నీటి వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గేట్లను ఎత్తవలసిన పరిస్థితి ఏర్పడినట్లయితే, ప్రాజెక్టు దిగువన ఉన్న అన్ని గ్రామాలను అప్రమత్తం చేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గేట్లను ఎత్తే ముందు ప్రజలకు తెలిసేలా పరిచేలా సైరన్ మోగించాలని సూచించారు. తప్పకుండా పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ప్రాజెక్టు సమీపంలోకి ప్రజలను, చేపలు పట్టే వారిని, రైతులను, పశుకాపరులను, సందర్శకులను, అనుమతించవద్దని అన్నారు. రాత్రి, పగలు అన్నివేళల అధికారులు, సిబ్బంది షిఫ్టులవారీగా ప్రాజెక్ట్ వద్ద ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో అలుగులు పారే ప్రదేశాలలో పోలీసు సిబ్బంది గస్తి కాయాలని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితులు ఎదురైతే ఎన్డిఆర్ఎఫ్ బృందం జిల్లాలో సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రాజెక్టు పవర్ హౌస్ లో ఏర్పాటు చేసిన స్క్రీన్ లో ప్రాజెక్టు పై అమర్చిన కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా గమనించారు. ప్రతిక్షణం ఈ కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలోనికి ప్రజలు ఎవరైనా వస్తున్నారేమో గమనిస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. కడెం ప్రాజెక్టు సందర్శనలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, డిఎఫ్ఓ నాగిని భాను, ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ విటల్, డిఈఈ లు నవీన్, వీరన్న, కె.గనేష్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ 5 వ డివిజన్ దాసరి వాడలో పోచమ్మ బోనాలు సమర్పించిన భక్తులు



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు14:గ్రేటర్ వరంగల్ 5 వ డివిజన్ దాసరివాడలో పోచమ్మ బోనాలను దాసరివాడ కాలనీ వాసులు భక్తి శ్రద్ధలతో బోనాలు బుధవారం రాత్రి సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అంటువ్యాధులు రాకుండా కాపాడుకోవడానికి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారని ఆ తల్లి దీవెనలతో జిల్లా ప్రజలంతా,దాసరివాడ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 5 వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి,దాసరివాడ పెద్దలు తెలుకలపల్లి వెంకటయ్య, రావుల సమ్మయ్య, తెలుకలపల్లి సమ్మయ్య, రావుల సాంబమూర్తి, టి.రమేష్,వెంకటయ్య, నర్సయ్య,సమ్మయ్య,రమేష్, శంకర్,సాంబరావు,నరేష్, రాజు,రమేష్,యాకన్న,చిన్న వెంకటయ్య,మల్లయ్య,రాజమ్మ,రవీందర్,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ విద్యాసంస్థల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

కరీంనగర్ కరీంనగర్ లోని సిద్ధార్థ విద్యాసంస్థల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణాన్ని చిన్ని కృష్ణుని చిన్ని చిన్ని అడుగులతో, రంగ వల్లులతో, పూలతో, అందమైన చీరల నడుమ చిన్ని కృష్ణుని ప్రతిమను అందంగా అలంకరించారు. విద్యార్థులందరూ కూడా కృష్ణునికి అనుసంధానమైనటువంటి వివిధ వేషధారణలు అనగా యశోద, గోపికలు, గొల్లభామలు, నారదుడు, కంసుడు, పూతన (రాక్షసి), కుచేలుడు, చిన్నికృష్ణుని రూపాలతో పాఠశాల ప్రాంగణమంతా రేపల్లెలా కొలువుతీరింది. పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించారు. పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న నాగరికతా సమాజంలో పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు చాలా దోహదపడుతాయని అదేవిధంగా ఈ మధ్యకాలంలో తల్లిదండ్రులు టి.వి. సీరియల్స్ ఎక్కువ చూస్తుండటము ద్వారా వారి పిల్లలు కూడా ఆ సన్నివేశాలను చూస్తు తప్పుదోవ పడుతున్నారు. కావున తల్లిదండ్రులు అందరు కూడా పిల్లలందరికి చిన్నతనం నుంచే మన సంస్కృతి, సాంప్రదాయాలను మరియు ఇతిహాసాలను, పురాణాలను గురించి వారికి చెప్పటం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలను చేరుకోగలరని తల్లిదండ్రులనుద్దేశించి అన్నారు.

# ఆగస్ట్ 14.. క్రికెట్ గాడ్ 'సెంచరీ' శతకాల రికార్డుకు నాంది

కిడ్స్‌కు అతడి పేరు ఓ ఎమోషన్. క్రీజ్‌లో ఉన్నాడంటే హమ్మయ్యా అంటూ ఊపిరిపీల్చుకొనేవారు. అదే ఔటయ్యాడని తెలిసిందా.. నిట్టూర్చేవారు. అంతా అయిపోయిందని టీవీ, రేడియోను కట్టేసేవాళ్లు. ఆ బ్యాటరే మాస్టర్ బ్లాస్టర్, క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్. ఆగస్ట్ 14 అతడి జీవితంలో గుర్తుండిపోయే రోజు. సరిగ్గా 35 ఏళ్ల కిందట '100' శతకాల రికార్డుకు ఆ రోజే పునాది పడింది.




అంతర్జాతీయ క్రికెట్‌లోకి 16 ఏళ్ల వయసులో అడుగు పెట్టిన సచిన్ తెందూల్కర్ మొదటి సెంచరీ కోసం దాదాపు సంవత్సరం వేచి చూశాడు. 1990లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టులో 119 పరుగులు సాధించాడు. మాంచెస్టర్ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో శతకం చేయడం సాధారణ విషయం కాదు. టీనేజర్‌గా సచిన్ బాదిన ఆ సెంచరీ 'రికార్డు'లకు అంకురార్పణ అని ఎవరూ అంచనా వేయలేదు. దాదాపు రెండు దశాబ్దాలపాటు క్రికెట్ సామ్రాజ్యాన్ని ఏలిన సచిన్ చరిత్ర ఏంటో అందరికీ తెలిసిందే. కానీ, అతడు సాధించిన తొలి సెంచరీ మాత్రం ఎప్పటికీ నిలిచిపోవడం ఖాయం. ఎందుకంటే ఆ పరుగులు చేసే క్రమంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు.

క్లిష్ట పరిస్థితుల్లో వచ్చి..

సాధారణంగా సగం వికెట్లు పడ్డాయంటే టీమ్ఇండియా పని అయిపోయినట్లేనని ప్రత్యర్థి జట్లు భావించేవి. కానీ, అవన్నీ తప్పని నిరూపించిన మ్యాచ్ అది. ఎందుకంటే లోయర్‌తో కలిసి సచిన్ జట్టును ఓటమి నుంచి బయటపడేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 519 పరుగులు చేసింది. గ్రాహం గూచ్, మైక్ అథర్టన్, రాబిన్ స్మిత్ సెంచరీలు బాదారు. భారత్ అందుకు దీటుగానే స్పందించింది. హైదరాబాదీ బ్యాటర్ మహ్మద్ అజారుద్దీన్ (179), సంజయ్ మంజ్రేకర్ (93), సచిన్ (68) ఆదుకొన్నారు. దీంతో 432 పరుగులకు ఆలౌటైంది. అనంతరం 87 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆడిన ఇంగ్లాండ్ 320/4 స్కోరు వద్ద డిక్లేర్డ్ చేసింది. అలెన్ లాంబ్ (109), మైక్ అథర్టన్ (74), రాబిన్ స్మిత్ (61) రాణించారు.

ఇక్కడే అసలు కథ మొదలైంది. 408 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ నవ్‌జ్యోత్ సిద్ధూ (0) డకౌట్ కాగా.. కాసేపటికే రవిశాస్త్రి (12) పెవిలియన్‌కు చేరాడు. అనంతరం సంజయ్ మంజ్రేకర్ (50), దిలీప్ వెంగసర్కార్ (32) కాస్త ఆదుకొనే ప్రయత్నం చేశారు. స్వల్ప వ్యవధిలో వారిద్దరితోపాటు అజారుద్దీన్ (11) ఔట్ కావడంతో భారత్ కష్టాల్లో పడింది. అప్పుడు బ్యాటింగ్‌కు వచ్చిన సచిన్ (119నాటౌట్: 189 బంతుల్లో) చివరి వరకు క్రీజ్‌లో నిలిచాడు. మాల్కోమ్, హెమ్మింగ్స్ వంటి డేంజరస్ బౌలర్లను ఎదుర్కొన్నాడు. అతడికి కపిల్ దేవ్ (26), మనోజ్ ప్రభాకర్ (67లి) సహకారం అందించారు. చివరికి 6 వికెట్ల నష్టానికి 343 పరుగులు చేయడం గమనార్హం. ఇక ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇరు జట్లు డ్రాకు అంగీకరించాయి.

ఈ రికార్డు కష్టమే..

ఇంగ్లాండ్‌పై టెస్టులో సెంచరీ బాదిన సచిన్.. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. 24 ఏళ్ల కెరీర్‌లో 664 మ్యాచులు ఆడి 34,357 పరుగులు చేశాడు. ఇందులో వంద శతకాలు, 164 అర్ధశతకాలు ఉన్నాయి. ఇప్పట్లో '100' సెంచరీల రికార్డును అధిగమించడం చాలా కష్టమే. విరాట్ కోహ్లీ (82) కేవలం వన్డేల్లోనే ఆడుతున్నాడు. కెరీర్‌లో 200 టెస్టుల్లో 15,921 పరుగులు, 463 వన్డేల్లో 18,426 పరుగులు, ఒకే ఒక్క అంతర్జాతీయ టీ20లో 10 పరుగులు చేశాడు. వంద శతకాల్లో.. టెస్టుల్లో 51, వన్డేల్లో 49 బాదాడు. టెస్టుల్లో అత్యధిక పరుగుల రికార్డు ఏమైనా చేజారొచ్చేమో కానీ.. మిగతావన్నీ పదిలంగా ఉండటం ఖాయమే. సచిన్ 2013లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

# సీఎస్‌కే-సంజు శాంసన్ ట్రేడింగ్.. వర్కౌట్ కాదు: అశ్విన్



: మరికొద్ది రోజుల్లో వచ్చే ఐపీఎల్ కోసం ఆటగాళ్ల ట్రేడింగ్ ప్రక్రియ మొదలు కానుంది. ఇప్పుడు ఎక్కడ చూసినా సంజు శాంసన్ ఫ్రాంచైజీని మారిపోతున్నాడంటూ వార్తలు వస్తున్నాయి. అశ్విన్ కూడా సీఎస్‌కేను వదిలేసేందుకు సిద్ధమయ్యాడని సమాచారం. ఇటీవల వీరిద్దరూ కలిసి 'కుట్టి స్టోరీస్' పాడ్‌కాస్ట్‌లో సంభాషించుకున్నారు. అప్పుడు దీనిపై ఎలాంటి చర్చ జరగలేదు. తాజాగా అశ్విన్ సంజు శాంసన్ ట్రేడింగ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సీఎస్‌కేకు వర్కౌట్ అయ్యే అవకాశాలు చాలా తక్కువని తెలిపాడు. దానికి కారణాలు కూడా వెల్లడించాడు. సంజును సీఎస్‌కేకు ఇచ్చి రవీంద్ర జడేజాతో పాటు మరొకరిని తీసుకోవాలనే యోచనలో రాజస్థాన్ రాయల్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

"ఇక్కడ సీఎస్‌కే-ఆర్ఆర్ ట్రేడ్ వర్కౌట్ కాదని చెప్పేందుకు కారణాలు ఉన్నాయి. ఒకవేళ చెన్నైకి సంజును ట్రేడింగ్ చేసి.. రాజస్థాన్ ఇతర జట్లతోనూ ట్రేడ్ చేయడానికి ప్రయత్నిస్తే తమకు అవసరమైన ఆటగాళు దక్కడం కష్టం అవుతుంది. ఉదాహరణకు.. ఆర్ఆర్‌కు రవి బిష్ణోయ్‌లాంటి స్పిన్నర్ కావాలి. అందుకోసం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌ను అప్రోచ్ కావాలి. ఇక్కడ ఎల్ఎస్‌జీ సమస్య ఏంటంటే.. సంజును తీసుకొని బిష్ణోయ్‌ను ఇచ్చేస్తే వారి 'పర్స్'పై భారీగా ఎఫెక్ట్ పడుతుంది. అందులో నుంచే సొమ్ము తీయాల్సిన పరిస్థితి. మరోవైపు చెన్నై ఇలాంటి ట్రేడింగ్‌పై ఆసక్తి చూపించదు. రవీంద్ర జడేజా, శివమ్ దూబెను వదులుకోదు. దీనివల్ల ఆర్ఆర్‌కూ పెద్ద ప్రయోజనం ఉండకపోవచ్చు" అని అశ్విన్ వ్యాఖ్యానించాడు. రాజస్థాన్ రాయల్స్ గత మెగా వేలానికి ముందు సంజును రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. రవీంద్ర జడేజాను సీఎస్‌కే రూ. 18 కోట్లకు అట్టిపెట్టుకుంది. శివమ్ దూబెకు రూ. 12 కోట్లు ఇచ్చింది. ఈ క్రమంలో వీరిద్దరినీ సీఎస్‌కే వదులుకోవడం అసాధ్యమే. ఒకవేళ తీసుకోవాలనుకున్నా ఆర్ఆర్‌కు కష్టమే.

బ్రెవిస్‌కు భారీ మొత్తం దక్కింది..

"దక్షిణాఫ్రికా ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్‌ను రిప్లేస్‌మెంట్‌గా తీసుకోనేందుకు ఫ్రాంచైజీలు తీవ్రంగా పోటీ పడ్డాయి. కానీ, ధర చూశాక వదిలేశాయి. సీఎస్‌కే మాత్రం భారీ మొత్తం వెచ్చించి తీసుకుంది. అతడి బేస్ ప్రైస్ కంటే ఎక్కువగానే చెల్లించింది. దీనికోసం ప్లేయర్ ఏజెంట్స్‌తో సంప్రదింపులు జరిగాయి. వచ్చే సీజన్ కోసం రిలీజ్ చేసినప్పుడు ఎక్కువ మొత్తం దక్కే అవకాశం ఉందని ప్లేయర్‌కు తెలుసు. రానున్న ఐపీఎల్ మినీ వేలంలోకి చెన్నై రూ.30 కోట్లతో వెళ్లే అవకాశం ఉంది" అని అశ్విన్ వెల్లడించాడు. గుర్జప్‌నీత్ సింగ్ స్థానంలో బ్రెవిస్‌ను సీఎస్‌కే రిప్లేస్‌మెంట్‌గా తీసుకుంది. బ్రెవిస్ బేస్ ప్రైస్ రూ.75 లక్షలు కావడం గమనార్హం.

## లియాండర్ పేస్‌కు పితృవియోగం

హాకీ మాజీ ప్లేయర్ డాక్టర్ వేస్ పేస్ (80) కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ప్రాణాలు విడిచారు. ప్రముఖ టెన్నిస్ స్టార్ లియాండర్ పేస్ తండ్రి అయిన వేస్ పేస్ 1972 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన హాకీ జట్టులో సభ్యుడు. వైద్యుడిగా కొనసాగుతూ అథ్లెట్‌గానూ రాణించిన అరుదైన క్రీడాకారుల్లో ఆయనొకరు. హాకీ ఆడిన ఆయన.. తర్వాత స్పోర్ట్స్ మెడిసిన్ డాక్టర్‌గానూ సేవలు అందించారు. 1945లో గోవాలో జన్మించిన వేస్.. హాకీలో మిడ్‌ఫీల్డర్‌గా అద్భుత నైపుణ్యం ప్రదర్శించారు. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా వ్యూహాలను అమలు చేయడంలో దిట్టగా పేరొందారు.


తండ్రీకుమారుల రికార్డు..

భారత క్రీడా చరిత్రలో ఒలింపిక్ పతకాలు సాధించిన తండ్రీకుమారులుగా వేస్ పేస్-లియాండర్ పేస్ నిలిచారు. హాకీలో వేస్ కాంస్య పతకం దక్కించుకోగా.. లియాండర్ పేస్ 1996 ఒలింపిక్స్ టెన్నిస్ సింగిల్స్‌లో కాంస్య పతకం సాధించాడు. వేస్ భార్య జెన్నిఫర్ వేస్ కూడా క్రీడాకారిణే కావడం గమనార్హం. భారత మహిళల బాస్కెట్ బాల్ జట్టుకు కెప్టెన్‌గా ఆమె వ్యవహరించారు. 1972 ఒలింపిక్స్‌లో ఆడారు.



# ఆ ఆసీస్ హార్డ్ హిట్టర్‌ను తీసుకోమని చెప్పా.. కానీ: అశ్విన్





ఐపీఎల్ మెగా వేలం ముందు ఆస్ట్రేలియాకు చెందిన పవర్ హిట్టర్‌ను తీసుకుంటే బాగుంటుందని ఫ్రాంచైజీలకు ఇచ్చిన సూచనను ఎవరూ పరిగణనలోకి తీసుకోలేదని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. యూట్యూబ్‌లో చర్చా కార్యక్రమాలు నిర్వహించే అశ్విన్ ఓ డిబేట్‌లో మెగా వేలం విషయాలపై విశ్లేషించాడు. ఆస్ట్రేలియా ఆటగాడు టిమ్ డేవిడ్‌ను ఎంపిక చేసుకుంటే చాలా ప్రయోజనం ఉంటుందని తాను ఫ్రాంచైజీలకు సూచించినట్లు తెలిపాడు. చివరికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆ ఆటగాడిని కేవలం రూ.3 కోట్లకే సొంతం చేసుకుందని పేర్కొన్నాడు.

"నేను ఇప్పుడు ఇలా చెప్పకూడదు కానీ.. ఐపీఎల్ మెగా వేలానికి ముందు కొన్ని విషయాలపై సూచనలు ఇచ్చా. మరీ ముఖ్యంగా టిమ్ డేవిడ్‌ను తీసుకుంటే బెనిఫిట్ అవుతుందని చెప్పా. ఫ్రాంచైజీలు మాత్రం 'అతడి ఆటతీరు పడిపోతుంది' అని అన్నారు. కానీ, టీ20 భవిష్యత్తులో ఎత్తైన బ్యాటర్లదే హవా. వైడ్ లైన్‌లో ఎటువంటి మార్పులు తీసుకురాకపోతే వారే రాజ్యమేలుతారు. ఆర్సీబీ అతడిని తక్కువకే దక్కించుకుంది. ఇప్పుడు ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు పంపించడం కూడా వచ్చే సీజన్‌లో బెంగళూరుకు కలిసిరానుంది" అని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

ఫామ్‌లో డేవిడ్

ఈ 29 ఏళ్ల ఆసీస్ బ్యాటర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. గత ఐపీఎల్ సీజన్‌లో కేవలం 101 బంతులను మాత్రమే ఎదుర్కొన్న అతడు 187 పరుగులు రాబట్టాడు. లోయర్ మిడిలార్డర్‌లో వస్తూ కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ ఇప్పుడు సత్తా చాటాడు. గత ఐదు మ్యాచుల్లో 265 పరుగులు చేశాడు.

## గుల్వీర్.. రికార్డుల వేట

దిల్లీ: భారత సుదీర్ఘ పరుగు వీరుడు గుల్వీర్ సింగ్.. జాతీయ రికార్డుల వేటలో దూసుకెళ్తున్నాడు. 3000 మీటర్ల పరుగులో అతను తన పేరిటే ఉన్న జాతీయ రికార్డును బద్దలు కొట్టాడు. బుడాపెస్ట్‌లో జరిగిన హంగేరియన్ అథ్లెటిక్స్ గ్రాండ్‌ప్రిలో గుల్వీర్ 3 వేల మీటర్ల రేసును 7 నిమిషాల 34.49 సెకన్లలో పూర్తి చేసి అయిదో స్థానంలో నిలిచాడు. కెన్యా అథ్లెట్ కిప్సాంగ్ మాథ్యూ (7:33.23 సె) విజేతగా నిలిచిన ఈ రేసులో.. హెరీరా (7:33.58-మెక్సికో), ఆస్కార్ చెలిమో (7:33.93) తర్వాతి రెండు స్థానాలు సాధించారు. 27 ఏళ్ల గుల్వీర్ గత రికార్డు 7 నిమిషాల 38.26 సెకన్లు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన బోస్టన్ యూనివర్సిటీ మీట్‌లో అతను ఆ టైమింగ్ నమోదు చేశాడు. గుల్వీర్ పేరిట మరో రెండు జాతీయ రికార్డులుండడం విశేషం. అతను 5 వేల మీటర్ల పరుగులో 12 నిమిషాల 59.77 సెకన్లతో, 10 వేల మీటర్ల పరుగులో 27 నిమిషాల 0.22 సెకన్లతో రికార్డులు నెలకొల్పాడు. మేలో జరిగిన కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణాలు సాధిస్తూ ఈ రికార్డులు సాధించాడు. 5 వేల మీటర్ల పరుగులో గుల్వీర్ ఈ ఏడాది సెప్టెంబరులో టోక్యో వేదికగా జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌నకు అర్హత సాధించాడు.




# మా జట్టు మారిపోయింది.. గెలవాలనే లేదు: పాక్ టీమ్‌పై అక్తర్ అసహనం

వెస్టిండీస్ చేతిలో ఘోర ఓటమిని చవిచూసిన పాకిస్థాన్‌కు తమ మాజీ క్రికెటర్ల నుంచే విమర్శలు ఎదురయ్యాయి. కీలకమైన మూడో వన్డేలో 200ంకిపైగా పరుగుల తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ డకౌట్ కాగా.. బాబర్ అజామ్ కేవలం 9 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. దీంతో 92 పరుగులకే పాక్ ఆలౌటైంది. ఈ క్రమంలో మాజీ స్టార్ పేసర్ షోయబ్ అక్తర్ తీవ్రస్థాయిలో మండిపడ్డాడు.

"మా హయాంలో మేమంతా కలిసి కట్టుగా ఆడేవాళ్లం. టాలెంట్‌ను ప్రదర్శించాలని చూసేవాళ్లం. కేవలం ఒక్కరి మీదనే ఆధారపడేవాళ్లంకాదు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అందించేవాళ్లు. ఎవరూ కూడా తప్పించుకోవడానికి మార్గాలను అన్వేషించలేదు. కానీ, ఇప్పుడు జట్టు వాతావరణం మారిపోయింది. గత 10-15 ఏళ్లుగా ప్రతి ఒక్కరూ తమ స్వలాభం కోసమే ఆడుతున్నారు. వారి సగటును మెరుగుపర్చుకోవాలని మాత్రమే చూస్తున్నారు. దేశం కోసం మ్యాచ్‌లు గెలవాలనే సంకల్పం ప్రదర్శించాలి. ఇప్పటికైనా మీరు మారాలి. జట్టులో అలాంటి వాతావరణం కల్పించాలి. పరిస్థితులకు అనుగుణంగా నవతరం క్రికెట్‌ను ఆడాల్సి ఉంది. దీనిని అర్థం చేసుకోవడం అంత కష్టమా? విండీస్‌పై పాక్ బ్యాటర్లు ఆడిన తీరే పేలవంగా ఉంది.

# భారత్‌పై ట్రంప్ ఆగ్రహం.. 50 శాతం సుంకాల వెనుక అసలు కారణం ఇదీ

* భారత వస్తువులపై 50 శాతం మేర టారిఫ్‌లు విధించిన ట్రంప్
* పాక్‌తో ఉద్రిక్తతల తగ్గుదలలో తన పాత్రను భారత్ గుర్తించలేదని ఆగ్రహం
* 'ఆపరేషన్ సింధూర్' కాల్పుల విరమణలో మధ్యవర్తిత్వాన్ని భారత్ తిరస్కరించడం
* బ్రిక్స్ కూటమిలో భారత్ సభ్యత్వంపై కూడా ట్రంప్ అసంతృప్తి
* ట్రేడ్ చర్చల్లో అమెరికా ఒత్తిళ్లకు భారత్ తలొగ్గలేదని వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా 50 శాతం మేర భారీ సుంకాలు విధించడం వెనుక

**ఢిల్లీ, ఆగష్టు 14 (భారత శక్తి):** భారత ఉత్పత్తులపై బలమైన కారణాలున్నాయని ప్రముఖ రచయిత, మాజీ దౌత్యవేత్త వికాస్ స్వరూప్ తెలిపారు. అందులో ప్రధానమైనది 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు తగ్గించడంలో తన పాత్రను భారత్ గుర్తించకపోవడమేనని ఆయన సంచలన విశ్లేషణ చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిళ్లతో పాటు, ట్రంప్ వ్యక్తిగత అసంతృప్తి కూడా ఈ కఠిన నిర్ణయానికి దారితీసిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వికాస్ స్వరూప్ ఈ విషయాలను వెల్లడించారు. "భారత్‌పై ట్రంప్ ఇంత ఆగ్రహంగా ఉండటానికి మూడు ముఖ్య కారణాలున్నాయి. మొదటిది, పాకిస్థాన్‌తో అణుయుద్ధం ముప్పును తానే ఆపానని ట్రంప్ దాదాపు 30 సార్లు చెప్పారు. కానీ, ఆ కాల్పుల విరమణలో బయటివారి మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని భారత్ మొదటి నుంచి స్పష్టం చేస్తూ వస్తోంది. అది కేవలం భారత్, పాకిస్థాన్ డీజీఎంఓల మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితమని చెబుతోంది. దీంతో తన పాత్రను గుర్తించలేదని ట్రంప్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మరోవైపు పాకిస్థాన్ ఆయన పాత్రను గుర్తించడమే కాకుండా, నోబెల్ శాంతి బహుమతికి కూడా నామినేట్ చేసింది. ఇది ట్రంప్ కోపానికి ఆజ్యం పోసింది" అని స్వరూప్ వివరించారు. ట్రంప్ అసంతృప్తికి రెండో కారణం బ్రిక్స్ కూటమి అని స్వరూప్ తెలిపారు. "బ్రిక్స్ ఒక అమెరికా వ్యతిరేక కూటమి అని, డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ట్రంప్ భావిస్తున్నారు. అందువల్ల ఆ కూటమిలో భారత్ సభ్యత్వాన్ని ఆయన వ్యతిరేకిస్తున్నారు" అని పేర్కొన్నారు. ఇక మూడో కారణంగా, వాణిజ్య చర్చల్లో భాగంగా తమ వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తులకు భారత మార్కెట్‌లో మరింత ప్రాముఖ్యత కల్పించాలన్న అమెరికా డిమాండ్లకు భారత్ తలొగ్గకపోవడమేనని ఆయన అన్నారు. ఈ ఒత్తిడి వ్యూహాల్లో భాగంగానే సుంకాలను ఆయుధంగా వాడుతున్నారని విశ్లేషించారు. కెనడాలో భారత మాజీ హైకమిషనర్‌గా పనిచేసిన వికాస్ స్వరూప్, ప్రఖ్యాత 'క్యూ అండ్ ఏ' నవలా రచయితగా కూడా సుపరిచితులు. కాగా, గత జులైలో భారత వస్తువులపై 25 శాతం సుంకాలు ప్రకటించిన ట్రంప్, కొద్ది రోజులకే రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకుంటున్న చమురుపై మరో 25 శాతం సుంకం విధించి, మొత్తం భారాన్ని 50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే.

## తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం




**హైదరాబాద్, ఆగష్టు 14 (భారత శక్తి) :** తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభించింది. ఆర్డినెన్స్ 3కి గవర్నర్ ఆమోదం లభించడంతో న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు ఆమోదం లభించింది. మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులకు సైతం ఓటుహక్కు కల్పించేలా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్20కి సవరణ చేశారు.

## ప్రమాదకరస్థితికి తెలంగాణ ద్రవ్యోల్బణం: మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, ఆగష్టు 14 (భారత శక్తి):** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్రంలో ద్రవ్యోల్బణం ప్రమాదకర స్థితికి చేరుకుందన్నారు. ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో వెళ్తోందనడానికి ఇదో ప్రమాదకర సంకేతమని.. రేవంత్ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తోందని ఆక్షేపించారు. ప్రభుత్వ తప్పిదాలే దీనికి కారణమన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో హరీశ్‌రావు పోస్ట్ చేశారు. "ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదు. ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవాలంటే ప్రజల చేతుల్లో డబ్బు అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ మూలధన పెట్టుబడి నిరంతరం తగ్గుతోంది. మూసీ, హైడ్రా వంటి నిర్ణయాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీశాయి. వేలాది మంది ఉపాధి అవకాశాలపై ఇవి ప్రతికూల ప్రభావం చూపాయి. ప్రధాన ప్రాజెక్టులు చేపట్టడం, ప్రజలకు డబ్బు అందుబాటులోకి తీసుకురాకపోవడం చేస్తే ద్రవ్యోల్బణం మరింతగా దిగజారి మాంద్యంలోకి వెళ్లే ప్రమాదముంది. సీఎం రేవంత్‌రెడ్డి మేలుకోవాలి.. ప్రతీకార రాజకీయాలు కాకుండా ప్రజల గురించి ఆలోచించాలి" అని హరీశ్‌రావు అన్నారు.



## కానిస్టేబుళ్లకు దూరవిద్య.. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పోలీసుశాఖ మధ్య ఒప్పందం

**హైదరాబాద్, ఆగష్టు 14 (భారత శక్తి) :** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీరియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

## రాహుల్‌గాంధీ రాజీనామా చేస్తే.. బ్యాలెట్ విధానంలో ఎన్నికలు

: **ఎంపీ రఘునందన్‌రావు : ఎంపీ రఘునందన్‌రావు**



**హైదరాబాద్, ఆగష్టు 14 (భారత శక్తి) :** దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం (రాజీవ్‌గాంధీ) ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తాం. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు.. రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నాం. బెంగాల్‌లో డైమండ్ హార్బర్‌నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయి. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండ దెబ్బ కొట్టి తిక్క తిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం" అని రఘునందన్‌రావు అన్నారు.

## సైబర్ నేరగాళ్ల కొత్తరకం మోసం.. బాధితుడి నుంచి రూ.5.41లక్షలు కాజేసిన నిందితులు



**హైదరాబాద్, ఆగష్టు 14 (భారత శక్తి) :** సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్తరకం మోసానికి తెరలేపుతున్నారు. హైదరాబాద్ పాతబస్తీలోని చుడిబజార్‌కు చెందిన బాధితుడి నుంచి రూ.5.41లక్షలు కాజేశారు. బిర్లా పెయింట్ డిస్ట్రిబ్యూటరీ కోసం చుడిబజార్‌కు చెందిన వ్యక్తి ఆన్‌లైన్‌లో సెర్చ్ చేశాడు. ఇది గమనించిన సైబర్‌నేరగాళ్లు.. ఓపస్ బిర్లా పెయింట్ డిస్ట్రిబ్యూటర్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఫోన్ నెంబరు, వివరాలు పేర్కొన్నారు. అందులోని ఫోన్ నెంబర్‌కు బాధితుడు ఫోన్ చేయగా.. డిస్ట్రిట్యూటర్‌గా రిజిస్ట్రేషన్, డెలివరీ, ఇతర ఖర్చుల పేరుతో రూ.5.41లక్షలు సైబర్ నేరగాళ్ల తమ ఖాతాకు బదిలీ చేయించుకున్నారు. అనంతరం స్పందించకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

## హైదరాబాద్ బేగంబజార్‌లో కుప్పకూలిన పురాతన భవనం



**హైదరాబాద్, ఆగష్టు 14 (భారత శక్తి):** హైదరాబాద్‌లోని బేగంబజార్‌లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓ పురాతన భవనం కుప్పకూలింది. అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ భవనం శిథిలావస్థకు చేరుకొందని, దాన్ని కూల్చేయాలని గతంలోనే జీహెచ్‌ఎంసీ అధికారులు ఆ భవనం యజమానికి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదు. బేగంబజార్‌లో ఇలాంటి పురాతన భవనాల్లోనే వ్యాపారులు ఇప్పటికీ దుకాణాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉండటంతో శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటివాటిపై బల్దియా అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి వదిలేయడమే కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సోదాలు



**హైదరాబాద్, ఆగష్టు 14 (భారత శక్తి) :** ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ పరిమ్యాచ్ కేసులో హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ఈడీ 17 చోట్ల సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌తో పాటు ముంబయి, సూరత్, ఢిల్లీ, నోయిడా, జైపుర్, మధురై, కాన్పుర్‌లలోను సోదాలు జరిగాయి. ఈసందర్భంగా పలు బ్యాంకు ఖాతాల్లోని రూ.110 కోట్లు ఫ్రీజ్ చేసినట్లు ఈడీ అధికారులు తెలియజేశారు. డిజిటల్ డాక్యుమెంట్లు, మ్యూల్ ఖాతాల డెబిట్, క్రెడిట్ కార్డులు, డిజిటల్ పరికరాలను సైతం స్వాధీనం చేసుకొన్నామన్నారు. ముంబయి సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో పరిమ్యాచ్ డాట్ కామ్ పై నమోదైన కేసు ఆధారంగా మరో కేసు కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులు పెట్టుబడి పెట్టిన వారి నుంచి ఏడాదిలో రూ.3 వేల కోట్లు కాజేసినట్లు ఈడీ పేర్కొంది. మ్యూల్ ఖాతాల్లో నగదు ఉంచి తమిళనాడు మధురైలలో భారీగా నగదు విత్ డ్రా చేసినట్లు గుర్తించింది. హవాలా రూపంలో డబ్బును యూకేకి పంపి అక్కడ క్రిప్టో కరెన్సీగా మార్చినట్లు గుర్తించామని ఈడీ అధికారులు పేర్కొన్నారు.

## భారీ వర్షాలు.. ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



: **పొంగులేటి**

**హైదరాబాద్, ఆగష్టు 14 (భారత శక్తి):** వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.

## పులివెందులకు పూర్వ వైభవం వచ్చింది: బాలకృష్ణ

**అమరావతి, ఆగష్టు 14 (భారత శక్తి):** పులివెందుల ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని టీడీపీ ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ అన్నారు. గతంలో పులివెందులలో ఎన్నికలు అప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని... ఇప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని చెప్పారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించిన తర్వాత మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పులివెందులకు పూర్వవైభవం వచ్చిందని బాలయ్య చెప్పారు. ప్రజలు భయం లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. గతంలో నామినేషన్ వేయడానికే భయపడేవారని... ఇప్పుడు మాత్రం స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని చెప్పారు.





# ఆకలిని తీర్చడం కాదు..
# ప్రాణాలు హరిస్తుంది...

- ఆరోగ్యశాఖ నియంత్రణ లేదు.. విచ్చలవిడిగా వినియోగం..
- హైదరాబాద్ నగరంలో వ్యాప్తి చెందుతున్న అజినొమెటో వినియోగం..
- నిషేధించాల్సిన ప్రభుత్వం మిన్నకుండి పోతోంది..
- చైనా నుంచి దిగుమతి అవుతున్న టేస్టింగ్ సాల్ట్..
- వాస్తవానికి ద్రాక్ష తోటలకు పురుగు ముందుగా వాడతారు..
- పురుగు మందు పేరుతో దిగుమతి చేసుకుంటూ ఆహార పదార్థాలలో వినియోగం..
- రుచి కోసం వాడుతున్నాం అంటున్న హోటల్స్ యాజమాన్యం..
- స్ట్రీట్ ఫుడ్స్ లో మంరింత ఎక్కువుగా వాడుతున్నట్లు సమాచారం..
- ప్రస్తుతం హై లెవల్ రెస్టారెంట్స్ లో కూడా వినియోగిస్తున్నారు..!
- అసలు దీనిని ఎందుకు కట్టడి చేయడం లేదు అన్నది ప్రశ్నార్థకం..
- తెలంగాణ ఆరోగ్య శాఖ అధికారులు దృష్టి సారించక పోతే పెను ప్రమాదం..
- " ఫోరం ఫార్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " పరిశోధనలో విస్తుపోయే వాస్తవాలు..

**హైదరాబాద్, ఆగష్టు 14 (భారత శక్తి):** అజినోమోటో.. ఫాస్ట్ ఫుడ్ లో వాడే ఈ సాల్ట్ ఎంత ప్రమాదమో తెలుసా..? వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి.. మీరు ఫాస్ట్ ఫుడ్స్ తీసుకుంటున్నప్పుడు ఖచ్చితంగా టేస్టింగ్ సాల్ట్ వెయ్యొద్దని ఫుడ్ సెంటర్స్ వారికి చెప్పాలి.. అయితే ఈ రోజుల్లో చాలా మంది ఫాస్ట్ ఫుడ్ ను బాగా ఇష్టపడుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ లో అజినమోటో అనే సాల్ట్ లాంటి పదార్థాన్ని ఉపయోగిస్తారు. ఆహారాలకు మరింత ప్రత్యేక రుచిని అందించటం కోసం అజిన్‌మోటోను ఉపయోగిస్తుంటారు. దీనివల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అజినోమోటో...దీనినే చైనా ఉప్పు అని కూడా పిలుస్తారు. రుచి కోసం అనేక వంటల్లో అజినోమోటో విరి విరిగా ఉపయోగిస్తుంటారు. చైనా నుంచి దిగుమతి అయిని ఈ ఉప్పు.. మన దేశంలో సైతం ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా బయట దొరికే ఫాస్ట్ ఫుడ్స్‌లో అజినోమోటోను రుచి, వాసన కోసం విపరీతంగా వాడుతుంటారు. ఆధునిక జీవనశైలిలో మనం జంక్ ఫుడ్ ఎక్కువగా తింటున్నాం. అలాంటి ఆహారాలకు మరింత ప్రత్యేక రుచిని అందించటం కోసం అజిన్‌మోటోను ఉపయోగిస్తుంటారు. ఇక ఇప్పుడిది మనందరి వంట గదుల్లోకి కూడా వచ్చేసింది. అయితే, వంటలకు రుచి పెంచే ఈ అజినోమోటో వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

*నగరంలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా, అదే విధంగా దేశ వ్యాప్తంగా ప్రజలు ఫాస్ట్ ఫుడ్స్ ని ఎక్కువుగా ఇష్టపడుతుంటారు.. దీనిని అవకాశంగా చేసుకున్న ఫుడ్ సెంటర్స్ తాము తయారు చేసే ఫాస్ట్ ఫుడ్స్ లో రుచి కోసం అజినొమెటో కలుపుతున్నారు.. అంటే టేస్టింగ్ సాల్ట్ కలుపుతున్నారు.. నిజానికి ఈ సాల్ట్ ని చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నారు.. వాస్తవం ఏమిటంటే ఈ సాల్ట్ ని అరటి తోటలకు వాడతారు.. ఇందులో అనేక రసాయనాలు మిళితమై ఉంటాయి.. అరటి తోటలకోసం దిగుమతి చేసుకుంటున్న ఈ అజినొమెటోను అక్రమంగా కొంతమంది ఫుడ్ సెంటర్స్ కు తరలిస్తున్నారు.. ఈ సాల్ట్ ఆహార పదార్థాలలో వినియోగిస్తే అత్యంత రుచి వస్తుంది.. అందుకనే రెస్టారెంట్లు, వీధి ఫుడ్ సెంటర్లు మరీ ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఈ సాల్ట్ ని ఎక్కువుగా వినియోగిస్తున్నారు.. చట్ట ప్రకారం ఈ సాల్ట్ ని ఆహార పదార్థాలలో వినియోగించడం నేరం అవుతుంది.. నిజానికి చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్న ఈ సాల్ట్ ని ఆదేశం నిషేధించింది.. ఎవరైనా ఆహార పదార్థాలలో వినియోగించినట్లు తెలిస్తే వారికి ఉరి శిక్ష విధిస్తుంది చైనా ప్రభుత్వం.. మరి భారత దేశంలో ఎలా వినియోగిస్తున్నారు..? కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వాలు గానీ టేస్టింగ్ సాల్ట్ ని ఆహార పదార్థాలలో వినియోగించకుండా ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారు..? దీని వెనుక పెద్ద ఎత్తున మాఫియా పనిజేస్తోందని సమాచారం.. కొన్ని కోట్ల రూపాయలు చేతులు మారుతున్నట్లు కూడా తెలుస్తోంది.. టేస్టింగ్ సాల్ట్ వినియోగంతో మనుషుల్లో అనేక రుగ్మతలు కలుగుతున్నాయి.. చివరికి ప్రాణాలు కూడా పోతున్నాయి.. కనీసం ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అజినొమెటోను దేశం నుంచి తరిమెయ్యాలని సగటు మనిషి ప్రాణాలను రక్షించాలని, సాల్ట్ వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " డిమాండ్ చేస్తోంది..*

*** అజినోమోటో అంటే ఏమిటి? :**

అజినోమోటో ఒక రకమైన రసాయనం. దీనినే ఎం.ఎస్.జీ. అని కూడా అంటారు. ఎం.ఎస్.జీ. అనేది మోనోసోడియం గ్లుటామేట్. ఇది ప్రొటీన్‌లో భాగం. దీనిని అమినో యాసిడ్ అని కూడా అంటారు. అజినోమోటోను 1909లో జపనీస్ శాస్త్రవేత్త కికునావో అకెడా కనుగొన్నారు.

*** అజినోమోటో ఎలాంటి ఆహారంలో ఉపయోగిస్తారు? :**

నూడుల్స్, ఫ్రైడ్ రైస్, మంచూరియన్, సూప్ వంటకాలు వంటి చాలా చైనీస్ వంటకాలలో అజినోమోటోను ఉపయోగిస్తారు. అలాగే, దీనిని పిజ్జా, బర్గర్, మ్యాగీ మసాలాలు, జంక్ ఫుడ్, టొమాటో సాస్, సోయా సాస్, చిప్స్‌లో కూడా ఉపయోగిస్తారు. ఇప్పుడు అజోనోమోటో తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు ఎలా ఉన్నాయో తెలిస్తే మీరు షాక్ అవుతారు..

*** నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది :**

చైనీస్ వంటకాల్లో ఉపయోగించే అజినోమోటో నాడీ వ్యవస్థను బాగా ప్రభావితం చేస్తుంది. ఇందులోని గ్లుటామిక్ యాసిడ్ మెదడులో న్యూరోట్రాన్స్‌మిటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఎక్కువగా ఉంటే మెదడుకు ప్రమాదం ఏర్పడుతుంది.

*** బరువు పెరగడం :**

నేడు చాలా మంది జంక్ ఫుడ్ తినడానికి ఇష్టపడుతున్నారు. రెండో విషయం ఏమిటంటే నేటి ఆహారపు అలవాట్లు దిగజారిపోయాయి. కరకరలాడే ఆహారాల రుచిని మెరుగుపరచడానికి అజినోమోటోను ఉపయోగిస్తారు. అటువంటి పరిస్థితిలో, అజినోమోటో మీ ఆకలిని పెంచుతుంది. దీనివల్ల పదే పదే తినడం వల్ల ఊబకాయం వస్తుంది.

*** గర్భిణీ స్త్రీలకు ప్రమాదం :**

గర్భిణీ స్త్రీలు చైనీస్ ఆహారాన్ని ఎప్పుడూ తినకూడదు. దీనికి ప్రధాన కారణం అజినోమోటో. ఎందుకంటే ఇందులో సోడియం ఎక్కువగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సోడియం ఎక్కువగా తినడం వల్ల కడుపు ఉబ్బరం, అసౌకర్యం కలుగుతుంది. ఇది శిశువుపై కూడా ప్రభావం చూపుతుంది.

*** అధిక రక్తపోటు సమస్య :**

చైనీస్ ఆహారంలో అజినోమోటో రక్తపోటు సమస్యను కలిగిస్తుంది. బహుశా, మీరు ఇప్పటికే రక్తపోటు పేషెంట్ అయితే, అజినోమోటో ఫుడ్ తినకండి. దీని వల్ల రక్తపోటు సమస్య పెరుగుతుంది.

*** నిద్రలేమి, మైగ్రేన్లు :**

మీకు నిద్ర, మైగ్రేన్ సమస్యలు ఉంటే అజినోమోటో ఒక ప్రధాన కారణం కావచ్చు. ఇది నిద్రలేమి, తీవ్రమైన తలనొప్పికి కారణమవుతుంది. అలాగే అజినోమోటో ఫుడ్ తినడం వల్ల రోజంతా అలసటగా ఉంటుంది.

ఇతర దేశాలకు మరీ ముఖ్యంగా భారతదేశానికి అజినోమోటోను సరఫరా చేసే చైనా దేశం తమ దేశంలో ఆహారంలో వినియోగానికి చెక్ పెడుతున్నప్పుడు.. కఠిన శిక్షలు అమలు చేస్తున్నప్పుడు.. ఇదంతా తెలిసి కూడా భారతదేశంలో ఆహార పదార్థాలలో వినియోగానికి ప్రభుత్వం ఎలా అనుమతి ఇస్తోంది..? వైద్య రంగంలో అత్యంత ప్రాముఖ్యం కలిగిన భారత దేశంలోనే ఇలాంటి వినాశనం జరుగుతుంటే ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి..? దీనివెనుక ఉన్న బలమైన కారణం ఏమిటి..? అజినోమోటోను నిషేధించకపోతే భారతదేశం తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కోక తప్పదు.. ఈ టేస్టింగ్ సాల్ట్ ను సంపూర్ణంగా తరిమేయడానికి కంకణం కట్టుకుంది " ఫోరం ఫార్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " మా పోరాటంలో మీరు కూడా భాగస్వాములు కండి.. ఆరోగ్య భారత్ ను నిర్మిద్దాం.. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే దీనిపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం..

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నేతలను వెంటనే విడుదల చేయాలి

**హైదరాబాద్, ఆగష్టు 14 (భారత శక్తి):** బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా పలువురు ఇతర నేతలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోడు భూముల పట్టాల కోసం పోరాడుతున్న కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా రైతులకు అండగా నిలిచినందుకు బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రైతుల చేతికి సంకెళ్లు వేశారని, వారి కోసం పోరాడుతున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేశారని... ఇది రేవంత్ ప్రభుత్వ గూండాగిరికి నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. పోడు రైతులను వేధించడం మాని, వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసుల అదుపులో ఉన్న ప్రవీణ్ కుమార్, ఇతర బీఆర్ఎస్ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉందని అన్నారు.

## పులివెందుల విజయంపై టీడీపీ నేతలంతా మాట్లాడాలి..



(మొదటిపేజీ తరువాయి)

అంబరాన్ని అంటుతున్నాయి. ఈ ఘన విజయంపై టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు స్పందించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయి కాబట్టే పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో ఏకంగా 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని చంద్రబాబు అన్నారు. 30 ఏళ్ల తర్వాత ఓటు వేశామంటూ బ్యాలెట్ బాక్సుల్లో ఓటర్లు స్లిప్పులు పెట్టారని... పులివెందులలో పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించారని చెప్పారు. ఈ విజయంపై టీడీపీ నేతలంతా మాట్లాడాలని సూచించారు. ప్రజలను చైతన్యం చేసే విధంగా నేతలు స్పందించాలని చెప్పారు. 30 ఏళ్ల తర్వాత చరిత్రను తిరగరాశామని అన్నారు. జగన్ అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారని చంద్రబాబు చెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ధైర్యంగా ఓటు వేశారనే విషయాన్ని రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేయాలని మంత్రులకు సూచించారు.


## భారతదేశమే టార్గెట్...
## 'రాకెట్ ఫోర్స్' ఏర్పాటు చేసిన పాకిస్థాన్

**ఢిల్లీ, ఆగష్టు 14 (భారత శక్తి) :** భారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా, ప్రత్యేకంగా 'రాకెట్ ఫోర్స్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. బుధవారం రాత్రి ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ నిర్ణయం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింత తీవ్రతరం చేసేలా ఉంది. అత్యాధునిక సాంకేతికతతో పనిచేసే ఈ దళానికి ప్రత్యేక కమాండ్ ఉంటుందని, యుద్ధ సమయాల్లో క్షిపణుల మోహరింపు, ప్రయోగాన్ని ఇది పర్యవేక్షిస్తుందని పాక్ సైనిక వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా భారత్‌ను దృష్టిలో ఉంచుకొనే ఈ దళాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఓ సైనికాధికారి ఒక ఆంగ్ల వార్తా సంస్థతో చెప్పడం గమనార్హం. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి క్షిపణి దాడులను ఎదుర్కొనే వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రకటనకు కొద్ది గంటల ముందే, ప్రధాని షెహబాజ్ సింధూ నది జలాల విషయంలో భారత్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది పాకిస్థాన్‌కు జీవనాధారమని, దాని నుంచి ఒక్క చుక్క నీటిని మళ్లించినా భారత్ మరచిపోలేని గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. కేవలం ప్రధాని మాత్రమే కాకుండా, పాక్ సైన్యాధిపతి అసీం మునీర్, పీపీపీ నేత బిలావల్ భుట్టో సైతం భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో మాట్లాడుతూ, భారత్‌ను ఒక మెర్సిడెస్ కారుతో, పాకిస్థాన్‌ను ఒక డంప్ ట్రక్కుతో పోల్చిన మునీర్... రెండూ ఢీకొంటే నష్టం ఎవరికి ఎక్కువని ప్రశ్నించారు. సింధూ నదిపై భారత్ డ్యామ్ నిర్మిస్తే క్షిపణులతో పేల్చేస్తామని, తాము మునిగితే ప్రపంచంలో సగాన్ని తమతో పాటే తీసుకెళతామంటూ పరోక్షంగా అణు హెచ్చరికలు చేశారు. మరోవైపు, భారత ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పాకిస్థాన్ ప్రజలందరూ ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపునిచ్చారు. ఈ వరుస పరిణామాలు భారత్‌పాక్ సంబంధాలపై ఆందోళన కలిగిస్తున్నాయి.

## క్రిప్టో మార్కెట్లో కొత్త సునామీ..

**ఢిల్లీ, ఆగష్టు 14 (భారత శక్తి) :** క్రిప్టో కరెన్సీ మార్కెట్లో బిట్‌కాయిన్ కొత్త చరిత్ర సృష్టించింది. గురువారం ట్రేడింగ్‌లో దూసుకెళ్లి, ఏకంగా 1,24,210 డాలర్ల వద్ద ఆల్ టైమ్ హైని నమోదు చేసింది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం క్రిప్టోకు అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాలు, ఫెడరల్ రిజర్వ్ త్వరలో వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న బలమైన అంచనాలు ఈ రికార్డు స్థాయి పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కన్నా తక్కువగా నమోదు కావడంతో, ఫెడరల్ రిజర్వ్ సెప్టెంబర్ 2025 నుంచే వడ్డీ రేట్ల కోతను ప్రారంభించవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. జులైలో వార్షిక ద్రవ్యోల్బణం 2.8 శాతంగా ఉంటుందని అంచనా వేయగా, అది 2.7 శాతానికే పరిమితమైంది. ఇది వడ్డీ రేట్ల తగ్గింపు వాదనలకు మరింత బలాన్నిచ్చింది. దీంతో ఇన్వెస్టర్లు క్రిప్టో మార్కెట్ వైపు భారీగా మొగ్గు చూపుతున్నారు. మరోవైపు, తనను తాను "క్రిప్టో ప్రెసిడెంట్"గా ప్రకటించుకున్న డొనాల్డ్ ట్రంప్, క్రిప్టో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. అంతేకాకుండా, స్టేబుల్ కాయిన్లపై కొత్త నిబంధనలు, డిజిటల్ ఆస్తులకు అనుగుణంగా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) నిబంధనలను సవరించడం వంటి చర్యలు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచాయి.

## స్వాతంత్ర్య దినోత్సవం... 1090 మందికి కేంద్రం పతకాలు..



**ఢిల్లీ, ఆగష్టు 14 (భారత శక్తి) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి అందించే శౌర్య, సేవా పతకాల జాబితాను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రకటించింది. ఈ ఏడాది మొత్తం 1,090 మంది సిబ్బందిని ఈ పురస్కారాలకు ఎంపిక చేశారు. విధి నిర్వహణలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిన వారికి అందించే శౌర్య పతకాలలో అత్యధికం జమ్మూకశ్మీర్ సిబ్బందికే దక్కడం విశేషం. ఈ ఏడాది ప్రకటించిన మొత్తం 1,090 పతకాలలో 233 శౌర్య పతకాలు, 99 రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 758 ప్రశంసనీయ సేవా పతకాలు ఉన్నాయి. దేశ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించే పోలీసు శాఖకు అత్యధిక పతకాలు లభించాయి. పోలీసు విభాగంలో 226 మందికి శౌర్య పతకాలు, 89 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 635 మందికి ప్రశంసనీయ సేవా పతకాలు ప్రకటించారు. శౌర్య పతకాలు పొందిన వారిలో జమ్మూకశ్మీర్ తర్వాత సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) సిబ్బంది తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇతర విభాగాలైన ఫైర్ సర్వీసెస్‌లో 6 శౌర్య పతకాలు, 5 రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 51 ప్రశంసనీయ సేవా పతకాలు సహా మొత్తం 62 పురస్కారాలు ప్రకటించారు. హోంగార్డు, సివిల్ డిఫెన్స్ విభాగంలో ఒక శౌర్య పతకం, 3 రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 41 ప్రశంసనీయ సేవా పతకాలు ఉన్నాయి. కరెక్షనల్ సర్వీసెస్ (జైళ్ల శాఖ)లో ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 31 మందికి ప్రశంసనీయ సేవా పతకాలు అందించనున్నారు. వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర సాయుధ బలగాలలో పనిచేస్తూ దేశ భద్రత, శాంతిభద్రతల కోసం విశేష కృషి చేసిన వారి సేవలకు గుర్తింపుగా ఏటా ప్రభుత్వం ఈ పతకాలను ప్రకటిస్తుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ పతకాలను సిబ్బందికి అందజేస్తారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.